BROWN BOOK ONLY

UNIVERSAL
LIBRARY
OU_204472
UNIVERSAL
LIBRARY

OUP—556—13-7-71—4,000

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T8 2 L19P Accession No. T351

Author [illegible]

Title [illegible] 1930.

This book should be returned on or before the date last marked below.

ప్రథమాంకము.

గీ. గురుగృహంబున శశి గురుఁ గూడినప్పుడు
శశికి తనుహాని గురునకు సతివిసర్జ
నంబు చెప్పితి చంద్రగృహంబునందు
వారియోగంబు పరమవైభవద మగును.

వసం—కప్పదాఁటు.

సునం—అబ్బ! మీమాటలు నాకుఁ దెలియకున్నవి. స్పష్టముగ మాటలాడుఁడు.

భట్టి—ఇఁకఁ జెప్పవలసిన దేమున్నది?

గీ. ధనము విద్యతోఁ గూడిన దారిగాఁగ
విద్యవినయంబుతోఁ జేరువిధముగాఁగ
కలిమి సంతానయుక్తమౌ కరణిగాఁగ
భాగ్య మాయువుతోఁ గూడఁ బట్టె నిచట.

ఇదిగాక యితఁడు కత్తితో జీవింపవలసిన పురుషుఁడు.

వసం—(తనలో) మంగలిజానిపుత్రుఁ డగుటచేఁ గత్తితో జీవించుట యితనికి వంశానుక్రమముగ వచ్చినదేకాని క్రొత్తకాదు.

సునం—చెల్లెలా! సంతుష్టిపడితివా? నీవు వీరమాతవు! నాకుమారులకు యోగములే దనువిచారము నాకెంతమాత్రమును లేదు. నేనిఁక ధన్యురాలను. నీకుమారుఁ డైననేమి? నాకుమారుఁ డైననేమి? అందఱుగూడ నందమహారాజపుత్రులే కద! అదిగాక చంద్రగుప్తుఁడు సర్వజ్యేష్ఠుఁడు. సుగుణరాశి. అతఁడే పరిపాలించుఁ గాక! చెల్లెలా! నాకుఁ గొంచెము పనియున్నది. నీవింటికిఁ బోయెదవా?

ముర—అక్కా! దండము, నేను బోయెదను.

సునం—(కౌఁగిలించుకొని) చెల్లెలా! ఎప్పుడు నాయంతరంగసామీ

హ్యమున నీవుందువు. భట్టనాథా ! ఆలస్యమైనది. మీరుకూడ మీగృహమునకు వెళ్ళవలెను.

చతు—అమ్మా ! అమ్మా ! నేనుగూడ నీబ్రాహ్మణునివలనఁ గొంచెము తెలిసికొనవలసియున్నది. క్షమింపుము.

సునం—నీయేకుపేమి ?

వసం—ముండ కాసక్తి యెప్పుడు మగనిమీఁదనేకదా !

భట్టి—శీఘ్రకాలములో నాకస్మికముగ దివ్యుఁడయిన బ్రాహ్మణుఁడు నీకు మగఁడై నీయింటఁ గనకవర్షమును గురిపించున్.

వసం—అయ్యా ! దీనికినే నొక ప్రశ్నము చెప్పెదను. దీని పూర్వాపరసందర్భము తెలియఁగక యంతకాంచనాభిషేకముచేయు మిండఁడు తానిచ్చినదియును దీనికిఁ బూర్వముననున్నదియును సమస్తము నపహరించును. వ్యభిచారిణియిల్లు గుల్లచేయఁదలఁచిన విటకానికిఁ గొండంతయీవి ప్రారంభమందే యుండుట యాచారమై యున్నదేకదా !

సునం—చెల్లెలా ! సరేపొమ్ము. (పోవుచున్నది) అయ్యా భట్టనాథా! పోవచ్చును (పోవుచున్నాఁడు) చతురా ! నీవుద్వారమువద్దకుఁ బోయి, వారెంత దూరముగఁ బోయినారో చూచిరమ్ము.

[చతుర పోవుచున్నది.]

వసంతకా ! చూచితివా ? కాలవైపరీత్య మెటులున్నదో !

చతు—(ప్రవేశించి) అమ్మా ! వారుదూరముగ వెళ్ళినారు.

సునం—ఇఁకమనము చేయఁదగినదేమి ?

వసం—(తలపంకించి యూరకున్నాఁడు.)

సునం—బ్రాహ్మణవర్యా ! అడిగినప్రశ్నమున కుత్తరము సెప్పక తల పంకించి నోరు తాటించి యూరకుంటి వేమి ?

చతు—నోటిలో మామిడితాండ్ర యున్న దేమో ?

వసం—(చతురముఖము పైనుమిసి) అదిగో ! అదిగో ! ఆగింజయేదో చూడుము.

చతు—ముద్దకజ్జూరమా ?

వసం—భట్టనాథుఁ డమ్మగారికిసమర్పించిన ఖర్జూరపుఁ బండ్లవరు భక్షించిరనుకొంటివి ?

చతు—భోజనవిద్యాసాగరుఁడవు.

సునం—చతురా ! మాటలాడకు ; వసంతా ! దానితో నెందులకు ? నీకు మహారాజుగారిపైఁ బ్రీతికలదా?

వసం—పరమాన్నముపైఁ బ్రీతిలేనివాఁ డుండునా ?

సునం—వయసురాఁబోవురాజపుత్రులు ముఖ్యముగ దేనినపేక్షింతురు?

వసం—పితృమరణమును.

సునం—చతురా ! నీవు ద్వారమునొద్ద వేచియుండి మహారాజుగారి రాకను మాకు నివేదింపుము.

చతు—చిత్తము. (పోవుచున్నది.)

సునం—వసంతా ! నీవు నాకొక కార్యమందు సాహాయ్యము చేయవలసి యున్నది.

వసం—చక్కిలములు నేమలుటయుండా యేమి ?

సునం—బాగుగఁజెప్పితివి. ఆసన్నవార్ధకమున దంతములు కదలుచునే యున్నవి. అసూయావిచారములచేత హృదయముఁ గూడఁ జలించుచున్నది.

వసం—(నవ్వుచు) మరల మనరాజుగారిచే నే నీచకాంత రాజకాంత గాఁ జేయఁబడినది ?

సునం—ఆసౌభాగ్యము తటస్థించునెడల వేఁడుకచాలికాఁడ వైన నీకుఁ

దెలియకుండునా ? పరమనీచుఁడైన చంద్రగుప్తుఁడు తక్షక
వంశమునందుఁ బాటలీపురమునఁ బట్టాభిషిక్తుఁడై యేకచ్ఛత్ర
ముగ భూమినిబరిపాలించునని యీతఁడు చెప్పినాఁడుకదా !
నాపుత్త్రులగతి యేమియగును ?

వసం—ఏమియగుట కేమున్నది ? వారు రాజ్యభ్రష్టులగుదురని తోఁచు
చున్నది.

సునం—తనకొడుకుయొక్క మహోన్నతదశాసూచకము లైనమాటలు
చెవినిఁ బడఁగానే జల్లుమని యొడలుప్పొంగ ముసిముసినగ
వులు చెంపలావరింప, నేత్రములయం దొకవింతలావణ్య మం
కురింపఁ దలయూఁచి యొయ్యారముగ నది నన్నుఁ గ్రేఁగంటఁ
జూచి చూడనట్లు చూచెను. అప్పుడు నేను దెల్లఁబోయి, గుం
డెలు దడదడఁ గొట్టుకొనఁగ విన్నఁబోయి యుదయించుచున్న
బాష్పకణములు ఱెప్పలనప్పళించుచుఁ దలవాచుకొని పరధ్యా
నమును వటించుచు గొంతుకలోనేమో స్తంభించిన ట్లుండవక్షస్స
హరకించిచ్చలన మాత్రముననే నిశ్వాసమును వెల్లడిచేయుచుఁ
జెక్కుపైఁ జేయునైచి, బొట్టనవ్రేలనేల వ్రాయుచు నాపరిచారిక
చతురమొగము మొగము చెల్లనివానివలెఁ జూచితిని.

వసం—అప్పుడు నేనునిన్నుఁ గనిపెట్టితిని. స్వస్తివాయనము వోయిన
ముత్తైదువవలె నుంటివి.

సువం—సూర్యచంద్రాదులు గతులు దప్పుదురా ? కాలము తలక్రిందైన
నదా ! కిరీటము కాలిక్రిందను బాదుకలు నెత్తిమీఁదనా !
వేత్రహస్తుఁడై హెచ్చరికలు చెప్పవలసిన నీచుఁడు ఖడ్గకిరీట
కేయూరధరుఁడై తక్షకవంశజాతమహాభూనాథపవిత్ర మైన
సింహాసనముపై నెక్క వలసినదా !

వసం—మొగలిపొదిని వదలించి యంబులపొదినిఁ బట్టఁజేసిన యాదృష్ట దేవత నే మనవచ్చును.

సునం—బ్రాహ్మణమంత్రులును, గౌరవవంతు లైన యితరోద్యోగులు, వేమక చెలికాఁడ వైన నీవు క్షౌరకుని యాజ్ఞలకు శిరములను జేతుల నొగ్గి కీటకములకంటె నీచము లైన బ్రదుకులు బ్రదుకఁ దలఁచితిరా ? ఛీ! ఛీ! మీ కందఱికిఁ జావు మేలుగదా? ఓభాగ్య దేవతా ! ఓజాత్యంధురాలా ! ఓమూర్ఖురాలా ! ఊరఁబందు లుండఁ గుక్కలుండ, గాడిద లుండఁ జంద్రగుప్తుఁడే సింహాస నార్హుఁ డని యెంచితివా?

వసం—అమ్మా ! శాంతింపుము.

సునం—శాంతి నొందుదును గాని నందమహారాజు నీ కేమి యపకార మును జేసినాఁడు ?

వసం—ఉపకారమును జేయుటయెఱుఁగనివాఁ డపకార మేమిచేయ గలఁడు ?

సునం—నీ కాతనియెడలఁ గోపమా ?

వసం—నాకు భోజనముపైఁ గోపమున్నయెడల—

సునం—నాపుత్రులు నీయెడల నెప్పుడైన నపరాధ మొనరించిరా ?

వసం—మూఁడవయతఁడు మాత్రము కఱ్ఱఁ దీసికొని పొడుముకుండ వగులఁగొట్టినాఁడు !

సునం—అజ్ఞానకృతము; మాధనముఁ జిరకాలమునుండి నీవనుభవిం చుచు మాక్షేమమును గోరినవాఁడవై యుంటివికదా ! మావం శమునుండి కిరీటముజాఱి మాణిక్యము బురదలోఁబడినట్లు,చంద్ర గుప్తుని నెత్తిపైఁ బడనుండఁగ నీ వూరకుండవలసినదేనా ? ఇట్టి సమయమున విశ్వాసము మూఁగదై యుండునా ? పోషించు

ప్రభువునకాపద రాఁబోవుసమయమున వినియోగపడని యాశ్రి
తుని బుద్ధియేల? తనువేల? అదికాక సర్పమింటిలోఁ దిరుగు
చున్నప్పుఁ డింటివారికి మనశ్శాంతియుండునా? అటులే దుష్టుఁ
డైనరాజు రాజ్యమందుండఁ బ్రజలకు శాంతియెక్కడిది? ప్రజో
పద్రవ నివారణమునకైనను రాజాభిమానము చేతనైనను, నీవు-

వసం—ఏమిచేయవలసినదో? భక్ష్యములన్నియు నెదుట పళ్లెరములలో
నుంచినఁగాని భోజనమందునాకుఁ జొరవకలుగనట్లు చేయవల
సినకార్యమేదియో స్పష్టముగ నెదుటఁబెట్టినట్లు నియోగించినఁ
గాని నాబుద్ధికిఁ దెగువరానేరదు.

సునం—చంద్రగుప్తునివలన మనకేబాధయు లేకుండునట్లు చేయవలెను.

వసం—అట్లుచేయుటకుఁ జంద్రగుప్తుని బాధించుటతప్ప యితరసాధన
మేమున్నది?

సునం—బాధించెదవో! సాధించెదవో! అతఁడు సమాత్యుఁడైనా
మావశిష్టుఁడు కావలెను.

వసం—విస్తరియం దున్నయపథ్యపదార్థములను జిహ్వాచాపల్యముకల
రోగితినుటకును మానుటకును నాందోళనముఁ బడునట్లు రాజ
విశ్వాసమునన్నికార్యమునకుఁ బురికొల్పుచున్నను, మొక్క
వోయిన కత్తిపీటవలె నున్నబుద్ధిమాత్రము—

సునం—(ప్రథమమంత్రి) యగురాక్షసుఁడు నీ కిందునఁ దోడుపడును.

వసం—సరి; బాగుగనున్నది. రాక్షస కృత్యమేకాన రాక్షససాహాయ్య
మగత్యమే.

సునం—చతురా!

చతుర—(ప్రవేశించి) అమ్మా!

సునం—నీవుపోయి రాక్షసుని దీసికొనిరమ్ము.

చతు——చిత్తము. (పోవుచున్నది)

వసం—చంద్రగుప్తుని, మురను హింసించుటయే తప్పని సరిగఁ జేయవలయునా? లేక వారిని దూరదేశమునకు వెడలఁగొట్టినఁజాలునా?

సునం—దూరస్థితదుష్టుని దుర్మార్గతను దొలఁగింపగలదా? అందున కంత శిక్షస్థములగు దుష్టగ్రహములే సాక్షులుకదా!

వసం—అమ్మా! భట్టనాథుఁడు నీకు ఖర్జూరపుఁబొట్లములు రెండిచ్చినాఁడు.

సున——ఏమి?

వసం—ఇదిగో మఱియొకపొట్లము (విప్పుచున్నాఁడు) అమ్మా! సెనగపప్పు కలిపి చేసిన చేగోడీలవలెఁ బ్రకాశించుచున్న మణిఖచితములైన కంకణములు——

సునం—(చూచి) ఇవి మురకు నిన్ననే మహారాజుగారు గోలకొండ వర్తకుని యొద్ద కొని యిచ్చిన రత్నఖచితములగు గాజులు; నాకుఁ జూపించుటకుఁ గాఁబోలు నది యిచ్చుటకుఁ దీసికొనివచ్చి వెళ్లఁబోవునప్పుడు పుత్రునిపట్టాభిషేకమహోత్సవముఁ దలఁచుకొని మఱచివెళ్లెను.

వస—ఈయాభరణములు రాక్షసునికిఁ జూపి మాతంత్రమున కుపయోగించునెడలఁ జూతుము. వీనిని నాయొద్దనుంతును.

సునం——సరే.

చతు——(ప్రవేశించి) అమ్మా! రాక్షసుఁడు వచ్చుచున్నాఁడు.

సునం—నేను బోయెదను. నీవే నామాఱుగ నన్నిసంగతులు నాతనితోఁ జెప్పవలెను. మీరిద్దఱును సాహాయ్యపడి నాహృదయశల్యమును బెఱికివేయవలెను. చతురా! పిల్ల లీసరికిఁ బాఠములను ముగించి నాకొఱకెదురు సూచుచుందురు. పోదమురమ్మా!

(సునంద, చతుర నిష్క్రమించిరి)

[రాక్షసుఁడు ప్రవేశించును]

రాక్ష—వసంతా! దేవిగారినిఁ జూడవచ్చిన నాకు నీదర్శన మైనదేమి?

వసం—(గాజులుఁ దొడుగుకొని) గాజులఁ దొడిగించుకొని యంతఃపుర ములోఁ గూరుచుండు వనే దేవిగారినిగా భావింపఁగూడదా?

రాక్ష—(సవ్యాజః) గాజులు ధరించినావేమి?

వసం—ఇఁకఁ బౌరుషముతోఁ బనిలేక.

రాక్ష—రెండుమాత్రమే ధరించి యూరకుంటివేమి?

వసం—మిగిలినజత మీకొఱకు జాగ్రత్తపఱచినాను.

రాక్ష—ఛీ! ఛీ! దేవిగా రెచ్చట నున్నారో చెప్పెదవా లేదా?

వసం—దేవిగా రెవరు?

రాక్ష—అనవసర మైనప్రశ్న మెందులకు? దేవినే యెఱుఁగనా?

వసం—ఎఱుఁగ రనియే నాసమ్మకము. ఎవరో చెప్పుము.

రాక్ష—సునంద.

వసం—తప్పు—సునంద యెందుచేత?

రాక్ష—మహారాజభార్య యగుటచేత.

వసం—మురకూడ మహారాజభార్యయేకద!

రాక్ష—రాజునకు స్త్రీవాంఛఁ దీర్చిన ప్రతికాంతయు భార్యయగునా?

గీ. విధివిహితభార్య యిహపరవిభవద యగు
విష్ణుమందిరాన్నపుటికవిధము గాఁగఁ
బట్టఁజాలక తెచ్చుకొన్నట్టి దిహాసు
ఖంబ యిడును విక్రీతాన్నకబళమట్లు.

వసం—ఆసంగతి నేనెఱుఁగుదును, యథావిధిగఁ బెండ్లాడఁబడిన కాంత శాస్త్రీయోపనయన గృహీతయజ్ఞోపవీతలతికవంటిది. ఇంద్రియవ్యాపారములకు మాత్రమే తెచ్చుకొనఁబడినది బ్రాహ్మణా

ర్థములు దొరకుటకుఁ గాను ధరింపఁబడిన దొంగజన్నిదము వంటిది. ప్రస్తుతాంశము దేవి యెవతె యని కాని, భార్య యెవతెయని కాదు. మఱితగ్గినకొలఁది భార్యలసంఖ్య హెచ్చుగుట రాజుల కాచారమే కద? మనమహారాజుగారగ్నిసాక్షిగ నింకనలుగుర నుద్వాహమగునెడల వీరందఱు దేవు లగుదురా?

రాక్ష—నీవాదము పరమాసహ్యముగ నున్నది. ప్రాణము విసిగింపక చెప్పవలసిన దేదో శీఘ్రముగఁ జెప్పుము.

వసం—దేవి యెవతె యనఁగ, రాజున కెందఱు భార్యలున్న నేభార్య యొక్కపుత్త్రుఁడా రాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁడగునో యామె యే దేవి.

రాక్ష—అయిననేమి? ఆయుష్మంతుఁడైనభర్తృదారకుఁడు కృష్ణనందుఁడు ముందుగఁ బట్టాభిషిక్తుఁ డగును కావున నాతనితల్లి సునంద దేవి యగును.

వసం—తప్పు; చంద్రగుప్తుఁ డీరాజ్యమునకుఁ బట్టాభిషిక్తుఁ డగును. కావున నాతనితల్లి మురయే దేవి యగును.

రాక్ష—ఛీ! ఛీ! అసందర్భప్రలాపములు వలుకకుము. ఈమాట వెల్లడియైన నీనోటిమీఁదఁ గొట్టుదురు.

వసం—అందఱునెత్తి వాఘు వెంద్రుక లూడఁగొట్టుటకుఁ జంద్రగుప్తుఁడు రాజుగ రానున్నాఁడు.

రాక్ష—చంద్రగుప్తుఁ డేల రాజగును?

వసం—గ్రహబలముచేత.

రాక్ష—జాతక మెవ్వరైనఁ జూచి చెప్పిరా?

వసం—కాకేమి? భట్టనాథుఁడు.

రాక్ష—ఔత్కళుఁడా?

వసం—ఊ. నందసుతులకు రాజయోగము లేదనిగూడ నమ్మగారిమొదు
టనే స్పష్టముగఁ జెప్పెను.

రాక్ష—(తలపంకించి) చంద్రగుప్తుఁడు రా జగునా? కొట్టివేయఁదగిన
మాట కాదు. ఏమికావలసి యున్నదో !

సీ. వెడఁదలై నిడుదలై వెలుఁగొందు నేత్రము
ల్జనశాసనాభీలశక్తిఁ దెలుప
సోగలై తుంగలై సుంత వంగినముక్కు
పరమసర్వంకషప్రతిభఁ దెలుప
నడుమ నిర్వంక లై మలచిన ట్లున్నట్టి
పెదవులు చాలపట్టుదలఁ దెలుప
వక్షోవిశాలత వరమధ్యసూక్ష్మత
వైరివిధ్వంసకప్రజ్ఞఁ దెలుప
నరులఁ బాలింప వీఁడు జన్మంబుఁ బొంది
నట్లుగాఁ గానిపించు వన్యంబు లైన
జంతుకోటుల శాసింప జనన మొందు
ప్రబలపంచాస్యశాబముభంగి గాఁగ.

స్వక్షేత్రమునఁ గల్గునందకుమారుల కీతేజోరూపాతిశయములు లేవు
సుమా !

వసం—కట్టుకొన్న దానిపై ననురాగము కంటె నుంచుకొన్నదానిపై
ననురాగము గాముకున కధికము కదా !

సీ. వాలాయముచు దీర్ప నేలాగొ సతి నంటుఁ
గులటఁ గూడును గూర్మికొనలుసాఁగ
కునికిపాట్లు పడుచుఁ గులకాంత నొందును
లంజెతో రాత్రి చాలదని కూడు

ముక్కుచు మూల్గుచు ముద్దియదరిఁ జేరు
నుత్సాహమునఁ దేరయువిదఁ గూడు
నన్నాళ్లకును గర్మమిదెయంచు సతిఁబాఁసు
నిదె స్వర్గ మని వెలయాలిఁ గూడుఁ
గాననే యారసులు యోగ హీను లగుదు
రిలను గులటాసుతులు సుహాపేర్ధయోగ
భవ్య లౌదురుగా వెట్టిపనికిఁ బట్టు
దలను గలిగినపనికి భేదంబు లేదె?

రాక్ష—దక్షిణనాయకుఁడైన నందభూనాథుఁ డీనిందకుఁ బాత్రుఁడు
గాడు కాని దేవి యాలోచన మెట్లున్నది?

వసం—గెలవేసిన యరఁటిచెట్టును జేసినట్లు చేయవలెనని—|

రాక్ష—సమూలకముగఁ జంద్రగుప్తుని ఛేదింపవలసిన దనియేనా?

వసం—కాకేమి? వారిని సంహరించుటకు సాధనమేమైన నున్నదా?

రాక్ష—చంపుట కనేకసాధనము లున్నవి. కాని వారినిఁ జంపుటకు
మాత్రము సాధనము లున్నట్లు నాకుఁ దోఁపదు.

వసం—కావున నీ కొక్కయుపాయమును జెప్పెదను. చంద్రగుప్తుఁడు
రాజగునెడల మనమర్యాదలు దక్కవు. మనమిక్కడ నుండఁ
జాలము. నే నేకాస్త్రివైన రెంకుగాగరాలమ రెండు ఆవికలను
దస్కరించికొని వచ్చెదను. కాన నవి దీసికొని యేదూరదేశము
నకైనఁబోయి యక్కడ నాటకములాడుకొని జీవింతమురమ్ము.

రాక్ష—(నవ్వుచు) మనముదూరదేశమునకుఁ బోనవసరము లేదు. మురను
జంద్రగుప్తునిదూరదేశమునకు వెళ్ళఁగొట్టింపవచ్చును. చంపుట
యసాధ్యమని యేలచెప్పితిననఁగ—జ్ఞానసింధుఁడను బౌద్ధసన్యాసి
సేవ మనమహారాజగారికిఁ గలిగినప్పటినుండియు బౌద్ధమ

తాభిమానముగలవాఁడై యహింసనే ప్రధానధర్మముగాఁ జేసి
కొని యున్నాఁడు. చంపఁదగిన నేరము చేసినవారి కైన మరణ
దండనమును మానినాఁడు. తాను మాంసభక్షణమే మాని
నాఁడు. నీవు మాత్ర మెఱుఁగవా ?

—ఎఱుఁగ కేమి !

గీ. జైనమే సున్న ; జగతి వేదంబు మిధ్య
యనెడు బౌద్ధమతంబున నముఖ్యగుణ మ
హింస యొకఁడె ; యఖిలదోషవృత్తి యైన
కుక్కయందున విశ్వాసగుణముఁ బోలి.

రాక్ష—ఇట్టియహింసాపరుఁ డైనరాజు మురనుఁ జంద్రగుప్తునిహింసిం
చునా ? నాకొక్క యుపాయము దోఁచుచున్నది.

వసం—అది యేది ?

రాక్ష—(తనలో) చాణక్యునిపై నాకుఁగల పగను దీర్చుకొనుటకింత
కంటె నవకాశము లేదు. (ప్రకాశముగా) నాకునుద్వితీయమంత్రి
యైన చాణక్యునకును విరోధ మని నీ వెఱిఁగినయంశమే కదా !

వసం—లోకమంతయు నెఱుఁగును. అట్టివిరోధము సహజమే.

గీ. ఏకరాజదయాగ్రహాసైకశీలు
రైనమంత్రులు శత్రులే యగుట నైజ
మేకయౌవనవత్కులటాకృపాప్ర
విమలసారగ్రహణశీలవిటులఁ బోలి.

రాక్ష—ఏకకాంతాపతులిద్దఱును శత్రువులని చెప్పితివికదా ! ఇది
పూర్వపు దినములలోనిమాట.

వసం—ఇప్పుడు మాత్రమో ?

రాక్ష—అట్టివారే మిత్రులు. నేను వారినిఁ జెప్పినయెడల విరోధము
చేఁ జెప్పితినని నీ వనుకొందువు.

వసం—క్రొత్త చింతకాయపచ్చడినిఁ దలఁచుకొన్న నాకు నోరూరునట్లు లీక్రొత్తసంగతిఁ దెలిసికొననాకు మనస్సు నువ్విళ్ళూరుచున్నది. వారెవరో చెప్పుము.

రాక్ష—నీవెఱుఁగనట్లే నటించెద వేమి? చాణక్యుఁడు నందమహారాజని నానోటనే చెప్పింపవలె ననియా?

వసం—(తనలో) ఇతఁడు దొంగ. చాణక్యుని సాధించుటకు మురకును జాణక్యునకును సంబంధమని చెప్పుచున్నాఁడు. నేనునుదొంగనే. కాని శ్రోత్రియపు దొంగను. మంత్రియగుట చేత నీతఁడు లౌకికపు దొంగ. చాణక్యునిపై నిట్టి యసంబద్ధవార్త కల్పించి రాజుతోఁ జెప్పుమని నాతోడ స్పష్టముగఁ జెప్పఁగూడదా? ఒక చోరుఁడు మఱియొక చోరుని నమ్మునా?

రాక్ష—ఏమి యాలోచించుచున్నావు!

వసం—నీ విపరీతవార్తతో నామనస్సు చెదరినది. రాజుగారికి స్వాధీనమైయున్న కాంతయని యాలోచింపక యాబ్రాహ్మణుఁ డెంత సాహసించెను! మురకు నాతని కెంతకాలమునుండిజరుగుచున్నది?

రాక్ష—అనేకసంవత్సరములనుండి.

వసం—ఈసంగతి రాజుగారితోఁ జెప్పెదను.

రాక్ష—మిక్కిలి జాగరూకతతోఁ జెప్పవలెను. నేను జెప్పినట్లు చెప్పకుము. ఈ గాజు లెక్కడివో చెప్పినావు కావేమి?

వసం—ఇవి మురవి. ఇక్కడికామె తీసికొని వచ్చి త్రొందరగఁ బోవుచు మఱచి వెళ్లినది.

రాక్ష—ఈగాజులకుఁ బైనఁగట్టినది భూర్జపత్రమేనా అది?

వసం—ఆ.

రాక్ష—ఈగాజులు నాకిమ్ము. ఇవి చేక ?గిన స్థానములో భద్రపఱతును.

(గాజులిచ్చుచున్నాఁడు.) నేను బోయి శీఘ్రముగ మఱలవత్తును; నీవిచ్చటనే యుండుము. (రాక్షసుఁడు పోవుచున్నాఁడు.)

వసం—తెల్లవాఱుసరికి నాకువిస్తరిలోని కేతయినను, సాయంకాలమగుసరికి రాజుగారికిఁ బ్రక్కలోని కేదయినను జూడవలసిన సుఖవ్యాపారముకల నేను నేఁడు లౌకికతంత్రమందుఁ జిక్కువడితిని. ఇది నాకు నూతనవ్యాపారము. ఎటులు నిర్వహించుకొనఁగలనో! అదిగో రాక్షసుఁ డప్పుడే వచ్చుచున్నాఁడు.

రాక్ష—(ప్రవేశించి) ఇదిగో! ఈయుత్తరమును నీవుచూచి యాభూర్జపత్రమునందు ముడిచి తటస్థముగాఁ జూచువారికిఁగాక శ్రద్ధతో జూచువారికిఁగనబడుస్థలమందుంచుము. పోయినగాజులుఁగలమురా.

వసం—అబ్బా! యీమాటలు వందునికి హానిసూచకములుసుమా!

రాక్ష—కాదు. ఉపపతియైనచాణక్యునికి. మురగాజులసంగతి జ్ఞప్తికి రావేగమే తానేవచ్చును, లేనియెడలఁ దనదాసి నిటుకుఁ బంపును. నీవు జాగ్రత్తగఁ గనిపెట్టుచు నాపరిచారికవచ్చి యీభూర్జపత్రపుటమునుఁ దీసికొనిపోవ నారంభించినవెంటనే నీవు దానిని చేయిపట్టుకొని రాజసభ కీడ్చుకొని రావలెను.

వసం—(ఉత్తరముఁ జూచుకొని) సరే నేను రాజుతో నెప్పుడు మాటాడవలసినది?

రాక్ష—రాజుగారిప్పు డిక్కడికే వత్తురు. కార్యవిజయమంతయు నీలోనున్నదిసుమా!

వసం—ఒక్కమెతుకైనఁ దిగఁబెట్టకుండ—కాదు. ఒక్క స్వల్పాశమైన విషవక సాలిపురుగు తనగర్భమందుండుతంతువుతో వలయల్లినట్లు స్వకపోలకల్పితములైనయంశములతో నొకతంత్రముఁ బన్నెదను.

రాక్ష—సీతంత్ర మాయుత్తరములోని యంశముల ననుసరించియుండ వలెను. అట్టితంత్రమునఁ జాణక్యుఁడు చంద్రగుప్తుఁడు మురయుఁ జిక్కి నశింతురుగాక!

వసం—తథాస్తు. విను విను, రాజగారివందులు ఘుష్మరించుచున్నా రని తోఁచుచున్నది.

[తెరలో]

శ్రీమన్మహారాజరాజ దేవేంద్రభాగ్యవన్నందమహారాజునకు జయము జయము.

రాక్ష—నే నిఁక నుండఁగూడదు. (పోవుచున్నాఁడు.)

[నందుఁడు ప్రవేశించును.]

వసం—జయము జయము మహారాజా!

నంద—వసంతా! యిచటఁ గూరుచుంటివేమి?

వసం—మఱియొకచోటఁ గూర్చుండియుండక పోవుటచేత. మీరాలస్యముగ వత్తురని నే ననుకొనలేదు.

నంద—చాణక్యునితో మాటలాడుచుంటిని.

వసం—ఎవరితో? ఎవరితో?

నంద—చాణక్యునితో.

వసం—అబ్బా! ఆలాగునా!

నంద—అటు లనుచుంటివేల?

వసం—ఏమియు లేదు. చాణక్యుఁడు మీయొద్ద కేమిమాటలాడవచ్చెనో నే నడుగవచ్చునా?

నంద—ఏమున్నది? ఒకసంవత్సరము సెల వడుగవచ్చినాఁడు.

వసం—ఇప్పు డతనికి సెల వెందునకు?

నంద—రామేశ్వరయాత్ర వెళ్లుటకు.

వసం—అతఁడు చేసిన యేదోషముయొక్క పరిహారమునకు ?

నంద—గీ. సౌమ్యరూపుఁడు స్త్రీవిలోచనమిళింద
తత్యనావృతుఁ డద్భుతోద్గాఢబుద్ధి
గతనమిద్ధ సంస్కారుండుగా యతండు
సకలఫలచంపకాఖ్యప్రసవముఁ బోలె.

అతఁడు బుద్ధిపూర్వకముగ దోషములఁ జేయువాఁడు కాఁడు.

వసం—కావచ్చును. మీ రాతని నిప్పుడు చూచితిరా?

నంద—అతనినిఁ జూడకుండ నెట్లు మాటలాడితి ననుకొంటివి.

వసం—చూచినయెడల నతని ముఖవైఖరి యథార్థాకారముగనున్నదో భేదించినట్టిదో చెప్పఁగలరా?

నంద—అంత బాగుగఁ బరిశీలింపలేదు.

వసం—పరిశీలించితినని చెప్పితిరి కాదా! పోనిండు. మాటలాడినప్పు డేమయినఁ దడఁబడెనా?

నంద—(ఆలోచనభావముగ) ఏమి!

వసం—జ్ఞప్తికిఁ దెచ్చుకొని చెప్పవలెను. మాటలలో నేమయినతొట్రుపాటు నొందెనా?

నంద—ఆసంగతి నేను నిశ్చయముగఁ జెప్పజాలను. అంత గ్రుచ్చి యడుగుచుంటి వేమి?

వసం—మఱేమియు లేదు. సహజవికాసవంతమైన యాతనిమోము మెత్తి మాటలాడెనా? లేక తల వంచుకొనియే యుండెనా ?

నంద—తల వంచుకొనియే మాటలాడినట్లు జ్ఞప్తియున్నది.

వసం—ఆ. సరి. తలవంపులుకాకేమి? అయ్యో!

నంద—మిత్రమా! తలవంపు లనుచుంటి వేల?

వసం—నా సందేహనివారణమునకు నే నడిగితిని. మఱేమియుఁ దొందర

లేదు. మొగము కలకలలాడుచుండెనా? లేక నెగ మెక్కువైన మినుపరొట్టెవలె నల్లఁబడియుండెనా?

నంద—విశేషముగ సంతోషముగ నున్నట్లు కనఁబడలేదు.

వసం—మిమ్ముఁజూచి యతఁడేల సంతోషించును.

నంద—ఏమి! అటులనుచుంటివి? నా కేమైన హానిఁ దలఁచుచున్నాఁడా యేమి?

వసం—ఇంతమాత్రమునకు మీకు హాని యేమున్నది ?

నంద—ఇంతమాత్ర మంటివి. ఎంతమాత్రము?

వసం—ఎంతమాత్రమును మీకు హానిలేదు. భయంకరమైన రహస్య మేదో వెల్లడియగుటవలనఁ గలిగిన యాందోళన మాతని ముఖముపై నేమైనఁ గనిపట్టితిరా?

నంద—నేను బాగుగ జ్ఞాపకముఁ జేసికొనిచూడ నతని మో మేమో చిన్నఁబోయినట్లు కనఁబడెను.

వసం—చిన్నతనపుఁ జేష్ట చేసినవానికంతకంటె భిన్నముగ నుండునా? పై రెండుదంతములు లడుగుపెదవిపై మోపి తల నిలువునఁ బంకించెనా?

నంద—ముందుదంతములుపొడుగయి యధరోష్ఠమునంటుటచే నాసంగతిఁ జెప్పఁజాలను. కాని యింత విశేషపరిశీలనముగ నడుగుచుంటివేల?

వసం—మఱేమియుఁ దొందరలేదు. సావకాశముగ మాటలాడెనా ? లేదా?

నంద—నేనే సావకాశముగ మాటాడలేదు. అతనికి సెలవియ నాకిష్ట ములేక యాతండింక నేమో మాటలాడుచుండఁగనే నేను లేచి వచ్చితిని.

వసం—నాపయి నేమైన దోషములఁ గల్పించి చెప్పెనా?

నంద—(జ్ఞాపకముచు జేసికొనుట నటించుచు) ఆ! ఆ! నీయపూర్వ

జ్యోతిషజ్ఞానమును భట్టనాథునియొద్ద వెల్లడించితివని పరిహాస
ముగఁ జెప్పినాఁడు.

వసం—దొంగముండకొడుకు—

నంద—(తొందరతో) ఎవరు? ఎవరు? చాణక్యుఁడేనా?

వసం—కాదు. భట్టనాథుఁడు.

నంద—పోనిమ్ము. చాణక్యుఁడు మంచివాఁడేకద!

వసం—ఆహా! మంచివాఁడే. అతనికంటెఁ జెడ్డవానికంటె నాతండు
మంచివాఁడు కాకేమి?

నంద—చాలు. చాలు. నీయుత్తరము బాగుగ నున్నదికాదు.

వసం—ఇంతకంటె చెడ్డయుత్తరముకంటె ఇది మంచిదే.

గీ. మంచి చెడ్డల కవధియే మహిని లేదు;
మంచియే చెడ్డయగు; చెడ్డ మంచి యగును;
బుద్ధి నొకటితో నొక్కటిఁ బోల్చిచూడ;
ధరణి నిమ్నోన్నతంబుల దారిగాఁగ.

నంద—అట్లైన నతఁ డందఱివంటివాఁడేకద!

వసం-అందఱివంటివాఁడు కాఁడు. ప్రత్యేకమిప్పుడు నీవంటివాఁడయ్యెను.

నంద—నీయభిప్రాయము నాకుఁ దెలియకున్నది. చెప్పుము.

వసం—అతఁడేమో ఖిన్నుఁడైయున్నట్లు మీకుఁ దోఁచినదని చెప్పితిరి
కదా! అందుకుఁ గారణమును గ్రహించితిరా?

నంద—గోచారరీతి నతనిదినములు బాగుగనున్నవికావని చెప్పినాఁడు.
అందుకొఱకే తీర్థయాత్రాసేవనము.

వసం—దినములు బాగుగనున్నవికావని చెప్పనేమి? దినములత్యుచ్ఛ్రి
యములుగ నుండుటచేతనే యింతకాలము మహారాజుకంటె
నెక్కువగ జరిగినది. దినములు సామాన్యముగ నున్నవనుమిష
మీఁద నాద్రోహి శీఘ్రముగ రాజదండనమునకు సురిగిపోఁ
దలఁచినాఁడా?

నంద—ఏమి!ఏమి! అతండు రాజదండనార్హుండా? శీఘ్రముగఁ జెప్పవేమి?

వసం—రాజదండనమునకుఁ దగినవాఁడైన శిక్షించువారెవ్వరు?అతని పై మీకుఁ గొంతంతనమ్మకముగదా !

గీ. రోగిజిహ్వకపథ్యంబె రుచ్యమగును;
గటికవానినె నమ్మెడుఁగాయజంబు
వెలచెలిని నమ్మ నింద్రియవిహ్వలుండు,
ద్రోహినే నమ్మ మనుజనాథుండు మిగుల.

నంద—చాణక్యుఁడు ద్రోహియని యెఱుంగక నేనాతనిని విశ్వసించిన మాట నిజము. తెలిసిన నే నతనిని నమ్మియుండునా! అతఁడు ద్రోహమేమియొనర్చెనో శీఘ్రముగఁ జెప్పినంగాని నాకు మన శ్శాంతి కలుగదు.

వసం—అబద్ధము.

నంద—నీవుచెప్పుట యబద్ధమా?

వసం—కాదు-నేనుఁజెప్పిన నీకు మనశ్శాంతికలుగుట.

గీ. తగుప్రతీకారమును జేయఁ దగనియప్పు
డజ్ఞతయె సౌఖ్యదం బట్టియంశములను
మరణమును యోగభంగంబుఁ బొరయునట్టి
కాలమును నరుఁ డెఱుఁగమి మేలుకాదె?

నంద—ఏమి! ఏమి! నన్ను చాణక్యుఁడు చంపఁదలఁచినాఁడా? లేక సింహాసనభ్రష్టుని జేయఁదలఁచినాఁడా? అబ్బ! చెప్పవేమి?

వసం—హరిహరి-తొందరపడకుము-తొందరపడకుము.

గీ. ఆపదలలోన ధైర్యంబు నందునరులు
వినుతవిజ్ఞాను లనిపించుకొనుదు రిలను
చేటగాలిని బొల్లట్లు చెదరిపోక
నిలుచుగింజలె గట్టివై వెలయుఁగాదె?

అయినను నిన్నింత శీఘ్రముగ సింహాసనభ్రష్టునిం జేయఁగలఁడా?

నంద—"ఇంతశీఘ్రముగ" యని యనుచున్నావు, ఎప్పటికైన నాకా యపకృతి యాతఁడు సేయఁగలఁడా?

వసం—నేను దైవజ్ఞుఁడనుగానుగదా! మహాప్రభూ! నన్ను క్షమింప వలెను. నేను మీయెడల నెట్లుప్రవర్తించితినని మీయభిప్రాయము?

నంద—ఇప్పుడు నిన్నుగుఱించిన స్తోత్రపాఠమెందునకు? చాణక్యుఁ డెట్టివాఁడో శీఘ్రముగఁ జెప్పెదవా లేదా?

వసం—నేను నీయెడల విశ్వాసవిధేయతలు గలవాఁడ ననియేనా నీ యభిప్రాయము?

నంద—విశ్వాసివగుట నిశ్చయమేకాని విధేయతగలవాఁడవనుట సందేహాస్పదము.

వసం—ఎందుచేత?

నంద—విధేయతగలవాఁడవైనయెడలఁ జాణక్యునిగుఱించి శీఘ్రముగఁ జెప్పియేయుందువు.

వసం—చెప్పిన నీకెంతమాత్రమును లాభించునదికాదు. గొప్పవారలపై నేరము జరిగినది కూడఁదీయుట యసాధ్యము. ఏమాత్ర మల్లరిఁ జేసికొనినను మఱింత మర్యాదహాని కావున నోరు మూసికొనక తప్పదు. నీవింతకంటెనుముందు తెలిసికొన నెంచకే యగౌరవమును దుఃఖమును మ్రింగి కూరుచుండుము. వారల సంగతి నీకఁ దలపెట్టకుఁడు.

నంద—"వారలు" అనుచుంటివేల? చాణక్యునితో మఱెవరైనఁగూడ నాకు ద్రోహముఁ జేయుచుండిరా?

వసు—మహారాజా! ముఖ్యోద్యోగసేవకులందఱు నామెయెడ విధేయులై

పనిఁ జేయునట్లు కనిపెట్టుటకు, నామెకుఁ గావలసినసమస్తవస్తు
వులను బరిశీలించి యిచ్చుటకు నెవరిపై నధికార ముంచితిరి?

నంద—చాణక్యునిపై. అతఁడు దానిలో నేమైనకుట్రఁ జేయుచున్నాఁడా?

వసం—కుట్రకాదు. అయిన నాతని నాయుద్యోగమునుండి తప్పించిమఱి యొకరిని నియమింపరాదా? అతఁడే యుండవలెనన్నమాట యేమి?

నంద—(ఉస్సురనుచు) ఎందుచేత? ఎందుచేత?

వసం—ఆసంగతి నన్నడుగకుము.

నంద—నీవు చెప్పకతప్పదు; లేనియెడల నీవాగ్రహపాత్రుఁడవగుదువు.

ఆ. వె. మనసులోనినిప్పు మండఁజేయఁగనీక
యాఱిపోవనీక యూరకిటులు
రాఁజఁజేయ ధూమరాజి జీవావళి
యూర్పు నలువ కార్తి నొందునయ్య!

వసం—నీకు బాధగనున్నదని నేనెఱుఁగుదును. నేనాగ్రహపాత్రుఁడ నగుదునని మాత్ర మెఱుఁగనా?

గీ. భూపునకు నర్థిపై నున్న పూర్ణకరుణ
ముందుజన్మంబులో ఫల మొందు నేమొ
కాని యాతనిపై స్వల్ప మైనయట్టి
యాగ్రహంబు సద్యఃఫలం బగుట నిజము.

అయినను రాజవిశ్వాసము ప్రేరేప, మనసూడఁబట్టక ప్రమాదములకు భీతినొందక, యన్నిటిని సాహసించి యింతవఱకుఁ జెప్పితిని. నన్ను క్షమింపుము. నే నిఁకముందు చెప్పను.

నంద—మిత్రమా! నీయెడల నాకుఁ గోపముండునా?

ఆ. వె. పోట్లమొద్దు వచ్చుఁ బోవతా నే వని
భృత్యుచేత విడిచిపెట్టఁబడిన

ముసలిగ్రుడ్డివాని పోలిక నేనార్తిఁ
బడితి నీవు పైన నుడువకునికి.

నాకుఁ బ్రాణసముఁడవైన మిత్రుఁడవు. నీవే నాకు రాఁబోవు నాపదయు నమానుషమును దాఁచెదవా ? నీవు నాయెడ విశ్వాస లేశమైన నున్నవాఁడవైన శీఘ్రముగఁ జెప్పుము.

వసం—మహాప్రభూ ! నాకు నోరురాదు; నన్ను క్షమింపుము.

నంద—నోరురానియెడల వ్రాసి తెలియఁజేయుము—తప్పదు.

వసం—నావ్రాఁత బాగుగ నున్న నేనును మహారాజమంత్రులలో నొకఁడనై యుండనా ? కానిమ్ము ! చాణక్యుఁ డింతకాలమును బ్రహ్మచారిగనుండుటకుఁ గారణమేమో యూహించితిరా ?

నంద—అతనికట్టి యగత్యములేదని యాతఁడు నాతో నొకప్పుడు చెప్పినాఁడు.

వసం—అగత్య మేలయుండును? నిత్యమును బ్రాహ్మణార్థభోజనమును సుష్ఠుగననుభవించుబ్రాహ్మణుఁడింటిప్రియ్యలోనిప్పు వేయునా?

నంద—ఆఁ—ఎవతెనైనఁ జేరఁదీసెనాయేమి ?

వసం—(కన్నులనీరుపెట్టుకొని) ఎవతెనో చేరఁదీసిన మనకీకడుపుమంటతోఁ బనియేమి ?

నంద—ఆ ! ఆ ! మనమురనాతఁ డుంచుకొనెనాయేమి ?

వసం—(ఏడ్చుచు) కాదు. మురయే యాతని నుంచుకొనెను.

నంద—(పెద్దనిట్టూర్పువిడిచి) హా! ఎంతమాటఁ జెప్పితివి. కలలోనైన నిట్లు జరుగునని నేననుకొనలేదుసుమా!ఆహా!మిత్రమా! ఎందు కేడ్చెదవు ? నీగండఫలకమున రాజవిశ్వాసమును సూచించు నక్షరపంక్తులవలెఁ బ్రకాశించుచున్న బాష్పధారలను దుడుచు కొనుము. హా ! ప్రాణమిత్రమా !

ఆ. వె. నాయగౌరవంబె నీయదిగా నెంచి
వనరుచుంటి నేక భావయుతుల
మైన మనకు భేద మగు దేహయుగ మేల ?
కౌఁగిలింపు నన్ను గాఢముగను.

వసం—(కౌఁగిలించుకొని తనలో) సమయానుకూలముగఁ గన్నుఁ బొడుచుకొనుటవలనఁ గలిగిన బాష్పములు నన్నపూర్వ రాజ గౌరవమునకుఁ బాత్రముఁ జేసినవి.

ఆ. వె. దొంగవాని కన్నిహంగు లుండినఁగాని
దొంగతనముఁ జేయ దుర్భర మగు
నింతలోన నవ్వి యంతలో నేడ్వని
చెనఁటినటుఁడు రంగుచేటుకొఱకె.

ఆ. వె. రాజ్యవృద్ధినిచ్చు పూజ్యకార్యములచే
రాజకరుణ సుంత రాదు కొండె
ములను బొల్లియేడుపులు నక్కవినయముల్
చూచి రాజు మిగుల సొక్కిపోవు.

(ప్రకాశముగా) ఈశరీరము మహారాజాశ్లేషముచేఁ బవిత్రమైనది.

నంద—ఓయివెఱ్ఱివాఁడా! మహారాజాశ్లేషముచేతనే యొకరిదేహము పవిత్రమగునెడల నింతకాలము మురయొక్క దేహ మపవిత్రముగ నుండనేల? ఆహా! ఎంతదుర్మార్గురాలి నెంతకాలమునుండి యెంతయుచ్చదశలోనుంచి పోషించి యెంతయజ్ఞానముగల వాఁడనైతిని. ఆనీచు నీనిర్భాగ్యురాలితో సంబంధించినవారెవరు?

వసం—ఎవరున్నారు—కామదేవుఁడు—

నంద—నలువదేండ్లు దాఁటినముండ—పదునెన్మిదేండ్ల కొడుకునకుఁ దల్లి—దంతములుఁ గాయముఁగూడ స్వల్పముగఁ జలించుచున్న

దాని నోకామదేవుఁడా ! నీకైన సిగ్గులేదా ? ఏలచలింపఁజేసి తివి ? ఓ ! అస్ఖలితబ్రహ్మచారీ ! చాణక్యుఁడా !

వసం—మహారాజా ! ప్రశాంతినొందవలెను.

నంద—మనసు కుదురులేక, ముందుది వెనుకను, వెనుకది ముందు నడుగుచుంటినేమో ? ఈసంగతి నీకెటులు దెలిసెను?

వసం—జను లట్లు చెప్పుకొనుచున్నారు.

నంద—గాలి యొకవైపున వీచునా ? జనులవాక్యము లొకతీగన నుండునా ? నీవు స్వయముగఁ జూచితివేమో చెప్పుము !

వసం—వారు నాయెదుటగాఁగిలించుకొనుటకుసిగ్గు లేనివారైననుదత్కృత్యమును నేనుగనులారఁ జూచుటకు శక్తిఁగలిగియుండునా?

నంద—కేవలమును జూడ నక్కఱలేదు—తత్తుల్యమైన నిదర్శనము గావలెను.

వసం—నిన్నరాత్రి భోజనమేమో యాఁపోవకపోవుటచేత నరఁటిపండ్లు కొఱ కంగడికిఁ బోయితిని. చాణక్యునియింటిప్రక్కనుండి పోవుచుండఁగ మురయొక్క దాసియైన (పాపపుదినములు దాసికి దాసీతన ముండవలసిన యోగము తటస్థించెను)మల్లికయను దానితో చాణక్యుఁ డిట్లనుచుండెను.

నంద—ఎటులు ?

వసం—“ నేనిఁక రెండుగడియలలో వత్తును. నీవుపోయి మురతో జెప్పుము ” అనెను. అంతలో చాణక్యుఁ డిటు తిరిగి నన్నుఁ జూచి “ వసంతా ” అని పిలిచెను.

నంద—నిన్ను నీపేరున నాతఁడు పిలిచెనా? దానితో నాతఁడు మాట లాడిన మాటలు రహస్యమై తననేరమును వెల్లడించునవియే యైన లోనికి వెంటనేపోవునుగాని ధైర్యమున నిలుఁవఁబడి నిన్నుఁ బిలుచునా ?

గీ. తప్పు ప్రకృతిభీరువు దివాంధంబుఁబోలె
రాత్రిఁ దలసూపునప్పుడైన గాత్రిమంత
నిందువలె నక్కులైచూచు నింతవింతఁ
గని పటాపంచలైపోవు వెఱకఁ జూచు
చెట్టబట్టను గాంచు కారెద్దువలెను.

వసం—మీరు చెప్పినమాటలు కొంతవఱకు నిజమేకాని భయమన్న నేదో యెఱుఁగని చాణక్యునెడల నవి వర్తింపవు. చాణక్యుఁడు లోనికిఁ బాఱిపోయినయెడల—

నంద—ఆతఁడు ద్రోహియని నిశ్చయముగ నమ్మవచ్చును.

వసం—మహాబుద్ధిమంతుఁడై బంగారపుపిచ్చుక తనగూఁటినెంతయద్భుతముగనల్లునో తంత్రములుపన్నుటయందంతకంటె నిపుణుఁడైన చాణక్యుఁడు తాను ద్రోహియని వెంటనే నావంటి మందునికిఁ దెలియునట్లు ప్రవర్తించునా? చాకచక్యముగల బుద్ధిగలవాఁడు తప్పొనర్చి యది మిక్కిలి చతురతతోఁ గప్పుకొనును గాని మఱింత తెలివితక్కువపనిఁ జేసి దానిని వెల్లడించి స్థిరపఱచుకొనునా? తాను రాత్రిభాగమున విజనస్థలమున మురయొక్క దాసితో మాటలాడినరహస్యములు నాచెవిని బడెనని తనకు సందేహము గలుగ నది రహస్యమని నే ననుకొనిపోవుదునని యెంచి రహస్యము కాదని నేను దృఢముగ నమ్మునట్లుగ “రాహోయి వసంత” అని స్వేచ్ఛగ ధారాళముగ నెంతమాత్రమును టొంకక నడువీథిలోఁ బట్టపగలు దొమ్మరాట జరుగుచుండ నటకుఁ బోయిన యొకనిని దన హితుఁడు పిలుచునట్లు పిలిచెను—మిత్రమా! చాణక్యుఁడు విశ్వాస ఘాతుకుఁ డని, వధ్యుఁడని నీకు నమ్మకముఁ గలుగఁ జేయుటకుఁ గంకణముఁగట్టు

కొన్నవాఁడను గాను. ముర మహాపతివ్రతయే కావచ్చును. మీరు సౌఖ్యముగ నుండుటయే నాకుఁగావలసినది. అదిగాక యిట్టి యాశ్రమములలో జ్ఞానము కలిగినకొలఁదిని బ్రమాదములు హెచ్చుగును. అజ్ఞానమో సర్వసౌఖ్యప్రదము. మురకొక్క చాణక్యుఁడేకాక ప్రపంచమునందుఁ బురుషస్వరూపమును ధరించువా రందఱును సంబాధమున్న నట్టిసంగతి నీకుఁ దెలియక పోయినయెడల నింద్రుఁడు శచితోడను వసిష్ఠుఁ డరుంధతితోడను భోగించినట్లు నిర్మలమైనమహావిపులానందముతో ననేకశతసహస్రపతివ్రతయైనముర ననుభవింపఁగలవు.

ఆ. వె. ఈవు త్రావినట్టియిప్పటిపాల కి
త్తడినిఁ జేరి చిలుము దగిలె ననుచుఁ
బలుక శాంతియగుమ బాల్గొందుదువు చెప్ప
కున్నఁ జేలుఁబొంద కుంభ గాదె ?

జీవించిన నాలుగురోజులును సుఖముగ జీవింపక ప్రాణాపాయకరమగు జ్ఞానము నేలతెచ్చుకొనవలెను ?

నంద—మిత్రమా ! ఎంతమాటాడితివి ! ఈగలోకమూల, చీమలోకమూల, మింగిలినపురుగు లోకమూల, చుంచు లోకమూలఁ బెద్దపళ్లెరములోనున్న పాలను ద్రావుచుండఁ బిల్లివలెఁ గన్నులుమూసికొని నేనొకవైపునఁ ద్రావుదునా ? అంతమూఢుఁడనా ? అంతమదాంధుఁడనా ! ఓ పౌరులారా ! మీయందఱికొఱకే దీనినుంచుకొంటిని రండు అందఱు స్వచ్ఛందముగ ననుభవింపుఁ డని కేకలు వేసి వారిని, నాప్రక్కకుఁ దోడుకొనివచ్చునంతటి లజ్జాశూన్యుండనా ? నేను దానిప్రక్క శయనించి గుఱుకవెట్టి నిదురించుచుండగ నల్పుఁడైన నాసేవకుఁ

డాకఁడు దాసికొలఁకు నాప్రక్కకు జేరి "ఓసీ! ప్రేయసీ! ఇదిగో గ్రుడ్డిరాజు! తనప్రక్కలో నేమిజరుగుచున్నదో యెఱుఁగక తప్పఁద్రాగినవానివలె నోడలు తెలియక పందివలె గుఱ్ఱుపెట్టుచున్నాఁడు. ఈమాత్రపు మగతనపుఁ బ్రయోజకత్వమునకు సానిగూడ నొకతె యుండవలెనా యని యాతుచ్ఛుఁడు తిట్టుతిట్లకు లోనైయుందునా? నేనాలోచించునదే దనఁ బ్రత్యక్షనిదర్శనము లేకపోవుటచేత జరిగినసంగతు లన్నియును బాగుగఁ దఱచవలె ననికాని యమర్యాదను సహించి యూరకుండవలెనని కాదు.

గీ. వాదముఖమునఁ దఱవంగఁ బడినమాట
చిత్తమందున దృఢముగాఁ జేరుసుమ్ము
భూమిలో లోతుగా దింపఁ బూచుకత్తి
నలల నాడించి దింపఁగవలెను గాదె?

వసం—ఊడఁదీయుటకును గొంత యదియే యుపాయము. పోనిమ్ము నన్నుచూచి చాణక్యుఁడు లోఁకిఁ బోకపోవుటచేత నేరముఁ గలవాఁడు కాఁడని యనుకొందము. రాత్రిభాగమున నాతఁడు మురయింటికి వచ్చెదనని చెప్పినమాట నెట్లు సమర్థించుకొందము.

నంద—ప్రియులు ప్రియురాండ్రను జేరు నాసమయమున మఱి యేపని యుండును.

వసం—దొంగతనమునకు వెళ్ళెనను కొందమన్న నట్టిసంగతిని ముందుగఁ బరిచారికచే వార్త బంపునా? అబద్ధము.

నంద—ఓయి వెఱ్ఱివాఁడా! కావలసినంతధన మున్నయాతనికి దొంగతనమేల? తనకు లేని వస్తువు నాతఁడు దొంగిలించును. బ్రహ్మచారికావున—

వసం—నీయెడల విశ్వాసినగుటచే నేనీసంగతి నీకుఁ దప్పక చెప్పుదు నని యెంచి దుష్టదినము లనువంకమీఁద నొకసంవత్సరము వఱకు సెలవుగోరినాఁడు సుమీ.

నంద—నిశ్చయమే—సంవత్సర మనుమితియేమి ? శాశ్వతముగ సెలవుఁ దీసికొనవచ్చును.

వసం—ఈప్రపంచమునుండియేనా ?

నంద—కొన్నికొన్ని స్వప్నములలో జరిగిన వృత్తాంతములు మేలు కొనినవెంటనే జ్ఞప్తికిరాక యాలోచించుకొనిన కొలఁదిని తరు వాత జ్ఞప్తికివచ్చురీతిని జాణక్యుఁడీయుదయమున నాతో మాట లాడిన వైఖరి నాకప్పుడు బాగుగ జ్ఞాపకము లేకపోయినప్పటికి నిప్పుడు బాగుగ జ్ఞాపకము వచ్చుచున్నది.

వసం—(తనలో) క్రమక్రమముగ విషమెక్కుచున్నది.

నంద—వాఁడు వచ్చి "జయము మహారాజ" యనుచు నామొగ మట్టు పాఱఁజూచెను. నాకేమైన సంశయము కలిగినదో కని పెట్టుటకేనా ?

వసం—మఱెందుకును ! (తనలో) ఇదివఱకుఁ జెప్పుటలోఁ దలవంచు కొనియే మాటలాడినట్లు జ్ఞాపకము అనిచెప్పినాఁడు. ఆహా ! అసూయప్రభావము.

నంద—మిత్రమా ! సెలవిచ్చుటకు నాకు సమ్మతముకాదని చెప్పఁగ నిచ్చినఁగాని వీలు లేదని యెంతయో పట్టుదలగ మాటలాడి నాఁడు. నాకాతనివైఖరిఁ జూడఁగ సెలవీయకపోయిననుఁ బాఱిపోవునని తోఁచుచున్నది.

వసం—ఉండిన శిరచ్ఛేద మని యెఱుఁగఁడా ? నాయపూర్వజ్యోతిషజ్ఞాన మునుగూర్చి యెందునకు బరిహాసముగఁ బలికెనో తెలిసినదా?

నంద—బాగుగఁ దెలియలేదు.

వసం—జ్యోతిషమందు నాకుఁ బ్రవేశ మింతమాత్రమును లేనిదే యాశాస్త్రమునందుఁ బ్రజ్ఞావంతుఁడ నైనట్లు నేనునటించితినని చెప్పుటలో దెలియనియంశయముల నైనను దెలియునని చెప్పు దుష్టస్వభావము కలవాఁడ నని నీకుఁ దెలియఁజేయవలె నని యాతని యభిప్రాయము.

నంద—ఇప్పుడదికినది. ఈసంగతి నీవు నాతోఁ జెప్పుదువేమో చెప్పినయెడల నేను నమ్ముదునేమో అని ముందుకాపునకై చెప్పినట్లేనా?

వసం—సందేహమేమి!

నంద—పోవునప్పుడు "పోయెదను" అని చెప్పకుండఁ జల్లఁగ జారినాఁడుసుమా!

వసం—(తనలో) అడిగిన సెలవిచ్చుటకు సమ్మతి లేనివాఁడనై యింక నాతఁడేమో మాటలాడుచుండఁగనే వచ్చితినని యీతఁ డిదివరకు చెప్పినాఁడు. ఇప్పుడు "పోయెదను" అని చెప్పకుండఁ బోయినాఁడని చెప్పుచున్నాఁడు. అట్లు చెప్పుట కవకాశమిచ్చినదేది? (ప్రకాశముగ) అతనికి నీసెలవుతోఁ బనియేమి?

నంద—చెప్పినయెడల నీవునమ్మవేమో అతఁడు చేసిన దోషమును గుఱించి లేశమాత్ర మతనితో మాటలాడునప్పటికి నేనెఱుఁగక పోయిన నాతని మొగము సూడఁగ నేమోయసహ్యముగ నున్నట్లతనిలో మాటాడ నెందుచేతనో యిష్టము లేనట్లును నాకప్పుడే పొడకట్టినది సుమా!

వసం—(తనలో)అసూయావేశముచేఁ గల్లుఁద్రాగినవానికివలె వింత యూహ లుద్భవించుచున్నవి. మర్యాదపోయి యేడ్చుచున్నప్పుడీయాత్మస్తుతి యెందుకు?

నంద—గీ. ఇతఁడు ద్రోహియనుచు నీవు చెప్పుటచేత
పూర్వసంశయార్థములు దొలంగెఁ
జిక్కు విప్పుదారి చెప్పుటచే దాని
సంధులన్ని వీడు సరణిఁ గాఁగ.

వసం—మిత్రమా! క్రొత్తగా నివృత్తము లయిన సందేహార్థము లేవో నేను వినవచ్చునా?

నంద—నీయొద్ద రహస్యమేమున్నది? వెనుకను "చాణక్యా నీవు పెండ్లి కట్టుకొనుచున్నట్లు నీవు నాతోఁ జెప్పకపోయినను మురచెప్పినదిసుమా! చెప్పుటయేకాక నీకుఁ దగు ద్రవ్యసహాయము చేయవలసినదని కూడ ననుకూలముగఁ జెప్పినదిసుమా! అని యాతనితోడ నేను బలుకుసరికి నాతఁడు పెండ్లికొడుకువలెముసి ముసినవ్వులు నవ్వినాడుసుమా!

వసం—నిజముగానే! నిజముగానే! నవ్వెనా? ఎంతనిర్భయముగలవాఁడు!

నంద—ఎందుచేతనవ్వెనో నాకప్పటినుండియు సందేహముగనుండెను. కాని యిప్పుడదినివృత్తియైనది. మఱియొకసారి "చాణక్యా! రాజ్యతంత్రమున విశేషశ్రమఁ జేయుచుంటివిగదా!" అని నేననఁగ "కష్టమేమున్నది మహారాజా! కష్టమంతయుమీది- అనుభవమంతయు మాది" యని పరిహాసముగఁ బలికెను. ఇప్పుడా మాటలయర్థము తెలిసి గుండెలు వగులుచున్నవి. ఈసంగతులు జరిగి కొంతకాలమైనది. కావున వీరికి సంబంధము నిన్న నేఁటఁ గలిగినదికాదుసుమా!

వసం—చిరకాలమునుండి యని వాడుక-చంద్రగుప్తుని జన్మమునకుఁ బూర్వమే యీతఁడు—

నంద—ఆ! ఇనుపటియొద్దనుండియే అవిచ్ఛిన్నవ్యభిచారము, చంద్రగుప్తుఁడు వానికేపుట్టెనాయేమి?

వసం—చంద్రగుప్తునిది బ్రాహ్మణముఖమని స్పష్టముగఁ గనఁబడుట లేదా?

నంద—యథార్థమేసుమీ. అదిగాక,

గీ. బ్రహ్మబీజోద్భవుండైనవాఁడె కాన
క్షత్త్రియసమానధీశక్తి యలరె నచట
బ్రహ్మజాద్యుద్భవం బైనవజ్రమునకె
ధాళధళ్యోద్ధతులుగల్గుదారిగాఁగ.

వసం—(తనలో) అసూయ యాశ్చర్యస్వభావముఁ గలదికదా!

సీ. పిన్నవస్తువులకు బెద్దవస్తువులుగాఁ
గాంచునుదయ్యాంపుఁ గన్నుఁబోలె
రుచ్యపదార్థ మరుచ్యంబుగాఁ జూచు
సర్పదష్టునిజిహ్వాసరణి గాఁగ
లఘు వైనవస్తువులను భారముగదూఁచు
కుటిలుఁ డౌదాంగకోమటిని బోలె
శిష్టవాక్యములకు దుష్టార్థములఁ జెప్పఁ
దలతిక్కయర్థవిద్వాంసుఁ బోలె

తే. గీ. నన్నియును దనపరముగా నన్వహించు
ధరణియంతయుఁ దనమేలు కోఱకేయున్న
దనుచు నెంచెడుపరమమూర్ఖునివిధాన
నిల నసూయకంటె విచిత్ర మేమికలదు?

(ప్రకాశముగా) మిత్రమా! మాటనుబట్టియు మట్టెలచప్పుడును బట్టియు రాగతాళములను గుర్తించునట్లు మానినిని గనిపెట్ట వచ్చును సుమా!

నంద—ఇప్పు డాసంగతి యెందుకు!

వసం—కాలిచప్పుడునుబట్టి మురవచ్చుచున్నట్లు నేననుకొనెదను. అదుగో ఉబ్బుముతరువాత మెఱుపగపడుచున్నది. ఆహా! కాలవైపరీత్యము. మహారాజు ప్రక్కలో మంత్రియేమి!

నంద—మురవచ్చుచున్నదా? రానీ. దానినిగొప్పపట్టుకొనియడుగనా?

వసం—అయ్యయ్యో! తగదు. దాని నిప్పుడేమియు మాటాడింపనని ప్రమాణము చేయవలెను.

నంద—ఎందుచేత?

వసం—దాని సమయము వచ్చును.

నంద—ఇప్పుడు నే నేమిచేయవలెను?

వసం—ముందు ప్రమాణము చేయుము.

నంద—సరే చేసితిని. తరువాత?

వసం—నీవు నిదురఁబోవునట్లు నటించుము.

నంద—సరే. అది యిక్కడి కెందులకు వచ్చును?

వసం—మఱెందులకు? నాకీసంగతి దెలిసినదని తనదాసివలన వినియుండును. కావున నీతోఁ జెప్పవలదని బతిమాలుకొనవచ్చుచున్నది.

నంద—ఆలాగుననేమి! నేను నిదుర నొందునట్లుండెదను.

(నిదురను నటించును.)

వసం—సరే. (మురతోట్రుపాటుతోఁ బ్రవేశించును) కుక్క వెంటాడించిన చెవులపిల్లివలె వచ్చితివేమి?

ముర—వసంతా! రాజుగారసమయమున నిద్రించుచున్నారేమి?

వసం—ఆహారాదిత్రియమున కావశ్యకతయే యవసరము.

ముర—(రహస్యముగ) మాట. మహారాజుగారు నాకిచ్చినగాజులనెచ్చటనో పారవైచికొంటిని. జ్ఞప్తిలేదు. నీవు చూచితివా?

వసం—(బిగ్గరగ) రాజుగారు గాఢనిద్రావస్థలో నున్నారు. గట్టిగ మాట

లాడిన భయములేదు. కాని నీవు చెప్పినసంగతి రాజుగారితో నేను నిద్రలేచినవెనుకఁ జెప్పెదను.

ముర—(బిగ్గరగ)నాతండ్రీ! నీకడుపునఁ బుట్టెదను. ఏమాత్రముం దెలిసినను రాజుగారు నాగొంతుఁ గోయుదురు.

వసం—అబ్బా! ఇంత భయభక్తులుగలదాన విటుల చేసితివా?

ముర—ఎమైననేమి! చెప్పకుసుమా!

వసం—సరే! శీఘ్రముగఁబొమ్ము. రాజుగారు లేచెదరేమో!

ముర—ఇప్పుడు వెదుకుటకుసమయముకాదు. కొంతసేపుండి మల్లికను ఇటకుఁ బంపుదును. (నిష్క్రమించును.)

నంద—ఆహా! ఇఁకనేమున్నది! ఇఁకనేమున్నది! తననోటనే పలికినది.

వసం—ఇఁక విూ రీచింత మానవలెను.

నంద—(ఉస్సురనుచు)

సీ. కట్టఁ బుట్టములేక నట్టాడుదానికి
బంగారుజలతారు బట్టలయ్యె
నలపూస కుతికంటు కలలోనిదానికి
కొడలెల్ల రతనాల తొడవులయ్యెఁ
జోడియంబలి వింతసూపిదానికి
శాల్యన్నదుగ్ధ భోజనములయ్యె
ఈఁతాకు చాపయే యెఱుఁగనిదానికి
బంగారుతొట్టెలే పాన్పులయ్యె

తే. గీ. నంట్లు తోమెడుపెద్దమ్మ యుచ్చవంశ
సంభవయగుమహాదేవి సవతియయ్యె
మంగలిపిశాచి మహినాథమహిషియయ్యె
నింతచేసిన నాకది యింతఁ జేసె.

గీ. ఒంటెకును సుందరత, గేదె కొండలిశుభ్ర
త, ముసిఁడికిఁ దీపి, కపికిఁ జిత్తస్థిరత, వె
లుతురునకు బస్వ, కవికిఁ గలుములు, కులట
కును కృతజ్ఞత, యాకాశకుసుమములె.

వసం—మిత్రమా! అటులుకాదు. విశ్వాసమనునది జనునకు నైసర్గిక గుణముకాదు. అసహజమైనయట్టిగుణము మురకు లేనందుకు ను విచారించుచుండుట లేదు. సహజగుణమగు భయమే పూర్ణానుస్వారమయ్యెను. నీకింత ప్రాణమిత్రుఁడ నయిన నేను సహితమబద్ధమాడుటకు గడగడ లాడుచుందును. అటులుండ నింతకాలమునుండి యింతస్వేచ్ఛగ నింతగా సాహసించినదాని గుండె నిబ్బర మెంతని చెప్పవచ్చును. నావెత్తియేకాని బుద్ధి విభవముచేఁ బ్రపంచము నల్లలనాడింపఁగల చాణక్యుఁడు తనకు ముద్దులమగడుగాఁగ నాకు కేమిభయము?

నంద—నిశ్చయమే. నన్ను నపుంసకునిగ నెంచుచున్నారు. రాజ్యమండలి ధనమును హరించుచున్నాఁడని యెందఱెందఱు చాణక్యునిపై జెప్పినను లక్ష్యపెట్టక—

వసం—అంతటితో నూరకుండెనా? ఎంతధన మపహరించినను సంతోషమే. ధనహర్తయైనచోరుని దల వ్రక్కలుచేసినైనను దానిని తిరిగి సంపాదింపవచ్చును, గాని హరింపఁబడిన మర్యాదను దిరిగి తీసికొనివచ్చు టెటులు?

నంద—ఇఁక జన్మావధిగ నాకీయవమానము తప్పదుగదా!

సీ. చింకిపేలికలతోఁ జెడమండుకడుపుతో
నతిహీనదారిద్ర్య మందవచ్చు
గనగనమండెడు నినుపశలాకతోఁ
గనులను గాల్పించుకొనఁగవచ్చు

దిక్కగ్గని చోట మొక్కపోయినకత్తి
 చేఁ గొంతుకోతలఁ జెందవచ్చు
కుసుమసన్నిభులైనకొడుకుల నొక్కట
 మృత్యువు మ్రింగ సహింపవచ్చు
వంశహానికి నోర్వంగవచ్చుఁగాని
ప్రాణమునకుఁ బ్రాణంబ యౌభార్య ఱంకు
మగని మఱగెను వింటివా మనుజనాథ
యనెడుమాట సహింప నా కలవియగునె?

(ఏడ్చుచున్నాఁడు.)

వసం—హరిహరీ! ఎందుల కేడ్చెదవు? తెచ్చుకొనినదానిఫల మనుభవింపక తీరునా? ఓచాణక్యా! ఓద్విజరూపపశువా! మేరుసమానధీరు లగుమహారాజుగారిని వలవల నేడ్పించుచుంటివి! నీవెంతవాఁడవు!

నంద—ఆ! ఆ! వాఁ డేడ్పించువాఁడును నే నేడ్చువాఁడనా?

వసం—అంతకన్న నీచమైనముర యేడ్పించుచున్నదన్న మీకు మఱింత కోపము రాదా?

నంద—హింసచేయనని బౌద్ధసన్న్యాసియొద్ద శపథముఁ జేసితిని. దానిని వ్యతిరేకించు టెటులు?

వసం—హింసాదూరుఁడగురాజు దంతశూన్యమైనవారకాంతవలెఁ బరిహాసపాత్రముసుమా!

నంద—(ఉస్సురనుచు) చాణక్యుని, మురను, దూరదేశమునకు వెడలఁ గొట్టింతును.

వసం—నీవు తలఁచుకొనినప్పటికి వారు దేశాంతరగమనమును దలఁచుకొనియే యున్నారు.

నంద—ఈస్వేచ్ఛ చాలదు కాఁబోలును!

వసంత—మిత్రమా! ఇద్దఱము వదలుకొందువా? తలలోఁ బేనుపట్టిన
దని తల గొరిగించుకొందురా?

చంద—సిగ్గులేక మురతో నింకనూగులుకుచుండుమని నీయభిప్రాయమా?
ఛీ! ఎంతకక్కుఱితిమాటఁ జెప్పితివి! ఎంగిలికూడుదినుమంటివా?

వసఁ—సీ. దూడఁ ద్రావగ నున్నదుగ్ధంబుఎంగిలి
యనిత్రోయువాఁ డెవ్వఁ డవనియందు
నీగలు భక్షింప నెగరఁగొట్టుచు వాని
మిగిలినయన్నంబు మెసవ లేదె?
తేనెటీగలు ద్రావి తిరుగఁగక్కినదాని
నమృతాభ మని ప్రీతి నావ లేద?
జలజంతువితతి యాస్వాదించి యుమిసిన
నీళు లాసక్తితోఁ గ్రోలలేదె?
ఇన్ని యేలయ్య! జీవాళి యెన్నిపఱులో
పీల్చి వెలిదార్చుపవనంబు పీల్చలేదె?
ఎంగిలినిద్రోసి జీవింప నెవరితరము?
తనును దప్పించుకొని తాను జనఁ దరంబె?

అదిగాక-

తే. గీ. నామనతికి నే నొక్కఁడ నాదు ననుచు
మిడిసిపడువాఁడు నాల్గవమిండఁ డగును;
మురకు నీ విప్ర దైవపురుషుఁ డగుదు
వంతలో నేమి మునిగినదయ్య చెపుము.

చంద—ఛీ! మిత్రమా! నీయసందర్భప్రలాపములువిని నా కేడ్పుపోయి
నవ్వువచ్చుచున్నది.

వసం—సిగ్గుపోయినవానికి కాధారమే యునికా?

నంద—అయ్యయ్యో! కడుపులో నేమో యావేదనముగ నున్నది. నే
నిచ్చినయాభరణముల నుంచుకొని ముర చాణక్యునియొద్దనే
శయనింపనిమ్ము. గృహదానఫలముతోఁ బాత్రునికి భార్యా
దానఫలముకూడఁ దక్కినది.

వసం—పండ్లుతేవిసాని తననోటినుండి తమలపాకులచిలుక జారి నేల
బడఁగ నది భూదేవి కని పలికెనఁట-మిత్రమా!

గీ. కవిశిఖామణికి నసత్యకల్పనంబు
వలనఁ బాపములే దదె బ్రతు కగుటను
గులట కట్టల వ్యభిచారకలనవలనఁ
బాప ముండదు దాననే బ్రతుకుగాన.

నంద—ఎందువకీమాటలు! ముంగురులుదువ్వుచు నేనొకపక్కను జెంప
ముద్దుపెట్టుకొనుచుఁ జాణక్యుఁడొకప్రక్కఁ గూర్చుండియుండ
బ్రాంతమగనిమొగము రోఁత యని యది హాస్యమై తిరిగి కనుఁ
గీఁట, నేను మూతిముడిపెట్ట, వాఁడు కిలకిలనవ్వ, నీవార్త
యింత పట్టవీధి కెక్కిన నీపీడ వదలిపదికాదని యది రుసరుస
లాడ నేను బ్రాఁకులాడ, వాఁడు కెవ్వుమని నకిలింప శీతజ్వరి
తునివలె నేనిగిలింప, వాఁడును నేను నేకకులటాలోలతనుండి
కాటులాడుచుండుమని నీయభిప్రాయమా? ఛీ! ఛీ! ఇఁక దాని
మాట తలపెట్టకుము.

వసం—మురను వదలినందువలన నొక లౌకిక బాధయున్నది.

నంద—ఏది ?

వసం—మురాచాణక్యులు దోషసహితులు గావున వారినిఁ త్యజించుచు
న్నారుసరే. సద్దోషుఁడైన చంద్రగుప్తుఁడు తల్లినిఁ దండ్రినిఁ
గూడ విడిచి యిచ్చట నుండ గలఁడా ?

నంద—ఆహా ! పోటు బ్రహ్మరంధ్ర మంటుచున్నది. ఎంతకాలమునుండి యెట్టి దుర్భ్రమలో నుంటిని. ఆతనితండ్రితోడనే యాతఁడు పోవును.

[తెరలో]

తే. గీ. దుర్భరాన్నత్యాగతుఁ డైనద్యుమణి వార్ధిలో మగ్నమగుచుండ గాలికిఁదరువు చెట్లాడి
నీడ వృక్షోన్ముఖంబయ్యె కాలగమన
మహిమ నిత్య వైపరీత్యమౌ ననెను మూఢ్కి.

నంద—వసంతా ! సేవకుఁడు సమయానుగుణముగనే చెప్పినాఁడు సుమా ! మహారాజనైన నే వల్పుఁడనై హాస్యాస్పదుఁడను గాఁగ నల్పుఁడైన నాసేవకుఁ డధికుఁడై త్రుళ్లిపడుచున్నాఁడు గదా !

[తెరలో]

మహాప్రభూ ! మధ్యాహ్నస్నాన సంధ్యానుష్ఠానములకు వేళ దాఁటవచ్చినది. దయచేయఁ బ్రార్థితులు.

వసం—మిత్రమా ! లెమ్ము. పోవుదము.

నంద—లేవలేను. చేయిపట్టుకొని లేవఁదీయుము.

వసం—(లేవఁదీయుచు తనలో) పుస్తకముఁజూచి వల్లించిన తద్దినపు మంత్ర మేకరువు పెట్టినట్లు, రాక్షసుఁడు నాచేతికిచ్చిన యుత్తరములోని సంగతులననుసరించి యిదివఱకుఁ జర్యజరిగించినాను. అయిన నేమి?యిసీయి డిలౌకికజ్ఞానమగుటచేఁ జాణక్యుఁడు చంద్రగుప్తునికిఁ దగుకాలమందు పట్టాభిషేకము చేయించెద నని మురకు వాగ్దానము చేసియున్నాఁడని చెప్పుట మఱచిపోయినాను. ఈసంగతి రాక్షసునిచేఁ జెప్పించెదను. అర్థలౌకి

కము నూతనవైద్యమువలెనే ప్రాణసంకటముకొఱకే. రాక్షసుం డిచ్చిన భూర్జపత్రపుటము నక్కడ భద్రపఱచినాను.

నంద—మిత్రమా ! ఏమియాలోచించుచున్నావు ?

వసం—ఇంతసేపు కూర్చుండియుండుటచేత కాలు తిమ్మిరెక్కినది. నడు వంగొంకుచున్నాను.

నంద—భోజనపుంగక్కుఱతి యెటులోతీర్చి యీదినమున నలవాటుప్ర కారము మధ్యాహ్నము నిదురింపక వెంటనే సభకువత్తును. నీవుకూడ శీఘ్రముగరమ్ము.

వసం—చిత్తము. (ఇద్దఱును నిష్క్రమింతురు.)

ఇది ప్రథమాంకము.

శ్రీ

ప్రచండచాణక్యము.

ద్వితీయాంకము.

పాటలీపురము.

[నందుఁడు ప్రవేశించుచున్నాఁడు]

నంద.—సీ. వటుఁడు నాపతివిటుఁ డౌచు నిటులు హానిఁ
జేయఁ జిత్తవేగము వశించెను గట్ట !
కాలమా ! నీకు వేగంపులీల కూడఁ
జెడెను నీ కవ్వ రేకీడుఁ జేసినారు ?

గీ. తిన్న వెంటనె ప్రక్కఁకు వచ్చుఁదార్చు
నిద్రకును శత్రునైతిని నిద్ర ! ముసలి
నగుటచే ముఠ వ న్నొల్ల దకట ! నీవు
నాదరిని జేర వేకారణంబుచేత ?

గీ. ఎంతవాఁ డెన్నిగతులఁ బోషించుచున్నఁ
గులట వీడుఁ డిచ్చెడుగవ్వ కెలిమిఁ జెందు;
మధుఁ డఖిల మొసంగఁగఁ దోఁటమాలి యిచ్చు
పెంటచేఁ దుష్టిఁగను తీవవిధము గాఁగ.

ఆ. వె. చంపుటకును గూడ సర్వాధికారినై
పొలుచునన్ను కులట మోసపుచ్చె

శక్తిహీనులైన జారులు వీరిచేఁ
బడెడు పాట్లఁ దలఁప బ్రహ్మవశమె ?

ఆ. వె. కల్పలతికఁబోలు కంజాక్షి సతియుండఁ
బండ్లరీతిఁజూచి బమ్మ జెప్పు
కంప యింట నిడితిఁగా దాని కై తుట్టె
పురుగు చేరియుంట యరుదుగాదు.

(ఉస్సురనుచు)కూర్చుండుటకుఁ దోఁచదు. పండియుండుటకుఁ దోఁచదు.

ఆ. వె. చింత నాదుమనసుఁ జేరి శక్తి హరింపఁ
జిత్తమిట్టు లటులు తత్తరపడు
లోన భృంగి చేరి తేనెను గ్రోలింప
నంబుజాత మూఁగులాడునటులు.

(ఉస్సురనుచు) ఎవరక్కడ ?

(నేపథ్యమందు) మహాప్రభూ ! యేమి సెలవు ?

నంద—దేవిరాకకై యెదురుచూచుచుంటినని చెప్పుము.

(నేపథ్యమందు) చిత్తము.

నంద—ఏమియుఁ దోఁపకపోవుటచేతఁ గాలక్షేపమునకు దేవికి వార్త
నంపితినిగాని యామె వచ్చునేమో యని కోరుచున్నాను.

ఆ. వె. మొదట మురను గూడునదనున దేవి నీ
క్షింప నాకు మొగము చెల్లదయ్యె
నదియె కాకయున్న నట్టియవస్థయే
సరగ నిపుడు నాకు సంభవించె.

ఆ. వె. కులట నుంచుకొంటి లలన నీప్రహరించు
కొనవలెనని చెప్పుకొనఁగ హైన్య
మంతకంటె హైన్య మయ్యది నానోట
జెప్పఁగొట్ట యాక్షి చేసె ననుట.

సునం—(ప్రవేశించి) జరిగినసంగతులు వసంతునివలన వింటిని. ఇంత వఱకు బాగుగనే యున్నది.

(సమీపించి) ప్రాణనాథా ! నమస్కారము.

నంద—దేవీ ! నీకు నమస్కారార్హుఁ డైనవాఁడు నీకంటె సుగుణసంపన్నుఁడు కావలెనుగదా ! నందాహ్వాయుఁడ నేను. సునందాహ్వాయవు నీవు. ఎవరు యోగ్యతకులో పేరులే చెప్పుచున్నవి. దుర్గుణభూయిష్ఠుఁడ నైన నాకు నీవు నమస్కరించెద వేల ? నేనే నీకు నమస్కరింతును. (కాళ్ళపైఁ బడుచున్నాఁడు.)

సునం—ప్రాణనాథా ! నీవామపాదపరాగలేశతుల్య యైన యీసేవకురాలికెందుల కిట్టివిపరీతగౌరవమువలనఁ బాపముఁ గట్టెదలఁచితివి. అయ్యో ! నీ కీపని తగునా ?

నంద—ఈపని తగినపనియె; వెనుకఁ దగనిపనులు చేసినందుకే క్షమియింపుమని ప్రణమిల్లినాఁడను.

సునం—చాలు ! చాలు ! నేను నిన్ను క్షమించునంతటిదాననా ? అనవసరముగ నీతోట్టుపాటు నీ కిప్పు డెందులకు ?

నంద—గీ. కులట చెప్పెడు నమ్మఁగఁగూడ దనుచు
నీవు చెప్పినమాటలు నిక్క మయ్యె
నట్టిమాటలఁ బెడచెవిఁ బెట్టియుంట
కిపుడు తగుశిక్ష యయ్యె నా కిందువదన !

సునం—ఇప్పుడు కలిగిన ప్రమాద మేమి ?

నంద—ప్రమాదముకాదు. బుద్ధిపూర్వకముగఁ జేయఁబడినదె. నీసవతి నాద్వితీయమంత్రి నుంచుకొనెనఁట.

సునం—ఏమి ! ఏమి ! ఎంతమాట ! ఎవరుచెప్పినారు ?

నంద—వసంతుఁడు.

సున — కొండెములు చెప్పుటయే జీవన మైనవసంతునిమాటలవలన మోసపోవచ్చునా? వసంతుఁ డొకనిపై మంచిమాట చెప్పునా? ఆతఁ డిప్పుడే యావద్వృత్తాంతమును జెప్పెను. మొగము వాఁచునట్లు చీవాట్లు పెట్టి వచ్చితిని.

నంద — నిర్దోషుఁ డైనయాతనికిఁ జీవాట్లెందులకు? ముర తనంతతానే యొప్పుకొనఁగ వింటిని.

సునం — అది వసంతుఁడు చేసిన యేతంత్రమో! అది యేసంగతియొప్పుకొనిన మీ రేదనుకొంటిరో. అందు దానిమర్యాద స్వచ్ఛమైన యద్దమువంటిది. ఎవఁడేమాత్రము దానిపైనూపిరివిడిచినదది యస్వచ్ఛమగును. అజాగ్రత్తతో వాడిన నది భిన్నమగును. తనకిది యెట్టిమర్యాద యనుకొనెను! నిర్దోషయగుమురపై నన్నివార్తలు చెప్పి సంసారఘాతము సేయవచ్చునా? తానాఁడుతోడునఁ బుట్టినవాఁడుకాఁడా? ఒకవేళ నట్టిసంబంధమున్నదనుకొందము. కులసతులకు గతిలేదుగాని యింక వెలసతులకా! తనవారలందఱు రుంధతులైయుండిరా? ఇట్టిప్రాణాపాయకరమగుమాటలు చెప్పవచ్చునా? మీరింత వెఱ్ఱిపడితిరేల? ఇట్టియంశములందుఁ జూచి చూడనట్లుండవలెనుగాని యల్లరిఁ జేసికొందురా? వారకాంతలనుంచుకొన్నవారి కెవ్వరికైన నీక్షోభము తప్పినదా?

నంద — అబ్బా! అదినిర్దోషయని యూరకుండవలసినదనియా? లేక, సదోషమైనను సహింపవలసిన దనియా?

సునం — దోషముచేసినప్పుడే సహనముగాని మఱెప్పుడు?

నంద — అంతసహనమునకు నాకు శక్తి లేదు.

సునం — లేనియెడల దానిదోషమును గుఱించి నిశ్చయమైన నిదర్శనము కలుగునంతవఱకును నది సదోషయని యెంచకుము.

నంద — అట్లైన నే నిప్పు డేమి సేయవలయును?

సునం—వసంతుఁడు చెప్పినమాటలు యథార్థములగునో కావో మఱి యొకరి నడిగి తెలిసికొనుము.

నంద—ఎవరినడుగను ?

సునం—సత్యవాది యైనరాక్షసు నడిగిన నేమి ?

నంద—అతనికిని జాణక్యునకును వైరమేకదా !

సునం—చాణక్యునియెడల నాతనికిఁ గోప మున్నను నాయందలిప్రీతి విశ్వాసములకంటె మురయందలి ప్రీతి విశ్వాసము లాతనికి హెచ్చని నే నెఱుఁగుదును.

నంద—సరే. రాక్షసునిఁ బిలిపించి యడిగెదను. అతఁడు విదూషకుని మాటలు స్థిరపఱచినయెడల మురద్రోహిణియని నమ్మవచ్చునా?

సునం—ఆ! కొంతభాగము నమ్మవచ్చును. కాని దానిని శిక్షించుటకు మాత్రమా నమ్మకము చాలదు. అయినను రాక్షసుఁడేల యామూర్ఖుఁడు చెప్పినట్లు చెప్పును ?

నంద—సేవకా !

(నేపథ్యమందు) చిత్తము.

నంద—రాక్షసుని శీఘ్రముగఁ దీసికొనిరమ్ము.

(నేపథ్యమందు) చిత్తము.

(తనలో) తనకుఁ జిరకాలశత్రువైన ముర నీమె యెట్లువెనుకవైచుకొని వచ్చుచున్నది! ఆహా ! ఈమె సౌజన్యము !

(ప్రకాశముగా) దేవీ ! మురయందు నీ కీవట్టినమ్మక మేల ?

సునం—ముర యట్టిగుణవంతురాలని నేనెఱుఁగుదును. వసంతుఁడు దుష్టస్వభావుఁడని ప్రపంచ మెఱుఁగును. రాక్షసుఁడు వచ్చుచున్నట్లున్నది. నేనిక్కడనుండిన నీతో ధారాళముగ మాటాడఁడేమో, లోనికిఁ బోదునా ?

నంద—నీ వుండిననేమి ?

[రాక్షసుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

రాక్ష—జయము జయము మహారాజేంద్ర !

నంద—రాక్షసా ! అత్యవసరమైనమంత్రాలోచనకు నిన్నుఁబిలిపించితిని.

రాక్ష—మహాప్రభూ ! సెలవైనయెడల మహాబుద్ధిమంతుఁడైనచాణక్యునిఁ బిలిపించెదను. ఆతఁడు లేని మంత్రాలోచన మాసమంజసముగదా !

సునం—(అపవారించి) ప్రాణనాథా! చూచితిరా? రాక్షసుఁడెంతనిష్పక్షపాతబుద్ధిగలవాఁడో! ఇట్టివాఁడుచాణక్యునిపై నిందమోపునా ?

నంద—చాణక్యునితోఁ దరువాతఁ బ్రత్యేకముగ నాలోచింతును. కాని యిప్పుడు నీతోమాత్రమే యాలోచింపవలయును.

రాక్ష—మహాప్రభూ ! చిత్తము.

నంద—(అపవారించి) దేవీ ! యెట్టులారంభింపవలెనో నాకుఁ దోఁచకున్నది. నీవు కొంతవడి కడుగుము.

సునం—సరి ! సరి ! నావలన నేమగును ?

నంద—(అపవారించి)

గీ. తెలియవలె ననునాసక్తి తీవరింపఁ
బరిభవాలాప మని సిగ్గు వారణంబు
సేయ నుత్సాహ దైన్యము ల్పెంచి చిత్త
ములుకుఁ జెందు నూసరవెల్లితలను బోలి.

(ప్రకాశముగా) రాక్షసా! నీకును జాణక్యునకును విరోధమేనా?

రాక్ష—గీ. కలసి నిర్వహింతుము రాజ్యకార్యములను
వేఱుగానుందు మితరమౌవిషయములను
దలను బఱువున్న రెండుచేతులును గలియు
లేనిదో భేదగమనంబు లౌనుగాదె ?

నంద—మీకీశత్రుత్వ మేలగలిగెనో నాకుఁ దెలిసికొనవలెనని యున్నది.

రాక్ష—మహాప్రభూ! క్షమింపుము.

నంద—క్షమించితిని—చెప్పుము.

రాక్ష—రాజేంద్ర! మీరు తెలియఁదగని యంశ మదియొకటే.

నంద—ఏమి! తెలియఁదగనా?

రాక్ష—చిత్తము.

నంద—ఎందుచేత?

సునం—(తనలో) రాక్షసుఁడు రాజుగారిమనస్సునకుఁ బరి శాగుగ నెక్కించుచున్నాఁడు.

రాక్ష—కారణమును దెలియ నేఁచకుఁడు.

గీ. కనులఁ దేజ మైనను మాపుకొనెద, స్వేచ్ఛ
నైన విడిచెదఁ నుద్యోగమైన వదలు
కొనెదఁ గాని యట్టిరహస్యమును విడువఁగ
నేర క్షమియింపు చెప్పని నేరమిపుడు.

సునం—రాక్షసుఁడా! నీ కింతపట్టేల?

రాక్ష—నే నడుగవలసినప్రశ్న మీ రడుగుచున్నారు.

నంద—రాక్షసా! నీ యీరహాస్యమును మాకుఁ జెప్పవా?

రాక్ష—రాజవిశ్వాసమూలక మగునీయవిధేయతను సహింప వేఁడుచున్నాను.

నంద—తిరుగ నడుగుచుంటిని. చెప్పవా?

రాక్ష—ఇప్పుడు చెప్పను. క్షమింపవలెను.

నంద—ఎప్పుడు చెప్పెదవు?

రాక్ష—చాణక్యునికంటె ముందుగా నాకు మరణము తటస్థించునెడల నాయవసానకాలమునఁ జెప్పెదను.

సునం—చాణక్యుఁడే ముందుగాఁ గాలధర్మము నొందు నెడల—

రాక్ష—చెప్పవలసిన యావశ్యకత యేలేదు.

నంద—దేవీ! వింటివా? చాణక్యుఁడేదో ద్రోహము నాయెడలఁదలఁచియున్న ట్లితని మాటలవలన స్పష్టపడుచున్నది. ఆద్రోహ మేదో యీతఁ డెఱుఁగును. అట్టి యపాయము నాకు జరుగకుండఁ దాను నన్నుఁ గాచెదననియుఁ దనయవసానము చాణక్యుని మరణము కంటె ముందుగఁ దటస్థించు నెడల "నీకున్న యాపద యిది. ఇఁక నీవు నిన్నుఁ గాచుకొనుము." అని యీతఁడు చెప్పఁదలఁచుకొన్నాఁడు.

సునం—రాక్షసా! నీయభిప్రాయ మిదియే కద?

రాక్ష—అమ్మా! యేదైన నిప్పు డీతర్జనభర్జన మెందునకు?

నంద—మంత్రీ! నీవు భిన్నాభిప్రాయపడుచున్నావు. నీవు బుద్ధిమంతుఁడవే. ఐననీవు నన్నెప్పుడును కనిపెట్టుకొనియుందువా? ద్రోహ మెగమే వేళవచ్చి నన్నుఁదాఁకునో! ఆద్రోహ మేదో నాకుఁగూడఁ దెలిసిన మంచిదికాదా? నేను జాగరూకతతో నుందును. అందువలన నపాయము రాసేరదు.

గీ. ఎన్నఁగా జల్లెడకుఁ దూటు లెన్ని యన్ని
దారులను ద్రోహము నరునిఁ జేరి పనినిఁ
జేయుఁగాన నన్నికనులచేతఁ దానిఁ
గాంచఁ గర్తవ్యమది దాఁచ నొంచఁ జనదు.

కావున, నీవు నాతోఁ జెప్పక తప్పదు.

రాక్ష—(రాజు కాళ్ళపైఁబడి) మహాప్రభూ! క్షమింపుము. ఏపనిని జేయుమనిన సంతోషముగఁ జేసెదను. ఇదిమాత్రము—

నంద—దేవీ! చూచితివా? నినిపాక్షగ్రము!

సునం—(చెవిలో రహస్యమును జెప్పుట నటించును.)

నంద—(తలయూఁచి) ఇదితప్ప మఱేది సేయుమన్నఁ జేసెదవుగా?

రాక్ష—చిత్తము.

నంద—ఆకత్తి నిటు దీసికొనిరమ్ము.

రాక్ష—రాజేంద్రా! ఎందునకు? ఇది న్యాయమేనా?

నంద—ఎందునకని యేలయడిగెదవు? తత్క్షణమిటులుతీసికొనిరమ్ము.

రాక్ష—(తీసికొనివచ్చుచు) చిత్తము. తీసికొనివచ్చితిని.

నంద—ఆకత్తిచే నాతల నఱుకుము.

రాక్ష—(మోకారించి)మహారాజా! ఈమంత్రియంతదుర్మార్గుఁడుకాఁడు.

నంద—అదుగో! కత్తిని విడుచుచున్నావేమి? విడువకు, లే.

రాక్ష—మహాప్రభూ! నన్ను వంచించితిరిగదా!

నంద—నీవు మమ్ము వంచింపకుండ జాగ్రత్తపఱచుకొని యుంటిమి. రాక్షసా! ఒక్కమాట చెప్పుచున్నాను. విను.

సీ. ఆచంద్రతారకం బౌయశంబును బొంద
సుగుణజాలము నాకు సున్నయయ్యె
నెటులైన నేఁగీర్తి నెనయఁగోరితిఁ గత్తి
యంచుచే నన్ను ఖండించితేని
యెందఱు రాజులో యేలి రీభువి కాని
సచివునిచేతను జంపఁబడిన
భూనాథుఁ డొకనందభూపాలుఁడే యని
దేశచరిత్రలోఁ దెలుపఁబడును

తే. గీ. కవి యొకఁడు దీని నొక నాటకముగ వ్రాసి
వేలవత్సరములు దాఁటువెనుక నైన
దానిని ప్రదర్శనముఁ జేయ నేను జనుల
గనఁబడను నిక్క మప్పటి రాజు వలెను.

రాక్ష—హరిహరీ! ఏమి మహారాజా! ఇట్టి యపకృతిని నేనుఁ జేయ
గలనా?

నంద—చాణక్యుఁడు సేయఁగలఁడుగద! ఎవఁడైననేమి? నీచేతనున్న కత్తి
నాకంఠమున విడుతువా? నీ మనస్సున నున్నరహస్యము నా
చెవిని విడుతువా?

రాక్ష—రహస్యమును విడుతును.

నంద—కానిమ్ము.

రాక్ష—మీపుత్రుఁడైన చంద్రగుప్తునియెడల—

నంద—చంద్రగుప్తుడు నాపుత్రుఁ డని నీ కేమి నమ్మకము? చాణక్యుని
పుత్రుఁ డేల కాఁగూడదు?

రాక్ష—మహాప్రభూ! బ్రహ్మచారి కాతఁ డెట్లు పుత్రుఁడగును?

నంద—వ్యభిచారిణికిఁ బుట్టిన వాఁడు నాకొడు కెటులు కాఁగలఁడు?

రాక్ష—రాజేంద్రా! మీరు దానికిఁ బతులుగదా!

నంద—యథార్థమే-మేముదానికిఁ బతులమే! నేనొకవైపున చాణక్యుఁ
డొకవైపున—

రాక్ష—సమస్త మెఱిగియుండియు నన్నేల యడిగెదరు?

నంద—ఇది యంతయు యథార్థమేకద!

రాక్ష—యథార్థమని నే నెటుల చెప్పగలను? నేను జూడలేదు.

సునం—వసంతుఁడు చూచి చెప్పినాఁడు.

రాక్ష—ఎవరిని జూచినాఁడు?

నంద—ఇంటికి వచ్చెదనని మురతోఁ జెప్పుమని దాని దాసియైనమల్లిక
తోఁ జాణక్యుఁ డర్ధరాత్రిభాగమునఁ జెప్పుచుండఁగ విదూష
కుఁడు చూచినాఁడు.

రాక్ష—ఇంతమాత్రమునకే ఇంత రాద్ధాంతము చేసినాఁడా? మురతో

నొంటరిపాటున రాత్రిభాగమున గదిలోఁ దలుపోరచేసికొని చాణక్యుఁడు గుసగుసలాడుచుండఁగ నే ననేకపర్యాయములు వినియుంటిని.

నంద—అది చాలదా? అంతకంటెబలవత్తర నిదర్శనము లభించునా? ప్రత్యక్షముగఁ జూచువారుందురా?

గీ. వాఁడు బ్రహ్మచారి, వ్యభిచారపర యిది,
కలయు వేళ రాత్రి, స్థలము గదియె,
యునికి యొంటరితన, మంచునాతఁడు క్రిడ్డి
కంటి పంద కొంప అంటుకొనవె?

రాక్ష-మొదటయిందుకొఱకే యతనికి నాకును వైరమారంభమయ్యెను.

నంద—ఎందుకొఱకు? నీవుకూడ దాని నపేక్షించితివా?

రాక్ష—హరి హరీ!

నంద—తప్పేమున్నది?

గీ. నాధనంబె మీది, నావస్త్రములె మీవి,
నాగృహములె మీవిగా గణింపఁ
బడినయపుడు, నాదుగుడిసెవ్రేటును మీకుఁ
గులటగాఁగ నేల దలఁపరాదు?

సునం—నాథా! రాక్షసుఁడు చెప్పఁదలఁచినదేదో చెప్పనియ్యరేమి?

నంద—మఱువచ్చినది—యేమిచెప్పనుంటివి?

సునం—రాక్షసా! చాణక్యునకును నీకును గలిగిన వైరకారణమును గుఱించి చెప్పుము.

నంద—ఆలోచనీయాంశ మదియేకదా!

రాక్ష—చిత్తము. చాణక్యుఁడు మురతో నెక్కువచనవుగ నుండఁగ—

నంద—ఎక్కువ చన వనఁగ నేమి?

రాక్ష—ఇదివఱకు చెప్పలేదా ? ఆమెతోఁ బరిహాసము సేయుటయు సంజ్ఞలచేఁ బిలుచుటయు నేకాంతమాడుటయు మొదలైన పను లాతఁడు సేయుచుండఁగఁ జూచి నేను సహింపక యాతనితో నిట్లంటిని.

నంద—ఎటులు ?

రాక్ష—గీ. " రాజు లేనియపుడు రాజకాంతలతోడ
మంతనంబులాడ మనకుగూడ
దతఁడు విన్న హానియగు వినకున్నను
మనకు నీతిగాదు మంత్రిచంద్ర ! "

అని యంటిని.

నంద—అతఁ డేమనెను ?

రాక్ష—రాజ యెదుటనే మంతనము లాడవలె నని నీయభిప్రాయమా ?
నాకు బుద్ధులఁ గఱప నీ వెవఁడవు ?

గీ. శ్రీయుతుండు దరిద్రిత శ్రేష్ఠ మనును ;
బూరితోదరుఁ డుపవాసమును నుతించు ;
భార్యకును దాసుఁ డగువాఁడు వట్టి కబల
తోలుబొమ్మంచు మెట్టనీతులను జెప్పు.

అనిమొకసక్కెముగఁ బలికెను.

నంద—అప్పుడు నీ వేమంటివి ?

రాక్ష—అటులైన నీసంగతి, రాజుగారితోఁ దెలియఁ జేయవలసియున్నది, యని పలికితిని. అందుపై నాతఁ డేమనె ననఁగ రాజునకు లేని మత్సరము నీ కేల ? అతనియంగీకారము చేతనే జరుగుచున్న దని చెప్పెను. కాఁబోలుననిన—

నంద—నే నందునకంగీకరించితిననియే చెప్పెనా? ఆహాహా! బ్రాహ్మణ

చండాలుఁడు ! నేనే తార్చితినని కూడఁ జెప్పినాఁడా?

సునం—దానిపేరే యది.

రాక్ష—ఎంతమాటాడుటకైన భయముకాని, లక్ష్యముకాని లేనివాఁ
డేమియూడ కుండును? మాశత్రుత్వమున కాదికారణ మిది.
తరువాత మఱియొకప్రబలకారణముచే వృద్ధినొందెను.

నంద—ఇంతకంటెఁ బ్రబలతర మైనది యుండునా ?

రాక్ష—చంద్రగుప్తునకు సింహాసనమునఁ బట్టాభిషేకమును జేయ
దలఁచి యున్నాఁడు !

నంద—(నవ్వుచు) ఆహా ! ఈబ్రాహ్మణునికి మతి పోయెనా యేమి ;
నేను జీవించియుండఁగనా ? నాయనంతరమందా ?

రాక్ష—మిమ్ము వధించియైన నాతనికి—

నంద—(నవ్వుచు) ఆహా ! రాజవధనుగూడ సంకల్పించుకొనెనా ?

సునం—రాజేంద్రా! మీరేమో నవ్వుచు నతని సంకల్ప మలక్ష్యముగ
భావించుచున్నారు. ఆతఁడుతలఁచుకొనినంత చేయువాఁడేమో!

నంద—సరే యతనిని దూరదేశమునకు వెడలఁగొట్టింతును. కాని మురయొక్క నేర మిప్పటికైన స్థిరపడినట్లేకద! భోజనమైన వెంటనే వచ్చెద నని చెప్పి వసంతుఁ డింకను రాకున్నాఁ డేమో ?

సునం—ఇంతవఱకు భోజన మగుచునే యుండును.

నంద—వసంతుఁడు దుష్టుఁడని యతనిని దిట్టితివిగదా !

(తెర వెనుక) తిట్లు తిట్టుటయేకాక కొట్టుచున్నది. అయ్యయ్యో ! రా. బానిసకూఁతురా ! రా.

సునం—(సంభ్రమముతో) ఏమది ? ఏమది ?

నంద—అది వసంతునిరవమువలె నున్నది.

సునం—అయ్యయ్యో ! వీని కేమి చేటుకాలమో ! మల్లికనుఁ గొప్పఁ

బట్టుకొని బలవంతముగ సభ కీడ్చుకొని వచ్చుచున్నాఁడు.

నంద——రాక్షసా ! ఎందునకైయుండును ?

రాక్ష——అతఁడు భోజనప్రియుఁ డని తిట్టినదేమో !

[పూర్వోక్తప్రకారముగ మల్లిక వసంతుఁడు ప్రవేశించుచున్నారు]

వసం--మహాప్రభూ ! మహాప్రభూ ! ఇది చేసిన నేరమునుగుఱించి తరువాత నాలోచింతురుగాని యిది నన్ను దారిలో గాడిద వలెఁదన్ని, కుక్కవలెఁబీకి, పిల్లివలె అక్కి, నాదేహమంతయు రక్తమయముఁ జేసిన యీనేరమును గుఱించి మీరిప్పుడే యాలోచింపవలెను.

రాక్ష--(అపవారించి) దాసీసంశ్లేషమువలన దంతక్షత నఖక్షతము లాచారమేకాని నీయదృష్టమువలన నీకుఁ దన్నులుగూడ నధికముగ సందర్భమైనవి.

సునం--(కోపముతో) వసంతా ! దాని నేరమేదియో యాలోచింపవచ్చును గాని, నీవీయాఁడుదాని నేల దాఁకితివి? మీఁదుమిక్కిలి యీ తెలివితక్కువదాసిని గొప్పఁబట్టుకొని, సభకు నిశ్శంకముగ నీడ్చుకొని వచ్చెదవా ? ఇందులకు నీవేమి చెప్పెదవో? వాహా ! ముందుగ వీనిని విచారింపవలయును. ఇంకనుదానిని వదలవేమి ? ఆ ! ఆ! భయభక్తులు లేని ప్రవర్తనమైపోయెను. రాజునకు వేమఱచెలికాఁడనని కన్నులు--

మల్లి--అమ్మా! అమ్మా! చీమ-చీమ-బెల్లము--

నంద--అది యేమి ? అట్లు మాటలాడుచున్నది ?

మల్లి--అమ్మా! నేను బెల్లముననియుఁ దాను చీమ ననియు వసంతుఁడు నాయెడమచేతిని-కాదు కుడిచేతి నని జ్ఞాపకము-గట్టిగఁ బట్టుకొని, అమ్మా ! చెప్పుట మఱచితిని. ఈనడుమనే

గాజులు తొడిగించుకొంటిని. ఆమహారాజు చచ్చి స్వర్గమున
నున్నాఁడు. ఆయన యిచ్చినగాజులు కట్లపాములవలె నెంతో
శృంగారముగా నుంటవి. మ్మా !

వసం--శెట్టిపోతుయొక్క డెబ్బవలె నీదెబ్బ యెంతో కరుణరసప్రధాన
ముగనుంటవహహా ! (కొట్టుచున్నాఁడు)

నంద--అది యట్టులు కాలులు ప్రేలుచున్నదేమి ?

సువం--తెలివితక్కువదానినకూఁతు రని చెప్పలేదా ?

రాక్ష--దానిపై విదూషకునివలన మోపఁబడిన నేర మేదో పరిశీ
లింపకుండ నవసర మగుకాలక్షేప మేల ?

నంద--సీ. ఎగచి తెగ ప్రేయఁ దగు నపకృతులు నాకుఁ
జేసినట్టిదుష్టుల నేమి చేసినాఁడ ?
వీఁక నిది వసంతునెడ నాచరించినట్టి
తప్పరసి శిక్షణముఁ జేయఁ దప్పు దొక్క ?

వసం--మహాప్రభూ ! ఈదాసి యెవతెయో యెఱుగుదురా ?

సువం--మురయొక్క దాసియని యెఱుఁగరా ?

నంద--ఎఱుఁగ కేమి ? నీపే రేమి?

మల్లి--పుట్టినకొన్నాళ్లవఱకు పేరే లేదు. తరువాత మాముసలమ్మ--
ఆహా ! చల్లనివేళ జ్ఞాపకమువచ్చినది. ఎన్నిరోగములతోఁ
దీసికొన్నను నూతేండ్లవరకు--

రాక్ష--(ఉస్సురనుచు) ఛీ ! ఛీ ! తెలివితక్కువదానా ! నిన్నడిగిన
ప్రశ్నమునకు సరియైన యుత్తరమును జెప్పుము.

వసం--నీపేరు మల్లికకాదా ? చెప్పవేమి ?

మల్లి--నేను పెద్దదాననైనతరువాత నాపంతులుగారు పెట్టిన పేరు
మల్లిక. జవ్వనువరుసవచ్చుడము కప్పుకొని యానీటుకాఁడు
వీథిని రాఁగా--

నంద—వసంతా! దాని నోరునొక్కుము.

వసం—(కొట్టుచు) సరియైన సమాధానము చెప్పుము.

నంద—మల్లికా! నిన్నరాత్రి నీవు మాద్వితీయమంత్రి యింటికిఁ బోయితివా ?

మల్లి—చాణక్యుఁడుబాబుగారియింటి కేనా ? మేనల్లుఁడు విస్తళ్లుకుట్టు చుండఁగా—

నంద—చాణక్యుఁడు నీకు బాబుగారగుదురా! నీతల్లినిఁ బాఁడుంచు కొనెనా ?

మల్లి—మాముత్తవతల్లిని జాణక్యుఁడుబాబుగారి తండ్రియుంచుకొ నెను. మొదటినుండియు సంస్థానమంత్రులతో సంబంధముకన్న కోవమాది. ఆమె కాతఁడిచ్చిన తీగయే యిది. ఇప్పుడు చాణ క్యుఁడు పెద్దపెద్ద చూపులచేత మాపేరు తలపెట్టెడు.

వసం—పెద్దపెద్ద చూపు లనఁగ మీకు విశద మైనదా ?

నంద—(ఉస్సురనుచు) తెలియ కేమి ? రాక్షసా! వింటివా ?

రాక్ష—వసంతా! అది యిప్పుడు చేసిన నేరమేమి ?

వసం—దొంగతనము—

రాక్ష—ఏమి! ఏమి! యిదివరకు చెప్పక యూరకుంటి వేమి ?

వసం—చెప్పనిచ్చినవా రెవరు ?

నంద—మొదట వ్యభిచారిణి తరువాతఁ దార్పుడుకత్తె. ఇఁక దానికి దొంగతన మాశ్చర్య మేమి ?

గీ. నిర్ధనత కసత్యమువలె, నిపుణగాన
మునకుఁ గచ్ఛపదలుతనమువలె, సంప
దకు మహాశలాగున, అంకుతనమునకుఁ ద
ఱచుగ దొంగతనంబు, వఱలును గాదె ?

వసం—అంతఃపురములోని దొంగతనము ప్రబలమైన నేరము.

నంద—మురాచాణక్యుల సంబంధముకూడను నంతఃపురములోని దొంగతనమేకద ! మల్లికా ! నీ వంతఃపురములో నేమి హరించితివి ?

వసం—ఏమితస్కరించినదో పైటచెఱఁగును బరీక్షించినఁ దెలియును ఇదిగో మూట.

మల్లి--ఆవస్తువు నీవంటకుము. అది మాదేవిగారిది.

రాక్ష--మీ దేవిగారి వస్తు వెక్కడనుండి తీసికొని వెళ్ళుచున్నావు ?

సునం--ఆవస్తువును నిన్ను నీదేవి తెమ్మనినదా ?

మల్లి--చెప్పుటకుముందు మఱియొక సంగతినిఁ జెప్పినది. అప్పుడు నాకుఁ బూసలలోని త్రాడు తెగుటచేత--

వసం--ఇప్పుడుకూడ నది సిద్ధముగానే యున్నది.

సునం--ఆవస్తువు నిన్ను మురతెమ్మని చెప్పినదా ?

రాక్ష--అమ్మా ! ఉండుము. మల్లికా ! మఱియొకసంగతిఁ జెప్పిన దని చెప్పితి వదియేమి ?

మల్లి—చాణక్యుని యింటికిఁబోయి కొన్నికొన్ని రహస్యముల నడిగిరమ్మని చెప్పినది. నేను బోవుచుండగఁ బిల్లియెదురుగ వచ్చుటచేత--

నంద--ఆరహస్యము లేవియో చెప్పెదవా లేదా ?

మల్లి--చెప్పవీలులేదు. చెప్పవద్దని దేవి నాతోఁ జెప్పినది. పూర్వమందుఁగూడనిట్టి--

రాక్ష--వానిస్వభావమైన చెప్పెదవా ? లేదా ?

మల్లి--ముందుజరుగఁబోవునట్టి సంగతులు.

సునం--(అపవారించి) భట్టనాథుఁడు చాణక్యునింటిలోనుండెనా ?

రాక్ష--(అపవారించి) అవును. ఇది భట్టనాథునివలనఁ దనభవిష్యద్గ్రంథమును దెలిసికొనఁ బోయెను.

నంద--తలనొప్పియెత్తుచున్నది. మల్లికా! నీచెంగున నేమి ముడిచితివో యిటఁ బెట్టుము.

మల్లి--అది యెవ్వరికైనఁ జూపించిన దేవి నాతలఁ బగులఁగొట్టును. అది యేదో యెవరికిని జూపవలదు. ఎవరితోడను జెప్పవలదని దేవి నాతో నూఱుమాఱులు చెప్పి పంచినది.

రాక్ష——అది చాణక్యుఁడు నీచేతి కిచ్చినాఁడా?

మల్లి——ఆసంగతి నన్నడుగవలదు. నేను జెప్పఁజాలను. చెప్పఁగూడదు.

నంద——వసంతా! దానిని నెత్తివాయఁగొట్టి యావస్తువును దీసికొనుము.

వసం——(బలవంతముగఁ దీసి రాజునకిచ్చుచున్నాఁడు)

మల్లి——(ఏడ్చుచు) నేనింటికిఁ బోయి యీసంగతి మాయమ్మగారితోఁ జెప్పెదను. (పోవయత్నించుచున్నది)

రాక్ష——(అపవారించి) వసంతా! దానిని బోనీయకుము. అది పోయిన యెడల నీవృత్తాంతము వెల్లడియగును. చాణక్యున కేమాత్రము దెలిసిన నింతతంత్రము నాతఁడు విఘాతము చేయఁగలఁడు. అతఁడిక్కడికి వచ్చువఱకు నాతని కీసంగతిఁ దెలియనీఁగూడదు.

వసం——మల్లికా! నీవు పోఁగూడదు. (ఆపుచున్నాఁడు.) (మల్లిక యేడ్చుచున్నది.)

రాక్ష——(తనలో) ఆయుత్తరము నేను సృష్టించునది. చాణక్యుని పెట్టెను నూతుతాళముసఁ దీసి యాతపము ద్రికను దానిక్రింద వ్రాలునకుఁ బ్రతిగాథిగ వేసితిని.

నంద—(ఉత్తరమును జూచుచున్నాఁడు.)

సునం—వసంతా! ఎంతగట్టివాఁడవు. భూర్జపత్రశకలమును దెచ్చి నందునకు దొంగతనముఁ జేసినదని యెంతయల్లరిఁ జేసితివి!

నంద—ఆహాహా!

గీ. మురకుఁ జాణక్యుఁ పద్ధతి మరగి నంద
జనవరేణ్యుని ద్రోచిరా జనియె సన్న
వార్త జగతిపై వెల్లడిపఱచునట్టి
స్థిరశిలాశాసనం బిది దీనిఁగనుము.

(మంత్రి కిచ్చుచున్నాఁడు.)

వసం—(తనలో) బౌద్ధమతప్రకారము జగతి యబద్ధము. రాక్షస మత ప్రకారమీవార్తయబద్ధము. ఇతనిరోదనముమాత్రముసత్యము.

సునం—ప్రాణనాథా! అందుఁ గ్రొత్తసంగతు లేమైనఁ గలవా?

నంద—కొన్ని క్రొత్తవి యున్నవి. ప్రాతయంశములన్నియు స్థిరపడినవి.

రాక్ష—మహాప్రభూ! యీపత్రమును జదువుమని సెలవా?

వసం—అయ్యో! మీకు జో డవసరమైనయెడల—

నంద—అక్కఱలేదు. అందులోఁ బ్రశస్తమైన జోడున్నది.

సునం—మురాచాణక్యులా? రాక్షసా! చదువు. విందము.

(రాక్షసుఁడు చదువుచున్నాఁడు) ప్రాణప్రియయగు మురకు—

నంద—గీ. నీకుఁ బ్రాణప్రియయె యాను, నాకుఁ బ్రాణ
పీడ, నీకు సుధయె, నాకు విసపుఁదీఁగె,
కుసుమమాల నీకగు, నాకుఁగోడెత్రాఁచు,
రాగలత నీకుఁ, మెడ కురిత్రాడు నాకు.

వసం—ప్రాణప్రియయమైనమురయిప్పుడు మీకుఁ బ్రాణాప్రియ యైనది. వి శేష భేదము లేదు.

సునం—వసంతా! సమయ మెఱుఁగకుండ మాటలాడెదవేల? రాక్షసా! చదువుము.

రాక్ష—(చదువును) నీ కులపతియైనచాణక్యుఁ డాశీర్వచనపూర్వకముగ వ్రాసినది.

నంద—ఆహా! మురకులపతియయ్యెనా?

గీ. తనను బ్రాహ్మణుం డని పిల్చుకొనుట సిగ్గు;
తను సచివవరుఁడని పిల్చుకొనుట లజ్జ;
మురకులపతియనెడు పేరఁబరగఁదనకు
నిహపరోత్తారకం బని యెంచినాఁడు.

వసం--మురకులపతియని బిరుదువహించుట తన గౌరవార్థముకాదు. మురనుంచుకొన్న మీ కగౌరవమునకు.

రాక్ష--మహాప్రభూ!

గీ. మదనసమరూపుఁడవు, రాజమౌళి, వసను
భాగ్యశాలి వనుచు నెన్నఁబడిననిన్ను,
మోసపుచ్చి, నీచునిఁ బొందుమురకుఁ గన్ను
లేదొ, మనసుకుదురు లేదొ లేదొ సిగ్గు.

సునం--భయము లేదు.

వసం--రాక్షసా! నీవు బుద్ధిమంతుఁడవే కాని యీయంశమునందుఁ బొరఁబాటు నొందితివి. స్త్రీలవలపున కొకకారణ మగపడదు. పురుషునిరూపరాజ్యధనాదు లందులకుఁ గారణములు గావు. అది యకారణముగఁగూడ నుద్భవించును.

సీ. ఆఁడువైఖరిఁ జూచి యాసించు నొక్కతె
కోరమీసముఁజూచి కులుకు నొకతె
నడకలీవినిజూచి తడఁబడు నొక్కతె
మందహాసముఁజూచి మరగు నొకతె

కేరడంబులఁ జూచి కిచ కిచ మనునొర్తు
బొట్టువైఖరిఁ జూచి మురియునొక్కతె
సిగపువ్వులను జూచి యిగిలించు నొక్కతె
చూచువైఖరిఁ జూచి సోలునొక్కతె
తే. గీ. నరుని యైశ్వర్యమునకు, నున్మత్తు నవ్వ
నకును, గాంతల మోహంబునకు నెవండు
కారణముఁ జెప్పనేర్చు నెవ్వారికైనఁ
దెలియ దని నేను దృఢముగాఁ దెలుపఁగలను.

నంద--రాక్షసా! తరువాతఁ జదువుము.

రాక్ష--మహాప్రభూ! క్షమింప వేఁడుచున్నాను.

నంద--చదువుము. నీవు వ్రాసినట్లే భయపడుచుంటివేమి?

వసం--వ్రాసినవానికి భయమెక్కడిది? (అపవారించి) రాక్షసా! నందుఁ డటు లనుచుండెనేల?

రాక్ష—(అపవారించి) నిజము చెప్పుటకుద్దేశింపఁబడిన జిహ్వా ప్రమాదముచేత నొక్కసారియైన నిజము పలుకఁగూడదా?

(చదువుచున్నాఁడు)

గీ. అనుభవింపలేఁడు, త్యజియింపగను జాలఁ
డితరుఁడనుభవింప నేడ్చుచుండు,
నెంతపాపకర్మ మీ రాజభూతంబు
విడుచుదారి గానఁబడక యుండె.

వసం—హరిహరీ! హరిహరీ! ఏమి యీనోటి క్రొవ్వుతనము!

నంద—ఆహా చాణక్యుఁడా! క్రిందను మీఁదుఁ దెలియక యుంటివా? నేను నీకంటికి రాజభూతము నైతినా?

సీ. దానిని జూడ నుత్సాహమొందిన నీదు
కన్నులు కొఱవిచేఁ గాల్పలేను;

దానితో మాటాడఁ దవిలిననీనాల్కఁ
గోడవలిచేతను గోయలేదు;
దానియింటికి నీవు పోరినందున నీదు
పాదముల్గదచోత మోఁదలేదు;
దానికౌఁగిలిచేత ధన్యుఁడవౌనీదు
కరములు కత్తిచే నఱుకలేదిఁ

తే. గీ. కేమి చేసితి నని యిట్టు లేడ్చుచుంటి
వెంతొ ధన మిచ్చి, మంత్రిత్వ మిచ్చి, సతిని
గూడ నిచ్చి, నోటినిమూసికొనిన నైన
చెనఁటి నీ చేతఁ దిట్లు తప్పినవి కావె!

వసం—(అపవారించి) నూతనబౌద్ధమతముచే వచ్చిన నపుంసకత్వ
మిదిఁ. తీవ్ర మగుకోపమే రాదేమి? వారిని జంపునని తోఁచదు.

రాక్ష—(అపవారించి)నిశ్చయమే.

వసం—(అపవారించి) ఇది వృథాప్రయాసమేనా?

రాక్ష—(అపవారించి) ఇంకఁ గొంచ మాశ యన్నది. తరువాత నీకే
తెలియు. (ప్రకాశముగా) తరువాతఁ జదువనా?

నంద—సరే.

రాక్ష—(చదువుచున్నాఁడు)

గీ. “నిన్నరాతిరి మల్లిచే నీకుఁ బంపి
నట్టి వార్త విదూషకుఁ డట్టె విని యెం
దుచ్చు డగువాఁడు భూనాథుతోఁడఁ జెప్ప
కుండునే యింక మనమిట నుండరాదు”.

వసం—రాజేంద్రా! వింటివా? నేను మీ కీసంగతిఁ జెప్పినందునకుఁ
దుచ్ఛుం డనునక్షతలు నాకుఁబడినవి.

రాక్ష—(చదువుచున్నాఁడు.)

గీ. ఉదయమున రాజసభ కేగి యుర్వీపతిని
గాంచి రామేశ్వరముపోవ నెంచినాఁడు;
వత్సరము నాకు సెల వీయవలె నఁటన్న
నతఁ డనిష్టతఁ దనతల నట్టె యూఁచె.

వసం—(అపవారించి) రాక్షసా! నీవు నాకీయుత్తర ముదయమున నిచ్చి వెళ్ళినపిమ్మట రాజువచ్చి, చాణక్యుఁడు రామేశ్వరయాత్రకిప్పుడే సెలవడిగి వెళ్ళినాఁడని చెప్పెను. నీవు నాకీయుత్తర మిచ్చుటకు ముందే యాతని కట్టి యాత్రాభిప్రాయ మున్నదని యెటుల కనిపెట్టి వ్రాసితివి?

రాక్ష—(అపవారించి) నే నీయుత్తరమును వ్రాయుచుండగనె చాణక్యుఁడు రాజుతో సెలవును గుఱించి పట్టుదలగ మాటలాడుట గోడచాటునుండి వింటిని. వెంటనే యాసంగతినిగూడ నిందుదాహరించితిని (ప్రకాశముగఁ జదువుచున్నాఁడు)

గీ. సకియ! హిమగిరిప్రాంతదేశమున కేను
ముందుగాఁ బోదు, నొకమాసము గడచిన పి
దప మనసుతునితో నాదుదరిని జేర
వలెను నీవు, నే నినుఁ బాయఁగలన? లలన!

నంద—హిమాలయప్రాంతమున కేగుట యతిశైత్యావశ్యకగాఢపరిరంభ సౌఖ్యానుభవమునకా?

వసం—ఇక్కడికి రామేశ్వరయాత్ర నామమాత్రమేనా? రాక్షసా! ఈయుత్తరమును బద్యములతో వ్రాసెనుగదా! చాణక్యునికిఁ గవితాశక్తి యున్నదా!

నంద—కాంతానురాగము కవిత్వప్రోత్సాహకముగదా!

వసం—అన్నియు గీతములే చెప్పినేమి? ఇతరవృత్తలక్షణము లెఱుఁగ
నట్లున్నది? ఇట్టికవిత్వము నేనుమాత్రము చెప్పలేనా?

నంద—వసంతా! నోరుమూసికొని యూరకుండుము. రాక్షసా!
తరువాతఁ జదువుము.

రాక్ష—(అపహారించి) వసంతా! నీ వడిగిన మతిమాలిన ప్రశ్నము
నకు రాజుగారు దివ్యమైన సమాధానము చెప్పినారు సుమా!

(చదువుచున్నాఁడు.)

గీ. చంద్రగుప్తుని మగధరాజ్యంబునందుఁ,
బట్టమును గట్టనెంచితి, నెట్టులైన;

నంద—ఆగు. ఆగు. ఎట్టులైన ననఁనేమి?

వసం—నానాలుక నైనఁగోయించుకొందునుగాని యమాంగళ్యములఁ
నేనుఁ బలుకఁగలనా?

నంద—నన్నుఁ జంపి నావంశనాశనమును జేసియైన నని యతని
యభిప్రాయము.

వసం—హరి హరీ!

నంద—తరువాత చదువుము.

రాక్ష—(చదువుచున్నాఁడు)
మహితమూర్ధాభిషిక్తుని మాత వగుచు
నీకుఁ బెనిమిటి నగుటయే నాకు ఘనత.

నంద—ఛీ! ఛీ! నిన్నుఁ జిత్రవధ సేసినను బాపములేదురా!

సునం—నాథా! ఈమాటలు వినినప్పటినుండియు నాకు గుండెలు
తల్లడిల్లుచున్నవి. వారకాంత లెన్నఁటికైనఁ బతివ్రతలగుదురా?
మంత్రులందఱును రాజవిశ్వాసవంతులై యుందురా? అందు
లకు విచారింపవలసినపని లేదు. కాని, సర్వసమిద్ధలక్షణాధురం

ధరులైన తొమ్మండ్రుకొడుకులు నీకుండఁగ దాసీపుత్రుఁ డగు చంద్రగుప్తుఁడు పట్టాభిషిక్తుఁడగుట యసందర్భము. అసహజము. అట్టియుపద్రవమును నివారించుట కెంతయైనఁ జేయఁ దగును. నిరంకుశప్రతిజ్ఞుఁ డగు చాణక్యుఁడు—

నంద—దేవీ! ఏలతొందరపడెదవు? చాణక్యునకుఁ దగుశిక్షఁ జేయుంతును. రాక్షసా! ఇఁక నాయుత్తర మటుంచి మురాచాణక్యులను బిలిపింపుము.

రాక్ష—మహాప్రభూ! సంపూర్తి కావచ్చినది. (చదువుచున్నాఁడు.)

గీ. "విక్రయింప వచ్చువెలతోడ గ్రహశాంతిఁ
జేసికొమ్మటంచుఁ జిత్రరత్న
ఖచితము లగునీదుగాజులు పంపితి
వందుకొంటి, ముదముఁ జెందియుంటి.

గ్రహింపవలెను. చాణక్యుఁడు."

నంద—ఆహా! దీనిసాహసము! నిన్న నీసరికి నింకను చేరమాఁడుచున్నయమూల్యమణిసహితము లగుగాజు లప్పుడే యాతని కిచ్చినదా? విక్రయించుకొనివచ్చినసొమ్ముచే గోచారరీతిని దన కానుకూల్యరహితములుగ నున్నగ్రహములకు శాంతులు చేయించు కొమ్మనెనా! హా! దీని కండకావరము.

సునం—ఏమి! నిన్నను కొనినవేనా? నాకుఁ గనఁబఱచినమొదల నేను గొనిపెట్టు మందునేమో యని నాకుఁ జూపకుండదానికిఁ గొనియిచ్చితిరి. దాని కిచ్చినందులకుఁ జింతలేదు. కాని యది యిట్లు చేయుట వింతగనున్నది.

వసం—ఆ. పేరికొలఁకు మగఁడు విస్తారధనయుతుఁ
డిచ్చుధనము నంత నెవఁడో యుబ్బుఁ

ద్రోహినతముగ్ధముగని కర్పించి వెలసతి
గ్రుడ్లు మిడుకరించుకొనునుగాదె ?

నంద—రాక్షసా! ఇంకను జాణక్యునకును మురకును వార్త పంపవేమి?

రాక్ష—మహాప్రభూ ! క్షమింపవలెను.

నంద—ఇంకను జెప్పవలసిన దేమున్నది ?

రాక్ష—నే నొకసంగతి మనవిఁ జేసికొందును, క్షమింపవలెను.

నం—క్షమించితిని.

రాక్ష—చాణక్యుఁడు పరమద్రోహి యని స్పష్టపడినదికదా ! ఇఁక వానికేశిక్ష విధింతురో స్థిరపఱచినతరువాత నాతనిని బిలిపించెదను. శిక్షయే విధించుట కిష్టము లేనియెడల వారినిటకు రప్పింపకుంటయే శ్రేష్ఠము. మఱింత లోకువ యగును.

గీ. ద్రోహి యనుచు నెఱిఁగి తుద శిక్షఁ జేయని
రాజదృష్టిబొమ్మ, ప్రజలు వాని
వెక్కిరించి కీడు వేఁ జేయుదురు దాని
కాకులెక్కి తన్ని పీఁకునటులె.

నంద—ఆ ! ఆ ! అతనిని శిక్షింపక యుపేక్షించువాఁ డెవఁడు? దూరదూరమునకుఁ బంపుదును. మరణశిక్ష నే విధింపవలసినది కాని.

రాక్ష—రాజేంద్ర !

గీ. ద్రోహి యగు ప్రతిభావంతు ద్రోహ మాపఁ
గంటికడనె యుంపఁగవలెఁ గాక స్వేచ్ఛ
నిడిన నందఱకును హాని నడిగఁ జేయు
బోనునుండి విడువఁబడుపులిని బోలి.

నంద—అటులైన నీ వేమందువు ?

రాక్ష—ఏమనుట కే మున్నది ? అతనిఁ జంపుటకపథపోనని. ఆతని

నిక్కడనే యుంచుట మీకిష్టము లేదు. అతనిని మఱియొక దూరదేశమునకుఁ బంపి యక్కడ కారాగృహబద్ధుని జేయించినను మన కేతీరునసైన మహాధీశాలియైన యాతనిచే సంఘ మరణము తప్పదు. ఏమిచేయఁదగునో మీరే సెలవీయవలెను.

వసం—ఇతనిని నపుంసకునిఁ జేసిన సర్వోత్తమమని నాయభిప్రాయము.

సునం—నిన్ను మూగవానిగఁ జేయుట సర్వోత్కృష్టము.

రాక్ష—పశ్చిమపాంచాలదేశాధిపతి యగుయాదవసేనుఁడు నీకత్యంత ప్రియుఁడు విధేయుఁడే కదా!

నంద—సందేహమేమి? ఆతఁడు నాయాజ్ఞను శిరమునధరించువాఁడు; సత్యవాది.

రాక్ష—ఆరాజున కొకయుత్తరము వ్రాసి చాణక్యు నతనియొద్దకుఁబంపవలెను.

నంద—లేఖ యేమని వ్రాయవలసినది ?

రాక్ష—“ నాయెడల భక్తి విశ్వాసములు గలవాఁడ వగునీవు నావిరోధి యగుచాణక్యుని శిరచ్ఛేదము చేయింపవలెను ” అని వ్రాయవలెను.

నంద—ఆయుత్తరమును నేను వ్రాయుట నాకిష్టముకాదు.

రాక్ష—లేసి యెడల మీసెల వైనదని నేను వ్రాయుదును. అందున కంగీకరింపవలెను.

సునం—ప్రాణనాథా! ఎంతమాత్రమును సందేహింపవలదు.

నంద—మురాచాణక్యులను వినినతరువాతఁ జెప్పెదను.

వసం—దీపమాఱిపోయిన దీపస్తంభమువలె మల్లిక ముఖకాంతిశూన్యయై యిక్కడనే యున్నది.

నంద—మల్లికా! నీవుపోయి మురను దీసికొనిరమ్ము—సేవకా!

(నేపథ్యమందు) అయ్యా!

నంద—నీవుపోయి చాణక్యునిఁ దీసికొనిరమ్ము.

(నేపథ్యమందు) చిత్తము!

సేవ—(ప్రవేశించి) మహాప్రభూ! చాణక్యుఁ డింటియొద్ద లేఁడు.

నంద-ఛీ! ఇంటియొద్ద లేఁడని తిరిగివచ్చితివా? వసంతా! వానినిదన్నుము.

వసం—(కొట్టుచున్నాఁడు.)

మల్లి—(ప్రవేశించి) అయ్యా! మురకొంచెముసేపు తాళివచ్చెదనని చెప్పినది.

నంద-వసంతా! దీనిని గొప్పుపట్టుకొని యిటు తీసుకొనిరమ్ము.

వసం—(రాజునొద్ద కీడ్చుకొనివచ్చును.)

రాక్ష—చాణక్యుఁ డింటియొద్ద లేఁ డనుటవలనను మురయిప్పుడు రావని చెప్పుటవలనను జాణక్యుఁడు మురయింటియొద్దనున్నట్లు నాకుఁ దోఁచుచున్నది. ఈమల్లికను మీరు బెదరించినయెడల యథార్థము తెలియఁగలదు.

నంద—ఆ! ఆ! పట్టపగలే యంతఃపురమును దూరినాఁడా? మల్లికా! చాణక్యుఁడు మురయొద్దనుండెనా లేదా? యథార్థమును జెప్పుము; లేనియెడల నీతలఁ బగులఁగొట్టెదను.

మల్లి—నేను వెళ్లుసరికిఁ గుక్క గొలుసు విప్పుకొని కుడితిగోలెములో-

నంద- (నోటిపైఁగొట్టి) నోటికివచ్చినట్లు ప్రేలకు. అడిగినదానికి సమాధానమును జెప్పుము.

మల్లి—గోపీచందనముతో ముక్కుమీదనుండి ముఖముమీఁది కట్లకట్టవలె--

నంద--ఛీ! ఛీ! ప్రేలరి! (కొట్టుచున్నాఁడు.)

రాక్ష--రాజేంద్ర! కొట్టవలదు. అది యథార్థమే చెప్పుచున్నది. మల్లికా! చెప్పు.

మల్లి--పొడుగుగా రెండుపాయలుగా బొట్టు పెట్టుకొని చెవులకుఁ బెద్ద పోఁగులుపెట్టుకొని కూర్చున్న బ్రాహ్మణయ్యతో మాటలాడుచుఁ జాణక్యుఁడు బాబుగా రేదో భుజపత్రమును జూచుచున్నాఁడు.

శాక్య--చంద్రగుప్తునికిఁ బట్టాభిషేకయోగ మున్నదని మోఘ్రజోస్యుని చేత మురకుఁ జెప్పించుచున్నట్లున్నది.

నంద--అప్పుడు మురయేమి చేయుచున్నది?

మల్లి--మంచమువకు వల్లులుపట్టినవని--

నంద--ఛీ! ఛీ! నోరుమూయుము. ముర వానియొద్ద నున్నదో లేదో చెప్పుము.

మల్లి--మిక్కిలి దగ్గరగ లేదు. కొంచెముదూరముగ నిలువఁబడి తమల పాకులచిలుకలు చుట్టుచు సూర్యమువకు వడితగ్గినదని--

నంద--(మల్లికనువిడిచి) పతిభక్తిఁ గనఁబఱచుటకై నిలువఁబడి యుండెనుగాఁబోలు!

వసం--తమలపాకులు తనకొఱకే చుట్టుకొనుచుండెనని తోఁచుచున్నది.

నంద--తనకేమైనయెడలఁ జుట్టుటకనేక పరిచారికలున్నారు. చాణక్యుని కొఱకేకావునఁ జాణక్య దాసియగుటచేను జుట్టుచున్నది. ఓరి సేవకా! ఓసీమల్లికా! మీరిద్దఱుము పరుగెత్తి వారిద్దఱిని దీసి కొనిరండు. రామునివయెడలజుట్టుమెలఁతవేసియీడ్చుకొనిరండు.

(మల్లికయు సేవకుఁడుఁ బోవుచున్నారు.)

నంద—ఆ. ద్విజులు మోసకాండ్రు; విగతబుద్ధుల మోస
పుచ్చుటకు ఖశాస్త్రమును రచించి,
తందువలన జనులు హానిఁ జెందుదురుగా
వలను దగులుపడ్డ పక్షులట్లు.

శాక్య--(తనలో) బౌద్ధమతాభిమాన మిట్టి బ్రాహ్మణనిందను జేయించు చున్నది.

వసం—అట్టి గ్రహశాస్త్ర మభ్యసించి యభాగ్యుల కధికరాజయో
గము లవలీలఁ జెప్పుచున్న భట్టనాథుఁడు శిష్యపాత్రుఁడు.

నంద—ఆసంగతియే నేనుగూడ నాలోచించు చున్నాను. రాక్షసా!
ఆజ్యోతిషికునిగూడఁ బిలిపింపుము.

రాక్ష—చిత్తము—సేవకా!

(నేపథ్యమందు) అయ్యా!

రాక్ష—మహారాజగారిద్వితీయభార్యాంతఃపురమునకుఁ బోయి—

నంద—మహారాజుగారి ద్వితీయభార్యకాదు. ద్వితీయమంత్రిభార్య
యని చెప్పవలెను.

రాక్ష—చిత్తము సేవకా! మురయింటికిఁ బోయి భట్టనాథుని తీసి
కొనిరమ్ము.

(నేపథ్యమందు) చిత్తము.

నంద—హా! చాణక్యుఁడా!

గీ. పడుచుతనమునఁ బిక్కటిల్లెడుమదేభ
గమనలగువెలచెలు లుండఁగా నలువది
యేండ్లతొరక్కసి కక్కుర్తి యేల నను న
గవులపాల్సేయ నీపట్టు కాఁయున్న.

హా! చాణక్యుఁడా! హా! చాణక్యుఁడా! (నేపథ్యమందు) మహా
ప్రభూ! వచ్చుచుంటిని.

వసం—రాజేంద్ర! మంత్రివచ్చుచున్నాఁడు. (తనలో)

గీ. దొంగయూబినిఁ బడుచున్న నున్న వలెను,
వలఁదగుల్కొనిమొసనూరఁబందివోలె,
నుచ్చునను బడుపెరకొండముద్రెచ్చువలెను,
వచ్చునాతఁడు నిటఁ జిక్కు పడుట కహహా!

[చాణక్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చాణ—జయము—జయము—మహారాజా !

నంద---అటు లనఁగూడదు. "జయము--జయము--మహారాజభూతమా !" అనవలెను.

వసం—(తనలో) ఇదివఱకుఁ బంచభూతము లనుకొంటిని. ఇంక వేదాంతశాస్త్రమందు షడ్భూతము లని దిద్దవలసి యున్నది.

చాణ--(తనలో) గీ. రాజవదనంబు కోపదీప్తను జెప్ప
మిగులువారలు మొగముల దిగులవైచి
యున్నవారిది, వీరు నామీఁదఁగొండె
ములను జెప్పినవైఖరిఁ దెలుపుచుండె.

కానిమ్ము.

నంద--చాణక్యా ! ఇప్పుడు నీవెక్కడినుండి వచ్చుచున్నావు ?

చాణ--మననురయింటనుండి--

నంద—" మననుర " యేమి ? మురయెడల నీవు నాతో భాగస్వామివైతివా ?

చాణ—(తనలో) నాకు మురతో సంబంధ మున్నదని రాక్షసుఁడు చెప్పిన ట్లున్నది. కానిమ్ము. (ప్రకాశముగా) తొందరపడక యాలోచింపుఁడు.

నంద--నీ కిప్పుడు మురతో మంతనము లేమి ?

చాణ—ఇదివఱ కిరువదిసంవత్సరముల నుండి యున్నమంతనము లే; ఇప్పుడు క్రొత్త యేమున్నది?

వసం--(అపవారించి) రాజేంద్ర! ఒప్పుకొనుచున్నాఁడు—చూచితిరా?

నంద--ఛీ! రాజద్రోహీ! సిగ్గుమాలినవాఁడా!

ఆ. ఇరువదేండ్లనుండి యిష్టవైఖరి మురననుభవించు చుంటి ననుచునంటి

రాజు లేఁ డటంచు యోజించితివొ నీవు
మృతియె లే దటంచు నెంచినావొ?

చాణ—ఆ. నీవు లేవటంచు నే ననుకొన నాకు
మృతియె లేదటంచు నెంచఁగాని,
నన్నుఁ దెలియ బుద్ధియున్నయదా నీకని
యెంచవలసివచ్చె నిప్పటికిని.

నంద—ఛీ! ద్విజరూపపశువా! ఏమియనుచున్నావు! మాకు బుద్ధి లేదనుచుంటివా? దొంగగడ్డిఁదిను నీ కున్నమాత్రపుబుద్ధికూడ మాకు లేదా? ఛీ! నోరుమూయుము.

ఆ. బ్రహ్మచారినంచు రజ్జులుగొట్టుచు
సందెవేళఁ గులట నొందుచుంట
జ్ఞానమయ్యె నేమి గాడిదా మానరా
యన్నుఁ దెలివిలేమియగును నాకు.

రాక్ష—మంత్రిశిఖామణీ! సోదరుఁడా!

గీ. ప్రజ్వలించునగ్నిని నేయి వడినయటులు
రాజుతీంద్రించె నీయుత్తరమున నింక
బాష్పధారలచే నైన వానికోప
మార్పఁదగు నేఁటిసాహసమతనితోడ?

చాణ—రాక్షసుఁడా! నీవుచేసినద్రోహమిది—నేనెఱుఁగుదును—శీఘ్రకాలములో ననుభవింతువుగాక!—బాష్పధారలు విడుచుట కంత చేఁతకానివాఁడనుగాను. నేను ద్రోహినిగానపు డెవని కోపము వానినే మండఁజేయును.

వసం-(అపవారించి)మహాప్రభూ! నాకేయీమాటలుసహించుటకుఁగష్టముగనున్నవి. ఇంక మీకెటులనున్నదోయని నేనేడ్చుచున్నాను.

చాణ--గీ. ఒక్కరాత్రి యబ్రాహ్మణుఁ డున్నయిల్లు
ద్విజుఁడు పొరఁడు, మంగలి దది, విటుఁడ వీ వె
పుష తెగులుబాని వే న్నెట్లు పుట్టుదునని
యెంచినాఁడ వీమాత్రమే యెఱుఁగవొక్కొ!.

నంద--అబ్బ! అబ్బ! ఏమి. శ్రీరంగనీతులు--బ్రాహ్మణనీతి పరోప దేశమునకే కాని స్వాచరణమునకుఁ గాదు.

ఆ. యాయజూకు లేమి యౌపనిషదు లేమి
బ్రహ్మచారు లేమి రాత్రిపడెడు
పఱికె నిష్ఠ నుంట లెను వాత లంజెల
కొంపలందు రోఁతకొలువు కాదె?

చాణ--కులక్షయకరమైన యీబ్రాహ్మణనింద మీకుఁ గూడదు.

నంద--ఛీ! చండాలుఁడా! ఛీ! వరఘాతుకుఁడా! నాకులక్షయము నీవే చేయఁదలఁచితివి కాదా!

ఆ. నాదుగొంతుకోసి, నాపుత్త్రినవకంబు
శమనుపురికిఁ బంపి, చంద్రగుప్త
బాలిశునికి నిటనె పట్టాభిషేకంబు
సేయ నెంచితౌర ఛీ! కృతఘ్న!

చాణ--(తనలో) నే నిదివఱకు నీ కీయాపత్తును సంకల్పించుకొనలేదు. కాని నిర్దోషుఁడనైన నన్నుఁ బరాభవించుటచేత నీవంశచ్ఛేదమును జేయుటకు నేను ప్రతిజ్ఞ చేసినాను.

(ప్రకాశముగ) నిదర్శనము లేనిమాటలతో నేమి ప్రయోజనము?

నంద--ఆ! నిదర్శనమే లేదా? ఇదిగో చూడు. ఇది యీచండాలుఁడే తుచ్ఛరాలికి వ్రాసినదో కన్నులు తెఱచికొని చూడుము. రాగికా సైన వ్యయము లేకుండ రేయుంబగళ్ళు ప్రక్కలోని కమరినదని

కులుకుచున్నావు. గ్రుడ్లప్పగించెదనుజూడు. వసంతా! మురయింక నేలరాలేదు?

వసం--గ్రామదేవతయాలయమునకు మేఁక తనంత తావచ్చునా?

నంద--చాణక్యా! వార్త నంపినను మురరాకయున్నది. నీవుపోయి దానిని బైటచెఱఁగుఁబట్టుకొని తీసికొనిరా.

చాణ--నేను మీకుమంత్రి నని యెఱుఁగరా?

నంద- షడ్డకుఁడవుకూడను. మురకుపపతివి. అబ్బబ్బా! యెంతఖ్యాతి గలపేరునొందితివి! నీకు ముందును వెనుకను బదునాల్గు జన్మములింకఁ దరించినవి. పో. పో.

చాణ——(పోఁబోవుచున్నాఁడు.)

నంద——ఛీ! ఛీ! రా! చూచెదవేమి? ఇంకనురావేమి? జుట్టుపట్టుకొని యీడ్చుకొనిరావలెనా?

(నేపథ్యమందు) వచ్చుచునేయున్నాను.

ఈమాత్రమాలస్యమునకేకొప్పుఁబట్టుకొనియీడ్చుకొని రావలెనా?

రాక్ష——మహాప్రభూ! మురవచ్చుచున్నది.

[మురప్రవేశించుచున్నది]

ముర—(తనలో) రాజుగారేమో కోపపూర్తులైయున్నారు. (అపవారించి) వసంతా! గాజులసంగతి ప్రభువువారికిఁదెలియఁజేయువలదని బతిమాలుకొనినను వినకపోతివిగదా! (ప్రకాశముగ) ప్రాణనాథా! నమస్కారము.

వసం—(బిగ్గరగ) ఆసంగతినేను రాజుగారితోఁ జెప్పలేదు; నీయొద్దనున్న తెలివితక్కువ—పరిచారికయింతకొంపతీసినది. మూడకుముగ్గురు బానిసలు దొరకుసుభిక్షపురోజులలోనంతఛాందసపుదానినుంచనేల? పశువులసంతకుఁ దీసికొనిపోయి దానిని విక్రయింపుము.

సునం—చెల్లెలా! ఇటురమ్ము (కౌఁగిలించుకొని) రాజున కేమో యీరో
జున వెఱ్ఱిపట్టిన ట్లున్నది.

ముర—ప్రాణనాథా! పొరఁబాటును క్షమింపవలెను.

నంద—ఇరువదేండ్లనుండి జరుగుచున్న నిరంకుశమైన ఱంకుతనముప్రమా
దమేమి?

ముర—ప్రాణనాథా! అటులనుచుంటి రేమి?

నంద—అదిగో నీ ప్రాణనాథుఁడు—ప్రాణప్రియుఁడు—నీ కులపతి. అతనికి
నమస్కరింపవేమి?

ముర—నా కతఁ డేల ప్రాణనాథుఁ డగుచు?

నంద—ఏలయా! ఏలనే?

గీ. రూపరహితుఁ డభాగ్యుఁడు పాపచిత్తుఁ
డజ్ఞుఁ డవమతి యగునన్ను నవలఁ ద్రోసి
మదనసముని భాగ్యయుతుని మహితశౌర్య
కలితు నవనీశు నాతనిఁ గలసి తహహా!

ముర—మహాప్రభూ! నీకంటె నాకు దైవము లేఁడని నమ్మియుంటిని. సమ
స్తము నాకు మీరే. త్రికరణశుద్ధిగ మిమ్ము నెన్నిసంవత్సరముల
నుండియో యాశ్రయించి పాదసేవఁ జేయుచుంటిని.

నంద—(మురనోరు మూసి) చాణక్యునివైపునకుఁ దిరుగుము. ఇప్పుడు
నాతోఁ జెప్పినమాటలాతనితోఁ జెప్పుము‘ప్రాణనాథా! మీకంటె
నాకు దైవము లేఁడు. త్రికరణశుద్ధిగ మిమ్ము నమ్మితిని. మీవలన
సంతానముగూడ గాంచితి” నని చెప్పవేమి చెప్పవేమి?
కులటా! పాంసులా! బ్రహ్మచారిప్రియా! (అని కొట్టుచున్నాఁడు.)

సునం—నాథా! ఏమిపని? ఆఁడుదానిని జేయిచేసికొందురా? చాలు
చాలు. ఒకవేళ దోషమున్నను జూచిచూడన ట్లుండవలెను.

సంసారులకు గతిలేదుగాని యిఁక సానులకా!

ముర—(ఏడ్చుచు) నీపాదములతోడు నేను నిర్దోషను.

సునం—(ప్రకాశముగ) చెల్లెలా! నే నెఱుఁగనా? నిన్ను గుఱించి రాజుతో నిదివఱ కెంతో పోరాడితిని. (తనలో) చంద్రగుప్త పట్టాభిషేకమహోత్సవ మీతీరునఁ బరిణమించుచున్నది.

నంద—చాణక్యా! ఉత్తరము చూచితివా? ఆముద్ర నీదేనా?

చాణ—(తనలో) భట్టనాథుఁడు చంద్రగుప్తునికి రాజయోగమున్నదని చెప్పుటవలనఁ గలిగినతంత్రమిది. (ప్రకాశముగ) ఈయుత్తర మే—చండాలుఁడో సృష్టించినాఁడు. రాక్షసా! నీకు గోపమక్కఱ లేదు. ఈతంత్ర మొకదుష్టగ్రహాప్రోత్సాహము చేఁ జేయఁబడెను. అమ్మా! నీ కులు కక్కఱలేదు; ఈవ్రాఁతనాదికాదు. నాము ద్రికను హరించికాని యట్టిది చేయించికాని దీనికీదుష్టుఁడే వేసి నాఁడు. ఒకరిచేత నేనిది వ్రాయించితి ననుట యసందర్భము. ఇట్టియుత్తరము స్వలిఖితమై యుండవలెను. నిన్నరాత్రి నేను మల్లికతో మాటలాడఁగ విదూషకుఁడు నన్నుఁజూచినసంగతి మురకుఁ దెలియఁజేయ నీయుత్తరము వ్రాయఁబడినట్లు కనఁ బడుచున్నది. నేను మల్లికతో మాటలాడుట యథార్థమైయుం డినయెడల నట్టివార్తను మల్లికచేతనే మురకుఁబంపియుందును. ఉత్తరమవసరములేదు. ఒకసంగతి యాలోచింపుము. ఉత్తర మెప్పుడువ్రాయుదుము? స్వయముగా వెళ్ళి మాటలాడుట కవకాశములేనపుడేకదా! ఈయుత్తరమును నేనేవ్రాసితినని నిశ్చయపఱుపుము. మురతో నేను వ్యభిచరించుచున్న సంగతి విదూషకుని వలనఁ దమకుఁ దెలియుటచేత నేను బగలుగాని రాత్రిగాని మురయింటికి వెళ్ళుట కవకాశ ముండదని యీ

యుత్తరముఁ వ్రాసినట్లు నిశ్చయపడుపుము. ఇప్పుడు నేను మురయింటినుండి వచ్చుచున్నాను. ఉత్తరము నేనే వ్రాసియుండిన మొదల దానియింటికిఁ బగలు నేను బోయియుందునా? అదిగాక నేను మీయొద్ద నుదయమున సెలవుఁదీసికొని వెళ్ళుసరికి జాము ప్రొద్దెక్కినది. అటుతరువాత నుత్తరముఁ వ్రాసి పంపితిననియుత్తరమువలననే స్పష్టమగుచున్నది. రెండుయామములకు మురయింటికిఁ బోఁదలఁచి పోయిన నేను జామున్నరయైనపిమ్మట నీయుత్తరము నేలపంపియుందును ? అసందర్భమనుట స్పష్టముగఁ దోఁచుటలేదా? కావున నేను మురయింటికిఁ బోయిన మాటయైన నసత్యము కావలెను. లేక యీయుత్తరమైన సృష్టికావలెను. ఆమెయింటనుండి వచ్చుచున్నట్లు నాకొఱకు వచ్చిన మీసేవకులే సాక్షులు. కావున నీ యుత్తరము కల్పితము.

నంద—నీమహాబుద్ధి నాసొనిని హరించుటయందు, నిట్టియంశములకువిపరీతార్థములను జెప్పుటయందు నుపయోగించినది. కాని, గాజుల మాట కెట్లుబొంకెదవు?

చాణ—ఉత్తరమసత్యమైనపుడు తదంశములన్నియు మిథ్యలే. గ్రహశాంతులకు నాయొద్ద ధనములేదనుకొంటిరా? మురతనగాజుల నిందుకొఱకు నా కీయవలసినపని యేమున్నది?

నంద—ముద్దులమగఁడవుకాదా ? మమకారముచేత వలపుబులుపుచేత నిచ్చినది. గోచారదుష్టగ్రహశాంతి నీవుసేయ నెంచ వ్యభిచారదుష్టగ్రహశాంతి యది చేసినది. ఏవి? అది నీకిచ్చినగాజులఁ గనఁ బఱపుము.

చాణ—నాకీయలేదు.

నంద—ఓసీతుచ్ఛ గాలా! నిన్ననిచ్చినగాజు లాతని కీయలేదా ?

ముర—లేదు.

నంద—నీయొద్దనున్నవా ?

ముర—లేవు.

నంద—ఇంటియొద్ద నున్నవా ?

ముర—లేవు—ఎచ్చటనో పోయినవి.

నంద—గాజులకు తెక్కలువచ్చిచాణక్యుని చేతిలోని కెగిరిపోయెనా ? ఛీ ! ఛీ! తుచ్ఛురాలా! నేనిచ్చినసొమ్మంత తేరమగనికిఁగొల్ల పెట్టుచుంటివా? ఓరీయధమా ! ముండ యిచ్చునీవిచేతఁ గడుపు నిండించుకొనుచుంటివా? ఛీ! రాజద్రోహీ ! ఛీ ! కులటా ! నీవే యీతనిని వరించితివి! నీవే యీతనిని ధన మిచ్చిపోషించుచుంటివి! నీవే యీపెద్దమ్మకు భర్తవు! గాజులు తొడిగించితివికదా! ఇఁక మంగళసూత్రమును గూడఁగట్టుము. (మెడలో పుస్తెలను ద్రెంపును) ఓరాక్షసా ! ఓవసంతా ! ఇక్కడనిపుడు జరుగఁబోవు విచిత్రవివాహమునకు మీరు సదస్యులు. సంతానము కలిగిన యెనిమిదిసంవత్సరము లయిన పిమ్మట నుద్దాలకునికి వివాహమైనది. కుమారుఁడగు చంద్రగుప్తుఁడు కలిగిన పదునెన్మిదేండ్లకు చాణక్యునికి మురతో నిప్పుడు వివాహమగుచున్నది. ఓసీ! నీచేయి చాఁపుము. ఓరీ ! నీవు దీనిని బాణిగ్రహణము చేయవలెను. ఓసీ ! యవిధేయురాలా ! నీచేతి నతనివైపు చాఁప వేమి ?

(కొట్టుచున్నాఁడు.)

ముర—(ఏడ్చుచు) మహాప్రభూ ! నే నేపాప మెఱుఁగను. చాణక్యుఁడు నాకు సోదరుఁడు.

నంద—వగలాడి రానంతవఱకు—

ముర—హరిహరీ! (రాజుకాళ్ళపైఁబడి) మహాప్రభూ! నిర్దోషనైననన్నుఁ
గటాక్షింపుము.

రాజు—(తన్నుచున్నాఁడు.)

చాణ—రాజా! నీకుమతిలేదా? సిగ్గులేదా? నిర్దోష నేల కొట్టెదవు ?

నంద—దానిని గొట్టగ నీకొడలునొప్పి లెత్తుచున్నదా? (చాణక్యుని
తలపైనున్నపాగఁ గ్రిందకుఁ బడఁగొట్టి జుట్టుఁబట్టుకొని)ఏదికత్తి
ఏదికత్తి!

చాణ—ఛీ! శూరుఁడవైనయెడల నాగొంతు కోయుము. ఇదిగోకత్తి
(తనచేతికత్తి నిచ్చుచున్నాఁడు.)

రాక్ష—సేవకులారా! సేవకులారా! రండు; ప్రమాదము సంభవించును. చాణక్యునిఁ బట్టుకొనుఁడు; (ఇద్దఱుసేవకులుచాణక్యుని
చేతులు పట్టుకొనుచున్నారు.)

నంద—చాణక్యా! నిన్నుఁ జిత్రవధము సేయవలసియున్నది. కాని
(చాణక్యుని జుట్టుఁబట్టుకొని యీడ్చి వదలుచున్నాఁడు.)

చాణ—(తనలో) (వీడినముడి చేతఁబట్టుకొని)

ఆ. వె. నందవంశ మేను నాశముచేసెదు
వఱకు జుట్టుముడిని వైవ వేఁగ
దహన మొందనున్న తక్షకవంశంబు
నకును ధూమశిఖయె నాదుజుట్టు.

ముర—నాథా! నేను మాటలునేర్చినదానను గాను. నిర్దోషను. ఏడ్చుట
యైన నెఱుఁగను. రక్షింపుము.

నంద—ఏడుచువైఖరి యింతటినుండి యవిచ్ఛిన్నముగ నేర్చుకొని
యాపనియందు విద్వాంసురాల వగుదువుగాక !

ముర—హా! చంద్రగుప్తా! చంద్రగుప్తా! రాజు నన్నుఁ ద్యజించునెడల

నీ బ్రతు కేమి కావలసినదిరా? తండ్రి—(ఏడ్చుచున్నది.)

సునం—ఏమియగుట కేమున్నది? మగధరాజ్యమున నాతఁడు పట్టాభిషిక్తుఁడగును.

ముర—హా! చంద్రగుప్తా! (చంద్రగుప్తుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

చంద్ర—అమ్మా! ఎందుల కేడ్చెదవు?

ముర—నాకును జాణక్యునకును సంబంధమున్నదని యెవఁడో తుచ్ఛుఁడు సెప్పినమాటలను విని రాజు నన్నుఁ ద్యజియింపఁదలచి యున్నాఁడు. నీవైన నాతనికాళ్లమీఁదఁబడి ప్రార్థింపుము నాయనా!

చంద్ర—అమ్మా! ఎవ్వరేమనిననేమి? ఇందులకై దుఃఖ మొందెదవా?

గీ. అతఁడు నావంటివాఁడు నే నతనివంటి
వాఁడ గాదు, నాతనికాళ్లపైనఁ బడెదు
నంతదైన్యము నా కేల? నదియుఁగాక,
మ్రొక్కుటయె చేఁతగా దమ్మ మొదటినుండి.

చాణ—(తనలో) సెబాసు. ఈసింహాసనమున రాజ్యముఁ జేయఁదగనవాఁడవు నీవు. నేను జీవించియుండినయెడల నిన్ను మగధరాజ్యాధిపతిగఁ జేయుట నిశ్చయము.

సునం—(అపవారించి) వసంతా! చంద్రగుప్తునినోటిలోఁ జేటుఁడు నిప్పులను బోయుము. వానికప్పుడే రాజలక్షణము లగపడుచున్నట్లున్నది.

నంద—ఓరీ! కులటాసుతా! నీవు నావంటివాఁడవై నా సింహాసనము నధిష్ఠింపఁదలచినవాఁడవు, నాకు మ్రొక్కుదువఁటరా! నీతల్లి వంటి స్వభావముకలవాఁడవే నీవుఁ గూడ నగుదువు. ఇంతకాలమునుండి పోషించిన నన్నువిడిచి బ్రాహ్మణునిఁ జేరుటయం

డెంత విశ్వాసము నీతల్లి నాయెడలఁ గనఁబఱచినదో నాకు మ్రొక్కుటయందు నీ వంతభక్తిఁ గనఁబఱచుచున్నావు. ఛీ! తుచ్ఛుఁడా! నీమోముఁ జూడరాదు.

చంద్ర—గీ. సదసదూహారహితధరాజాని విడిచి
విప్రవరుఁ జేరు వేశ్య పవిత్రశీల;
దోషరహిత యాతల్లిని ద్రోచినట్టి
తండ్రి కెఱఁగని సుతుఁడు నింద్యుండు కాఁడు.

చాణ—(తనలో) భళి చంద్రగుప్తా!

నంద—రాక్షసా! నాకు వీరిమొగములు చూడ నసహ్యముగ నున్నది. శీఘ్రముగ వెడలఁగొట్టుము.

రాక్ష—(అపవారించి) మురాచంద్రగుప్తులనుగూడ చాణక్యునిఁ బంప దలఁచుకొన్న పశ్చిమపాంచాలదేశాధిపతియొద్దకే పంపినయెడల నాతఁడు వీరిని కారాగృహమందుంచుటగాని లేక వధించుటగాని తమయాజ్ఞానుసారముగఁ జేయును. అక్కడకుఁ బంపుమని సెలవా?

నంద—(అపవారించి) సరే కాని వారు గమ్యస్థలమును జేరువఱకును వారి కక్కడ విధింపఁబడు శిక్షమాత్ర మిచట వెల్లడిచేయకుము.

రాక్ష—(అపవారించి) మహాప్రభూ! చాణక్యునిఁ జంపుమని యుత్తరము వ్రాయుమని సెలవా?

నంద—రాజులసంగతి తెలియనిమ్ము. ఆహా! చాణక్యా!

ఆ. ఇంతవాని నన్నె యిట్టె మోసం బిది
చేసినపుడు నిన్నుఁ జేయకున్నె?
ఈవుగూడ ననుభవింతువుగాక వి
శ్వాసహైన్యమునను వచ్చు బాధ.

వసం—(తనలో) అపూర్వశాపము ! అబ్బ ! అపూర్వశాపము.

రాక్ష—రాజేంద్రా ! చాణక్యునిపెట్టెలో నే మేమి రాజకీయవ్యవహార మునుగురించినతాళపత్రము లున్నవో యవి యాతనిపెట్టె నుండి యాతనియెదుటనే తీయించిచూచిన క్షేమముకాదా ?

నంద—సరే.

చాణ—ఇదిగో తాళము.

(రాక్షసుఁడు పెట్టెఁ దీయుచున్నాఁడు.)

(నేపథ్యమందు) (జ్యోతిషికుఁడు వచ్చుచున్నాఁడు.)

వసం—రాజేంద్రా ! మీకుఁ గోపమునిలిచియుండఁ గనె నే నెవరి నైన పురుషునిఁ గొట్టుటకు ముచ్చటగ నున్నది.

నంద—ఎవరిని గొట్టుదువు ?

వసం—ఇదిగో ! ఈభట్టనాథుని—

(భట్టనాథుఁడు ప్రవేశించుచున్నాఁడు)

నంద—భట్టనాథా ! నీవుకూడ మురయింటికి చాణక్యునితో నెందుకుఁ బోయితివి.

భట్ట—మురకొకప్రశ్నముఁ జెప్పఁబోయితిని.

నంద—చంద్రగుప్తునిపట్టాభిషేకమునుగురించిన ప్రశ్నమేనా ?

భట్ట—అది యుదయమున నైనది.

నంద—ఇప్పుడు తిరిగిప్రశ్న మేమి ?

భట్ట—పోఁగొట్టుకొనిన గాజు లెక్కడ నున్నవో యని—

వసం—రాజేంద్రా ! వీఁడుగూడ దొంగలజట్టులోనివాఁడే.

(భట్టనాథుని రెండుచెవులను బట్టుకొని) చిదుముపట్టినవాని వలెఁ బసపునూనె యొడలికి రాచికొనుచు నాగు పెలుకవలె "ఒబొబొ" యని యఱచుచు జగన్నాథ దేవస్థాన మహానస

మురు గవిస్ఫుకొనియుండక యిక్కడ కేలవచ్చితివి? (నెత్తి మీఁదగొట్టుచుఁ ద్రోసివేయుచున్నాఁడు.)

రాక్ష—ఇవియన్నియుఁ దీసి యిచ్చుటకుంచినాను. ఇవి తాళపత్రములు. ఇది భూర్జపత్రపుటము.

నంద—ఈపొట్లమున నేమున్నది?

రాక్ష—ఎఱుఁగను.

నంద—పరువుగనున్నదే (విప్పుచు) ఆహాహా! ఇవిగో! మురయొక్క గాజులు. ఓరీచండాలుఁడా! నీగొంతుఁ గోయఁదగినదే. గాజులసంగతి యెఱుఁగ నని చెప్పితివికాదా? నీపెట్టెలోని కేటుల వచ్చినవి? ఓసీపాపీ! అంకుమగనికి గాజులిచ్చి పంచపక్షినిఁ బ్రశ్న లడుగుచుంటివా?

రాక్ష—(తనలో) చాణక్యునిపెట్టె మాఱుతాళమునఁ దీసి యీగాజుల నే నందులో నుంచినాను.

(ప్రకాశముగా) మహాప్రభూ శాంతింపవలెను.

నంద—(అపవారించి) చాణక్యునిఁజంపవలసినదనియే నీవు చెప్పినవైఖరిని పాంచాలాధిపతి కుత్తరము వ్రాయుము.

రాక్ష—(అపవారించి) చిత్తము.

సునం—(అపవారించి రాక్షసునితో) చంద్రగుప్తునిఁగూడఁ జంపునటుల వ్రాయరాదా?

రాక్ష—(అపవారించి సునందతో) చాణక్యుఁడు చచ్చిననాతఁడు చచ్చినట్లే (ఉత్తరము వ్రాయుట నభినయించి) (ప్రకాశముగ) ఓసోదరుఁడా! మంత్రిశిఖామణీ! ఓమురా! మీనేరములు స్థిరపడినవి. మీకు దేశత్యాగశిక్షను రాజుగారు విధించినారు. పాంచాలదేశాధిపతి యొద్దకుఁబోయి యక్కడనుండుఁడు. చంద్రగు

త్రునిఁగూడ మీరు తీసికొనిపొండు. సేవకులారా! మీరు సేనాధిపతి నడిగి యేఁబదిమంది భటులను మీతోఁగూడ సాహాయ్యముకొఱకు దీసికొని వెళ్లవలెను. మీరు వీరితో నాదేశమునకుఁ బోయి వారినక్కడ చేర్చి యీయుత్తరము నా రాజునకుఁ గనఁబఱచి, యతని స్వహస్తలిఖితమైన ప్రత్యుత్తరమును దీసికొనిరండు. సోదరుఁడా! నమస్కారము. మీకు రాజసేవయు, నాకు మీసేవయు, నేటితో ఋణము తీఱినవి.

మురా—నాథా! (తనలో) ఇఁక నాకెక్కడినాథుఁడు! (ప్ర[illegible]ను) అయ్యా! నమస్కారము. అక్కా! నీసవతినైన నేను నీపరిచారికవలెనే యింతకాలమును గాలక్షేపము చేసితిని; దయయుంపుము.

సునం—విచారవిహ్వలతచే మూఁగనైయున్నాను.

మురా—మహారాజా! నన్నుఁ జాణక్యునితోఁ బంపక, వేరొకస్థలమునకుఁ బంప వేఁడుచున్నాను.

నంద—రాక్షసా! దానిని నోరుమూసికొనుమని చెప్పుము.

చాణ—రాజా!

గీ. ఏను దూరమునకు నేగుచుంటిని, నీను
రాజ్యవృద్ధిఁ గాంచఁ బ్రాప్తిలేదు,
నీవు బాగుపడుట నేఁజూడ నిటుమీఁద,
నీదువంశవృద్ధి నేను జూడ.

(మురాచంద్రగుప్తచాణక్యులతో సేవకులు నిష్క్రమించుచున్నారు.)

నంద—రాక్షసా! చాణక్యుని మనమిత్రుఁడు వధించునుగద!

రాక్ష—ఎంతమాత్రమును సందేహము లేదు.

నంద—అబ్బ! ఉదయముననుండి యొక్కటేయాందోళనము. ఇప్పటికిఁ గడ తేఱినది. దేవీ! లోనికిఁ బోవుదము రమ్ము.

(ఇద్దఱును పోవుచున్నారు.)

వసం—యజ్ఞపశువులను బట్టినట్లు పట్టి గొంతుకలు కోసినాము.

(హా హా హా నవ్వుచున్నాఁడు.)

రాక్ష—చాణక్యుఁ డింత శీఘ్రముగఁ బరిభవింపఁబడి వెడలఁగొట్టబడు నని నే ననుకొనలేదు. చాణక్యుఁడు జీవించియుండినయెడలఁ జంద్రగుప్తునకుఁ బట్టాభిషేక మగుట నిశ్చయముసుమా! ఏమైన నేమి యనుకూలముగనే జరిగినది.

వసం—(గుండెలుకొట్టుకొని)ఇంతవానిసాహాయ్యము నీకుఁగలిగినప్పుడు కొదవయేమి?

రాక్ష—ఇంటికిఁబోయి సావకాశముగ మాటలాడుకొందము రమ్ము.

వసం—ఇదిగో వచ్చుచున్నాను.

(నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయాంకము ముగిసెను.

శ్రీ

ప్రచండచాణక్యము.

తృతీయాంకము.

పాటలీపురమునందలివీథి.

[ఇందుశర్మ ప్రవేశించుచున్నాఁడు.)

ఇం—ఓదార్చువాఁడు దగ్గఱ లేనప్పుడేడ్చుట కష్టముగదా! ఎవరువారు? కొత్తవాఁడులాగునను న్నాఁడు. ఈలాగుననే వచ్చుచున్నాఁడు. ఇఁకఁ బ్రశస్తముగ నేడ్వవచ్చును. (ఏడ్చుచున్నాఁడు.)

(భృంగారకుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

భృం—అయ్యో! ఎందున కేడ్చుచున్నావు?

ఇం—"మా" (గట్టిగ నేడ్చుచున్నాఁడు.)

భృం—ఏడువక చెప్పుము.

ఇం—"మే" (గట్టిగ నేడ్చుచున్నాఁడు.)

భృం—ఇదివఱకు 'మా' అని ఏడ్చితివి. ఇప్పుడు 'మే' అని ఏడ్చుచున్నావేమి?

ఇం—మామే (గట్టిగ నేడ్చుచున్నాఁడు)

భృం—మకారమునకుఁ దప్పుగుణితము చెప్పుకొనుచుంటివా!

ఇం—(ఏడ్చుచు) మా మేనమామ కాలముచేసినాఁడు.

భృం—మేనమామ యనఁగ నెవరు?

ఇం—తల్లికి సోదరుఁడు.

భృం—తల్లికి సోదరుఁడని యెఱుఁగుదును. ఆయనపేరేమి?

ఇం—'తల్లికి' అని చెప్పఁగా 'ఆయన' అనెద రేమి? మాతల్లి 'స్త్రీ'.

భృం—మీ తల్లిమాట యడుగుటలేదు. మీ మేనమామ మాట యడిగితిని.

ఇం—(ఏడ్చుచు) నాయనా! యింకనతనిమాట యేమున్నది? చచ్చియే పోయినాఁడు.

భృం—అబ్బా! అతనిపే రేదయ్యా?

ఇం—(ఏడ్చుచు) పేరు మాసిపోయిన దని యేడ్చుచున్నాను.

భృం—ఛీ! నీయేడుపున కేమిగాని నీవు నాప్రాణము విసిగించుటచేత నాకేడుపు వచ్చుచున్నది. చచ్చిన యతనిని చావకముం దే పేరునఁ బిలిచితిరో చెప్పుము.

ఇం—చావ లేదు నాయనా! చచ్చినయెడల నాకింత యేడుపెందునకు? (ఏడ్చుచున్నాఁడు.)

భృం—ఇప్పుడు చచ్చెనని చెప్పితివి కాదా ?

ఇం—ఇప్పుడుగాదు. నెలక్రిందట జరిగినసంగతిని జెప్పినాను.

భృం—నెలక్రిందటనైన నాతఁడు చచ్చెనా?

ఇం—లేదు—లేదు—చంపఁబడినాఁడు. (ఏడ్చుచున్నాఁడు.)

భృం—ఎవరిచేత?

ఇం—పశ్చిమపాంచాలదేశాధిపతి యగుయాదవసేనునిచేత.

భృం—మీ మేనమామ యక్కడి కెందులకుఁ బోయెను?

ఇం—మురాచంద్రగుప్తులతోడ నాతఁడుకూడ నచటికిఁ బంపఁబడెను.

భృం—అటులైన మీ మేనమామ చాణక్యుఁడా?

ఇం—కాదన్నవా రెవ్వరు?

భృం—ఈమరణవార్త నీ కెట్లు తెలిసినది?

ఇం--వారి నటకుఁ దీసికొని వెళ్లినరాజభటులారాజుగారియొద్దనుండి నందరాజుగారికొక లేఖను దీసికొనివచ్చిరి. నాకొకయుత్తరముఁ గూడ నిచ్చిరి.

భృం—నీయుత్తర మెవరియొద్దనుండి?

ఇం—మా మేనమామ యొద్దనుండి.

భృం—ఆతఁ డేమని వ్రాసెను?

ఇం—ఏమున్నది? యాదవసేనుఁడు నన్ను మండలము దినముల క్రిందట ఖండించినాఁ డని.

భృం—ఛీ! అటులేల వ్రాయును? నీ చేతిలోనిది యుత్తరమేనా?

ఇం—అవును.

భృం—ఏది చదువుము.

ఇం—కన్నీళ్ళచేతఁ జూపానుట లేదు. (ఏడ్చుచున్నాఁడు.)

భృం—అంత యేడ్చిన లాభమేమి? కన్నులు తుడిచికొని చదువుము.

ఇం—తుడుచుకొన్న లాభము లేదు.

భృం—ఎందుచేత?

ఇం—చిన్నతనముననే తల్లిదండ్రులు స్వర్గస్థులైనయదృష్టహీనునకక్షర జ్ఞానముండునా?

భృం—అంత ప్రయోజకుఁడవా? ఆయుత్తరము నా చేతిలో నెత్తి పడవేయుము.

(పడవేయుచున్నాఁడు.) (చదువుచున్నాఁడు.)

గీ. "ఊరిని బసయు నున్నాఁడ నీపురమునందు
కొడుక వైనను నీవె యల్లుఁడవు నైన
నీవె నినుఁ బెంచునాకొక కీడు సేయ
వలయు నది యేదొ యయ్యది సలుపు మయ్య!

ఇం—అది చేయుచునేయున్నాను. (అనివేడ్చుచున్నాఁడు.)

భృం—పశుపుమని యతనియభిప్రాయము కాదు. అతని పుణ్యగతికి నీవుత్తరక్రియ లాచరింపుమని యాతనియభిప్రాయము. చాణక్యునిగతి యిట్లాలయ్యెనా? పాపము!

ఆ. అవనినాథునిదయ యాకస్మికముగాఁగ
పరుని నుద్ధతగతికి రయముగను
లేవనెత్తి యచట వేవిడుచును సుడి
గాలి లఘుపదార్థకమునువలెను.

ఇం—సుడిగాలిచేపైనుండివిడువఁబడినలఘుపదార్థ మాలస్యపతనమొందును. రాజుచే విడువఁబడినవాఁ డుల్కవలె శీఘ్రపతనము నొందును.

భృం—పాపము! మురయొక్కగతి యేమయ్యెను?

ఇం—గొప్పవాఁడు యావనానుభవము తీఱినపిమ్మట విడిచివెట్టినవేల యాలి బ్రతుకుకంటె నీచమైనగతికి వచ్చినది.

భృం—అనఁగా.

ఇం—వార్ధకమున నట్లుత్యజియింపఁబడినవారకాంత పూర్వసంపాదితాభరణముల నమ్ముకొని తినును. అట్టిలైన జీవనోపాధిని జేసికొననీయక మురయొక్క యాభరణముల నన్నియు నొలిచి యాదవసేనుఁ డీరాజునొద్దకుఁ బంపెను. చంద్రగుప్తునిమెడలోని పతకమును, చాణక్యునిచేతికత్తియుఁ గూడ బంపెను. చంద్రగుప్తుని శాశ్వతముగఁ గారాగృహబద్ధునిఁ జేసెను.

భృం—కారాగృహనివాసమునకు మితియుండవలెనే. శాశ్వతముగ ననేమి? ఎన్నఁటి కాతనికి విడుదలయే లేదా?

ఇం—ఉన్నది.

భృం—ఎప్పుడు?

ఇం—అతనియాత్మ దేహమునుండి విడుదల యైనప్పుడు.

భృం--ఈసంగతులన్ని నీ కెట్లు తెలిసినవి?

ఇం--రాజభటులు తెచ్చిన యాదవసేనవిరచిత మగు నుత్తరమును బిగ్గరగ సభలోఁ బరమానందభరితుఁడై మనరాజు చదివెను. నేనప్పు డక్కడనే యుంటిని.

భృం--బ్రాహ్మణహత్య యని సంకోచింపక యాదవసేనుఁ డెంతపని చేసెను!

ఇం--చేసినందున కిప్పుడు బాగుగ ననుభవించు చున్నాఁడు.

భృం--ఎటులు?

ఇం-బ్రహ్మహత్యాదోష మతని కన్నులఁ బట్టుకొనినది.

భృం--కన్నులు పోయినవా?

ఇం--పోయిన యెడల నదృష్టవంతుఁడె. పోటు, సలుపు, మంట, తగ్గి యుండును.

భృం--ఆలాగునవా? కన్నులు జబ్బుగ నున్నవా?

ఇం--కాకేమి! బ్రాహ్మణాధిక్య మంగీకరింపని బౌద్ధమతవాదమున కీతని నేత్రరోగము ప్రబలమైన యాక్షేపణముసుమా!

భృం--ఔషధసేవఁ జేయుచున్నాఁడా?

ఇం--జగన్నాథసేవఁ జేయఁబోవుచున్నాఁడు.

భృం--స్వామిసన్నిధానమువలనఁ బాపనివృత్తియై కన్నులునిలుచు నని కాఁబోలు నేమి?

ఇం--ఏమో! అయినను జగన్నాథస్వామికిఁ గన్నులఁ బోఁగొట్టుటయం దున్నమహిమ యిచ్చుటయందుఁగూడ నున్నట్లు వాడుక లేదు.

భృం--స్వామిని వేఁడినన్న దూషణముఁ జేసినవారి కట్టికేమి తటస్థించు

నని చెప్పుదురు. కాని యాదవసేనుఁ డప్పుడే యాత్రాపరుఁ
డై బయలుదేరెనా?

ఇం—అతఁ డెల్లుండి యుదయపురమునకువచ్చును. కన్నులుండఁగ నేమున
నందమహారాజుగారినిఁ జూడవలెనని యున్నది. కావున నక్కడ
కాతని తమ్ముని వేఁడుకొనుచు వ్రాసికొనెను.

భృం—నందుఁ డాతనినిఁ జూడఁబోవునా ?

ఇం—ఇంతకు ముందే వసంతునితోడ నొకఁడిద్దఱు పరిచారకులతో
డను బయలుదేరినాఁడు. చాణక్యునిఁ జంపి విశ్వాసమునుగపఁ
బఱచినవానిని జూడకుండునా?

భృం—రాక్షసుఁ డింటియొద్దనే యున్నాఁడు కాఁబోలును !

ఇం—అవును. అయ్యా ! నిన్ను నేనింతకుముందు చూచియుండను. నీ
వెవఁడవు?

భృం—రాక్షసప్రోత్సాహముచేత రాజ్యారిష్టనివారణమునకు గ్రహ
శాంతులు సేయునిమిత్తము రాజుచేఁ బిలుపింపఁబడిన బ్రాహ్మ
ణులలో నొకశిష్యుఁడను.

ఇం—నీ పేరు?

భృం—భృంగారకుఁడు.

ఇం—అంగారకునికి నీకు నెక్కువర్ణభేదమే నా? అయ్యా! ఈదుర్నిమి
త్తము లాశ్చర్యకరముగ నున్నవి కావా?

భృం—అవును.

సీ. నీరదంబులనుండి తొరఁగనీరముజాఱుఁ
గముతానిమిషమకరములతోడ
నర్కతేజము వాసె నంబుజహరిపంక్తి
తఱచు రాహుగ్రస్తతను దపించె

ధూమకేతుయుగంబు ద్యోవీథిఁ గనుపట్టె
కొఱవిదయ్యంబులు దిరిగెఁ దఱచు
నాకాశమున నద్భుతాగ్నేయకీలలు
గ్రాలఁగఁ జుక్కలు రాలుచుండు
తే. గీ. కుక్కలేడ్చుచు నక్కలు కూయుఁ బులుఁగు
లిండ్ల నెక్కి ఉ ఊ యని యెలుఁగు లెత్తి
కూయుఁ దల్లక్రిందుపక్షులు మేయుటకును
బయల రెపరెపలాడును బట్టపగలె.

(నేపథ్యమందు) భృంగారకా! నవధాన్యములు తెచ్చెదనని చెప్పి యింకను రాకున్నాఁడవని గురువుగారు నీమెడలఁ గోపముఁ జేయుచున్నారు.

భృం—ఇదిగో వచ్చుచున్నాను. అయ్యా! నేనుఁ బోయెదను.

(భృంగారకుఁడు పోవుచున్నాఁడు.)

ఇం—మేనమామ కాలముచేసినాఁడు. ఇఁక నాకు పెండ్లిచేయువా రెవరు? ఈదుర్నిమిత్తములు భయంకరములుగనున్నవి. ఏనిముష మునందు మరణింతునో! దేహ మశాశ్వతము. అనుభవింపఁ దగిన వన్నియు ముక్కున నూపిరి యుండఁగనే యనుభవింప వలెను. చచ్చిన తరువాత నిఁకేమున్నది? కావున, నిఁక నాకు సానిపీథియేగతి. ఇంకను స్నానమవశిష్టముగనున్నది. పోయెదను.

(ఇది విష్కంభము.)

ఉదయపురమునందలి యుద్యానవనము.

[నందుఁడు, వసంతుఁడు ప్రవేశించుచున్నారు.]

వసం—యముని చేతిలోనే జనులకు మరణ మున్నయెడల నేఁడు మనము మరణమునకు మిక్కిలి సమీపముగ నున్నారము సుమీ!

నంద—ఏమి? అటు లనుచుంటివి.

వసం—ఉదయపురము పాటలీపురమునకు దక్షిణముగనున్నదికాదా! అందుచేత మనము యముని కిదివఱ కున్నప్పటికంటె నెక్కువ దగ్గఱగనున్నారము. అందువలనఁ దదీయహస్తగతమరణదేవత కును మిక్కిలిదగ్గఱగనే యున్నారము. మహారాజా! రాక్షసుఁడు మనకంటె నదృష్టవంతుఁడు సుమా!

నంద—ఎందుచేత?

వసం—మనతోఁ గూడ రాకపోవుటచేత! మనము రెండు రోజులనుండి వృథగఁ బాంచాలాధిపతి కొఱ కీయూరఁ గనిపెట్టుకొనియుం డుటవలనఁ బొందుచున్నశ్రమ మాతనికిఁ దప్పినది కదా!

నంద—ఈమాత్రపుదేహశ్రమమున కేమికాని యనిర్వచనీయమైన యొక మనోవికారము నన్ను వేధించుచున్నది.

ఆ. వె. మురకు శిశు వయ్యె, నరి నెందెఁ జాణక్యుఁ
డతనిసుతుఁడు బద్ధుఁ డయ్యెఁ బ్రబల
మోదహేతుమధ్యమున నైన నాచిత్త
ముత్తలపడుఁ గృపణుచిత్తమటులె.

వసం—చాణక్యుఁడు తలఁదెగినవాఁ డయ్యెనుఁ దాఁ బేలువలె జీవించి యుండఁడు కదా!

నంద—యాదవసేనుఁడు నాకెంతయుపకార మొనర్చినాఁడు.

వసం—చాణక్యవధచే నాతనికిఁ గన్నులు రుజాపీడితములు కాకుండిన యెడల—

నంద—నీయభిప్రాయమేమోకాని (బ్రాహ్మణహత్యచే నతనికా సేతి) రోగము రాలేదని నాయభిప్రాయము.

వసం—విశ్వాస మెఱుంగనివానియెడల నుపకారమాతఁడు సేసినందుకు వచ్చియుండునా?

నంద—ఛీ! నీబుద్ధిహీనత నాకువిశ్వాసహీనత నారోపించుచున్నది. నా మిత్రుని యక్షిపీడకు (బ్రాహ్మణహత్యయే కారణమగునెడల నట్టిహత్యకుఁ గారణభూతుల మైన మన కేబాధయు నేల కలుగ లేదు?

వసం—కలుగనివేళయయినదా? నాకుఁ బ్రాణము లఱచేతిలోనున్నవి. చాణక్యుఁడు నానీడవలె నన్ను వెంటాడించుచున్నట్లున్నది. ఎవరిమాట వినినను నాకుఁ జాణక్యునిమాటవలెనే యున్నది. కన్నులిట్టె మూసికొనినఁ జాణక్యుఁ డెట్టయెదుట భయంకరాకారముతో నిలువఁబడియుండును. కర్మముచాలక రాత్రినిదుర పట్టఁగఁ జాణక్యుఁడువచ్చి పాపుఁని నాయెదుట ముక్కుపై కెక్కి నేను నీతోడఁ జెప్పినయసత్యవార్తలకు-(నోరుమూసికొని తెల్ల బోవుచున్నాఁడు.)

నంద—ఏమి! నాతో నీవుచెప్పినవి మిథ్యావార్తలేనా?

వసం—మహాప్రభూ! శాత్రవప్రోత్సాహముచే నతనిపై యసత్యవార్తలు కల్పించి నీతోఁ జెప్పితి నని యాతఁడు నాపై నేరము మోపి నానాలుకఁ గోసినట్లు—

నంద—నీకు స్వప్నము వచ్చినదా?

వసం—ఔను మిత్రమా! చాణక్యుఁడు బ్రహ్మరాక్షసుండైనట్లు నాకు నమ్మకము.

నంద—ఛీ!

వసం—బౌద్ధమత మందు కంగీకరింపరా దేమి? మిత్రమా! యాదవ
సేనునితోడ నేనుఁగూడ జగన్నాథయాత్రకుఁబోదునా?

నంద—జగన్నాథసేవ నీకులభించుట మరణించిన తరువాతనే.

వసం—అప్పుడైనను మీకు లభింపదుకాఁబోలును! మిత్రమా!కొండ
చిలువవాతఁ బడనున్నకప్పలవలె మనము గ్రామమునకువిశేష
దూర మగునీయరణ్యమున నుండనేల? ఇంటికిఁ బోదమురమ్ము.

నంద—మిత్రునిఁ జూడకుండనే?

వసం—కాదు—మృతిని జూడకుండనే.

నంద—ఇప్పు డంత భయకారణ మేమి వచ్చినది?

వసం—అదిగో! చాణక్యుఁడు---

నంద—గీ. పిఱికివానికి నెదలోన దిరుగుతలఁపు
లన్నిరూపవంతంబు లై యక్షిగోచ
ర మగుభయముచేఁ గల్పనాద్రఢిమచేత
గాఢశేముషీయుతమహాకవికివలెను.

వసం—(కన్నులు మూసికొని) అయ్యయ్యో! అదిగో చాణక్యుఁడు!

[సేవకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

నంద—నీవెవడవు?

సేవ—నేను పాంచాలాధిపతిసేవకుఁడను.

నంద—అతఁడు వచ్చుచున్నాఁడా?

సేవ—చిత్తము. మారాజేంద్రుఁడు నేత్రరోగియగుటవలన దీపికాంతిని
సహింపలేఁడు. దీపములనుఁ దగ్గింపవలసినదని నన్నుఁ బంపి
నాఁడు.

నంద—ఒకటి తప్ప మిగిలినదీపము లార్పనేవచ్చును.

(సేవకుఁ డార్పుచున్నాఁడు.)

వసం—మహాప్రభూ! నామనోరోగము చీకటిని సహింపలేదు.

సేవ—అదికాక—

నంద—ఇఁకమఱియేమి?

సేవ—మారాజునకు బాధచే మనస్స్వస్థతచాలదు. కావున, మీరొద్దనున్నపరిజనులనందరను బంపివేసి వేఁడుకచెలికాఁడు, మంత్రి మొదలగునొకరిద్దఱిలో మాత్రమే మీరుండవలెనని ప్రార్థనా పూర్వకముగ నాతఁడు మనవిచేసికొను చున్నాఁడు.

నంద—ఇంతమాత్రమునకే ప్రార్థనయేల? మామంత్రిరాలేదు. మేమిద్దరమే వచ్చితిమి. మిగిలినపరిచారకులను గ్రామములోనే యుంచినారము.

సేవ—చిత్తము. నేను సెలవుఁ దీసికొందును.

నంద—సరే. (పోవుచున్నాఁడు)

వసం—తీతువుకూఁత వినినరోగిచిత్తమెటులుండునో వీని మాటల వినిననాచిత్త మారీతిగనున్నది.

నంద—మరేమియు భయములేదు. (వీపుపైఁజఱచును.)

వసం—అయ్యయ్యో! నన్నెవరో చంపు చున్నారు.

నంద—మరెవరునులేరు; నేనే.

వసం—మహాప్రభూ! నన్నుఁగొట్టుటకు నేను నీ యెడల నేమి ద్రోహ మొనర్చితి నని నీయభిప్రాయము?

[తెరలో బిగ్గరగ]

అఁ! అఁ! ఇంకను నందరాజు కెడల ద్రోహ మొనర్చువాఁడెవఁడు? పరమ నీచుఁడును ద్రోహియు నైనచాణక్యుఁడు మారాజుగారిచేఁ జిత్రవధ సేయఁబడఁగ మఱెవ్వఁడందునకు సాహసించెను?

నంద—చూచితివా! వాఁడు పాంచాలాధిపతియొక్క సేవకుఁడని తోఁచు చున్నది.

గీ. స్వామిచేఁ బనిపూఁడు నాసామ్యుఁ డిప్పుడాఁడు
కుటిలశత్రుఁడై నాగాంతు నోయు నెంచె,
నేను నితరరాజభటుఁడు నే నెఱుఁగని
వాఁడు నామేలు గోరెను గాలమహిమ.

వసం — ఓ. ఓ. ఓ యని యఱచుచు నీనక్కలు నాపైకి వచ్చుచున్నవి. నేను జీవించియుండఁగనే పీఁకివేయునా?

[తెరలో ఓ. ఓ. ఓ. యని పెద్దధ్వని యగును]

నంద — యాదవసేనుఁ డాందోళికా రూఢుఁ డయి వచ్చుచున్నట్లున్నది!

వసం — మృత్యుదేవత నన్ను పిలుచు చున్నట్లున్నది.

[తెరలో]

ఆపు సవారీగాపు! ఇచ్చటనే దిగి పాదచారియై నందచక్రవర్తిని సేవింప వలెనని మహారాజుగారు నాతోఁ జెప్పినారు.

నంద — ఆహా! విశ్వాసముయొక్క మహిమ!

వసం — ఆహా! ప్రాణముయొక్క తీపి.

[తెరలో]

గీ. పశ్చిమోత్తరపాంచాలపతికి, నంద
జనవరేణ్యహితునికి, రాజసఖునికి,
దుష్టచాణక్యకరినృగేంద్రునికి, బద్ధ
చంద్రగుప్తునికి జయము జయము జయము.

వసం — హరిహరీ!

నంద — నందహితుఁడని, చాణక్యహరుఁడని, బద్ధచంద్రగుప్తుఁడని పిలిపించుకొనుచున్నాఁడు. కాని, యాదవసేనుఁడని పిలిపించుకొనుట యే మానివేసినాఁడు.

వసం — యాదవసేనుఁడే కాకపోయెనా? హరీ! హరీ!

నంద — ఏమి మాట లనుచున్నావు?

వసం--"బద్ధచంద్రగుప్తునికి జయము జయము జయము" అని వినఁబడెను
ఈమాట మన కమంగళకరము కాదా??
[తెరలో]
ఓభటులారా! మీరందరును దూరముగఁ బొండు; నేనుబిలిచి
నప్పుడు రావచ్చును. నేత్రబాధ నొందుచున్న రాజుగారుమిమ్ముల
నందఱనుఁజూచి చీకాకుపడును. పొండు. వెంటనే పొండు.
వసం--ఇది యంతయు మాయవలె నాకేమోకాని తోఁచుచున్నది.
మహాప్రభూ! ఇప్పుడైన పోదమురమ్ము.
నంద--ఓయి పిఱికివాఁడా! భయపడకుము. పాఱిపోకు. నేను నీ చేయి
పట్టుకొందును. (చేయిపట్టుకొనుచున్నాఁడు)
[తెరలో]
మహాప్రభూ! మీ చేతిని నేనుఁబట్టుకొని మెల్లఁగ నడిపింతును.
నంద—వసంతా! చూడు! అదిగో! యాదవసేనుఁడు భటసాహా
య్యముచే వచ్చుచున్నాఁడు,
గీ. కన్నుచాలనివాఁ డెంతగాత్రదార్ఢ్య
యుతుఁడయినఁ బరాధీనుఁడై వెతను జెందు
బుద్ధి చాలనియతఁడు శ్రీపూర్ణచక్ర
వర్తియైనను సేవకువాతఁ బడును.
[తెరలో]
ఆలాగుననే! ఆలాగుననే!
వసం—మన కీప్రాణసంకటమైన యుపశ్రుతి యెచ్చటిది?
నంద—యాదవసేనునికి సేవకుఁడు "ఆలాగుననే ఆలాగుననే" అని
దారిని దెలుపుచున్నాఁడు. మిత్రమా! పాంచాలాధిపతీ!
యాదవసేనా! (చాణక్యుఁడు రాజవేషధరుఁడై ప్రవేశించు
చున్నాఁడు.) ఆహా! మిత్రమా!

గీ. అక్షిరోగి వగుట నాకుపచ్చని వస్త్ర
మునను ముసుఁగు వైచుకొనిన నీదు
వదనమండలంబు వఱలెను శైవలా
నీకపిహితపుండరీకమటులె.

చాణ——(ఉస్సురనుచున్నాఁడు.)

వసం-(తనలో) గీ. పౌరకనుల నాక్రమింపఁగఁ బుట్టవెడలి
మూషికంబుల నీక్షించి బుస్సుమనెడు
ప్రబలకాకోదరములీల వాఁడెవండో
ముసుఁగులోనుండి మముఁజూచి బుస్సుమనును.

చాణ——(ఉస్సురనుచున్నాఁడు.)

నంద——రాజసఖా! నమస్కారము.

చాణ——(ఉస్సురని తల వంచుచున్నాఁడు.)

నంద——గీ. నరపశువు క్రోధచిత్తుఁడు పరమనీచు
డైన చాణక్యచండాలు నట్టెచంపి
ననుఁ గృతార్థుఁ జేసితి వజ్ఞతను హరించి
భువినిఁ బ్రోచిన శ్రీబుద్ధమూర్తివలెను.

యాదవసేనా! మిత్రుని నన్ను బిగ్గఁ గౌఁగిలించుకొనుము.

(కౌఁగిలించుకొనుచున్నాఁడు.)

చాణ——(కౌఁగిలించుకొని)

గీ. బ్రాహ్మణుని జంపఁదలఁచిన పాపమునకు
దురితశూన్యకరా సతిఁద్రోయు దోషమునకు
బాలు గుణజాలు శిక్షించుపాతకమున
కిదిగో మూఁడింటి కొక్కటే యిదిగొపోటు.

(గుండెలలోఁ బొడుచుచున్నాఁడు.)

నంద—హా! యాదవసేనా! హా! హా!

(నేల వ్రాలుచున్నాఁడు.)

చాణ—సేవకా! యీతుచ్ఛుని పట్టుకొని యటకుఁ దీసికొనిపోయి నీయొద్దనున్న కత్తితో వీని కన్నుల నూడఁదీసి యిటు తీసికొనిరమ్ము.

వసం—అయ్యయ్యో! అయ్యయ్యో! రక్షించు. రక్షించు. నేను దుర్మార్గుఁడను. నీచుఁడను. నీయెడలద్రోహ మొనర్చినాఁడను. రక్షించు.

చాణ—(తన్నుచు) పొమ్ము.

(సేవకుఁడు తీసికొనిపోవుచున్నాఁడు.)

నంద—హా! మిత్రమా! యాదవసేనా! నన్నుఁ బొడిచిన యీబాకు మొనయంతవిశ్వాస మైన నీహృదయమున లేకపోయెనా!

చాణ—నేను నీమిత్త్రుఁడనుగాను. కన్నులు లేని యాదవసేనుఁడనుగాను. (మోమున ముసుఁగు తీసి)

గీ. కుటిలుఁ డౌరాత్ముఁడు పల్కుకొండెములను
గనులు గానక వినుచు నెవ్వనిని నీవు
నాఁడు సభలోఁ బరిభవించినాఁడ వట్టి
ద్విజుఁడు చాణక్యసచివుఁడా వీఁడె వీఁడె.

(గుండె చఱచుకొనుచున్నాఁడు.)

గీ. గాడిదా! యని తిట్టితి జ్ఞప్తి యిపుడు
చేసికొర చీ! వాచాట! శ్రీమదాంధ
చిత్త మూర్ధాభిషిక్తుల శిరము నిటులె
తన్ను గాడిదెయే యైనఁ దప్పుగలదె?

(శిరముపైఁ దన్నుచున్నాఁడు.)

నంద--(కన్నులు తెఱచి) ఛీ! చాణక్యా! ఛీ! వెనుక మురను దొంగతనముగ ననుభవించితివి. ఇప్పుడు నన్ను దొంగతనమునఁ బొడిచితివి. ఛీ! నీపౌరుషము. నీమొగముఁ జూడకూడదు.

(కన్నులు మూసికొనును.)

చాణ--గీ. ననుఁ దఱుగు మంచుఁ బాంచాలనాథునకును
దొంగవార్తను బంపుట దుష్టబుద్ధి
పౌరుషంబయ్యె నేమి! ఛీ! పాపి! నేను
గలియఁబడి నిన్నుఁ జంపఁగఁగాకయున్నె?

ఆ. వె. అంకుతనపునాఁటి రచ్చలోపలదోష
మొఱఁగనట్టి నన్నుఁదఱిసి నాదు
జుట్టు చేతఁబట్టి యిట్టు లీడ్చితివిగా
రాత్రిపోవఁ బగలు రాకయున్న?

(జుట్టు పట్టుకొని యీడ్చును.)

నంద--రోమరోమకూపమున కొక బాఁకుఁ దీసికొని నీవు నన్నుఁ బొడిచినను మురయెడల నీవు నాకుఁ జేసినద్రోహమునకంటె నెక్కువఁ జేయఁజాలవు.

వసం--(ప్రవేశించి ఏడ్చుచు) మహాప్రభూ! నిర్దోషమైన మురయెడల నసత్యవార్తను గల్పించిన నాకుఁ బ్రాయశ్చిత్తమైనది. కన్నులు పోయినవి.

నంద--(కన్నులు తెఱచి) ఆ! ఆ! ముర దోషరహిత యేనా?

చాణ--తృటికాలములోఁ జచ్చుచున్నావు. ఇప్పుడైన జ్ఞానవంతుఁడవు గమ్ము. విను. విను.

వసం--చంద్రగుప్తునికిఁ బట్టాభిషేకయోగమున్న దని భట్టనాథుఁడు చెప్పుటచేత సునంద కసూయకలిగి రాక్షసునిచేత నాచేత నీతంత్రము జేయించినది. ఉత్తరము--

నంద--తెలిసినది. ఇఁక జెప్పకుము. చాణక్యుఁడా! నమస్కరించు చున్నాను. క్షమింపుము. నాకుఁ దగు శిక్షఁ జేసితివి.

చాణ--ఛీ! కులపాంసనుఁడా! ఈశిక్ష నీకుఁ జాలదు. నేను నీపై నెటులు పగఁ దీర్చికొందునో చెప్పెదను వినుము.

ఆ. వె. నీవు వచ్చువెనుక నీవంశనాశనం
బేను చేయువాఁడ నింతనిజము
క్షత్రియాన్వయంబు కడతేర్చి యశమొందు
రౌద్రరూపపరశురామువటులె.

నంద—హా! హా! హా! ప్రాణములు పోవున్నవి. వేగఁ గత్తిని దీయుము.

చాణ--‘హా’ యన్నవాఁడవు ‘హరి’ యనలేవా! హరి నీకు లేఁడు కాఁబోలును. లేఁడని నీవనుకొన్న చాణక్యుఁడే యుండఁగా జగత్కర్తయు నున్నాఁడనుకొన్న హరి నీకు లేకపోయెనా? ఛీ! బౌద్ధపిశాచమా! (తన్నుచున్నాఁడు.)

నంద--(హా హా యనుచున్నాఁడు.)

చాణ—ఓరీ వసంతా! పతివ్రతయైన మురయెడల దోషారోపణము చేసినందున కేకాదా నీకన్నులు పోయినవి?

వసం—చిత్తము. (కాళ్ళపైఁ బడుచున్నాఁడు.)

చాణ—బ్రహ్మచారిపై వ్యభిచారదోషమారోపించినందుకు నీ కేశిక్ష కావలసియున్నది?

వసం—అయ్యా! అయ్యా! రక్షించు. రక్షించు. దేవి ప్రోద్బలముచే నేనట్లు చేసితిని. నేను నిర్దోషుఁడను.

చాణ—సేవకా! అతఁడు నిర్దోషుఁడగును. ఆతనిని ఖండింపవలదు. దోషము చేసిన దాతని జిహ్వ, దానినే ఖండింపుము.

వసం—అయ్యోయ్యో! నాలుకకోసిన మొసల మరణింతునేమో!

చాణ--ముల్లాడఁదీసిన కందిరీఁగవలెనా? సేవకా! వీనినిదీసికొనిపొమ్ము.

(తన్నుచున్నాఁడు)

వసం--వైదికునినూతనలౌకిక మధికారిగొంతుకకోతకును, తననాలుక కోతకును దప్ప మఱియెందునకును వినియోగింపఁబడని నేననుకొనినయట్లే యయినది. అయ్యయ్యో! అయ్యయ్యో!

(ఏడ్చుచు సేవకునితోఁ బోవుచున్నాఁడు.)

చాణ--ఓరీ! నందపశువా! కటికవానిచేతఁబడకుండ బ్రాహ్మణునిచేతులో నీకు వధ కలిగినది. నీది పుణ్యజన్మము. ఇకఁజావుము.

(కత్తి తీయుచున్నాఁడు.)

నంద——హాహా!

చాణ--హా! నేత్రోత్సవముగ రక్తము స్రవించుచున్నది.

గీ. నీకు దహనసంస్కారమే లేకయుండుఁ
గాతఁ గాకులు నక్కలు గ్రద్దలైన
నిన్నుఁ దాఁక కుండెడుఁగాత! నీకు నీళ్ళు
నొసఁగువాఁ డొక్కడును లేకయుండుఁ గాత!

గీ. దిశకు నొక్కనిగా దశదిశల కేను
బలి నిడఁగ నెంచితిని నీదువంశు దీక్ష
నింక నీసుతనవకంబు నిట్టులే వ
ధించి మత్క్రోధశక్తినిఁ దృప్తిపఱతు.

[తెరలో] హా! హా!

చాణ——విరూపకుఁడు చచ్చుచున్నట్లున్నది.

ఆ. వె. అర్కుఁ డస్తమించునదనున సంజకెం
జాయ యెటులు కనులఁ జల్లఁబఱచు
నటులె పేఁడు చావ నస్రపూరచ్ఛాయ
నేత్రపర్వమయ్యె నేఁడు నాకు.

సేవ—(ప్రవేశించి)శిదూమకుఁడు కాలధర్మమునొందినాఁడు.

చాణ—ఆ. వె. మరణవార్త లిట్లు సరససంగీతమై
నాదుచెవుల సోఁకి మోదమిచ్చె
నిట్టి మృదులగాన మే విననెంచితి
నందకులము నాశ మొందువఱకు.

సేవకా! నందవధనాటకమున మనయంక మైనది. ఇఁక మనము నిష్క్రమింపవలెను. పల్లకిలో నేను గూరుచుండి తలుపు వేసికొన్నతరువాత సేవకుల నందఱినిఁ బిలువుము.

సేవ—చిత్తము. మహాప్రభూ! బహుజాగరూకతగ వచ్చితిమి; అటులనే పోవలెను. వీరారు జీవించియున్నట్లు యాదవసేనుభార్యయైన నెఱుఁగదు.

చాణ—(తనలో)యాదవసేనుఁడే నందునిఁజంపినట్లు లోకమంత వెల్లడియగును.యాదవసేనుని ఖండించుటకొతనిపై రాక్షసుఁ డొకగొప్ప సైన్యమునుబంపకతప్పదు.నందరాజ సేన లపరిమితములు. సేనాధిపతు లసాధ్యులు. యాదవసేనుఁడు స్వల్పసేనలతో వారినిగెల్చుట దుర్లభము. కాన నుపాయముచేత వారిని ఖండింపవలెను. పాటలీపురమునకు నామిత్రు నొకని నొకకార్యమునకై పంపవలసియున్నది.

గీ. బ్రాహ్మణ పరాభవము సేయు రాచపంద
కెప్పు డిట్టిగతియె సంభవించుచుండు
నుత్కృష్టౌన్నత్యమును బొంద నున్నమాన
వుండు నావలెఁ జచ్చినట్లుండవలెను.

(ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

ఇది తృతీయాంకము.

శ్రీ

ప్రచండచాణక్యము.

చతుర్థాంకము.

పాటలీపురము--వేశ్యావాటిక.

[మైత్రేయుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మై—చాణక్యహితుఁడనైన నేనాతనిచే నిక్కడికిఁ బంపఁబడితిని.

గీ. బాలికాగీతసాధన ధ్వనియు శబ్ద
ములకొలుపు చిప్పతాళపు గిలుకురవము
కత్తిమద్దెల బొబ్బలఁ గలిసి యిద్ది
వేశ్యవాటిక యని నాకు వెల్లడించు.

ఆ. కుచ్చుతలలవారు కోరచూపులవారు
వెకిలినవ్వువారు విఱ్ఱవీగు
వారు కప్పుపండ్లవా రెండలోని తూ
నీఁగలట్లటు నిటు నూఁగుచుంద్రు.

అదిగో! ఎవ్వఁడో యిటకు వచ్చుచున్నాఁడు.

[ఇందుశర్మ ప్రవేశించుచున్నాఁడు.]

ఇం—;“హే. హే. హీ” అనినవ్వుచు) పల్లెటూరి వెఱ్ఱిమొగమువలె నున్నది. వేశ్యవాటికలో రుద్రాక్షదామము లమ్మవచ్చితివా?

మై—(తనలో) ఎంత కధిక్షేపణము మొందుగదా!

గీ. విటులు వీరంచుఁ గొందఱువెక్కిరింపఁ గొందఱు వెఱ్ఱిమొగము
లందె వ్రాయఁబడును వీరి కనుభవంబు
సున్న యల్లరియెక్కువ సొమ్ముపోక
యపయశము రాక యట్టి సన్యాసియితఁడు.

గీ. కిక్కురన కన్నికొంపలఁ జక్కఁబెట్టి
రొక్క మెక్కువపోసిక చిక్కుచెదర
కడఁగి మడఁగి బైరాగిలా గన్నియుడిగి
నట్లుగా గొందరుందురు నే నట్టివాఁడ.

ఇం——నోరుమూసికొని యూరకుంటివేమి?

మై——వాఁగక నోరుమూసికొనుము.

[తెరలో]

ఇందుశర్మా! నన్ను నోరుమూసికొనుమంటివా? పట్టెడ యిచ్చెద
ననిచెప్పి ఛీ! సిగ్గులేదా?

మై—(తనలో)"ఇందుశర్మ" అని పిలుచుచున్నది. వీఁడేకాఁబోలును
జాణక్యుని మేనల్లుఁడు. లేక మఱియొకరో తెలిసికొనెదను. ఈతని
తో స్నేహమునకై వచ్చిన నాకీతనితో వైరమెందునకు?
(ప్రకాశముగా) అయ్యా! నిన్నుఁ దిట్టుచున్నట్లున్నవా రెవరు?

ఇం——చెప్పెదను విను. ఈనాగికి——

[తెరలో]

ఇంతవఱకు నాగమణి. ఇప్పుడు నాగియయ్యెనా! జోగినైతిని
గావున నీయ శక్తిలేదని చెప్పలేకపోతివా?

ఇం—మొదట దీనికిఁ బట్టెడ యిచ్చెదనని చెప్పి పదునాల్గురోజులు సహ
వాసము చేసితిని. ఏదారుదారములపట్టెడ కావలయునని చెప్పిన ది.

మై——ఇప్పటికి నీయలేకపోతివా?

ఇం—ఇచ్చితిని. బహునేరుదారములుగల పసునాలుమూళ్ళపట్టెడనిచ్చితిని.

మై—(నవ్వుచు) అన్నిమూళ్ళపట్టెడ యుండునా?

ఇం—నవారుపట్టెడ.

మై—అదియెందులకు?

ఇం—ఇంటనున్న పదిమందికి గొంతుక కురిపోసికొనుటకుం జాలవలదా? ఏమిచేయుమంటివి?

[తెరలో]

నీ మేనమామ గొంతుక కురిపోయుటచేత నతని వంశనాశనమైనది చాలదా?

మై—(తనలో) ఇతని మేనమామ చాణక్యుఁడని మఱింత నమ్మకము కలుగుచున్నది.

ఇం—ఆ. గడియకొక్కసానిగా నాలునెల లిట
గడపినాఁడ విలువ నుడువరాని
భూవసతులు సతులముద్దుకాళ్ళకు దిగఁ
దుడిచివైచి పాఱఁద్రోచినాఁడ.

ఆ. గన్వలేను బూటకములఁ గాలక్షేప
మింతదనుకనయ్యె నింకనేమి
గతి వెలసతిలేనియతఁడు భూభర మాల
పొత్తులేని కారుగిత్తవలెను.

మై—మీ తల్లిదండ్రులు జీవించియున్నారా?

ఇం—ఉండినయెడల నిప్పుడు నాపైఁ ఖరిఁజూచి యాత్మహత్యఁ జేసికొనకుందురా?

మై—నీవుహారకాంతావిని యోగము చేసినదంతయుఁ బిత్రార్జితధనమేనా?

ఇం—కాదు. రాజమంత్రియగు మేనమామ సంపాదించినది.

మై—నీమామ చాణక్యుఁడేనా?

ఇం—జీవించియుండినప్పుడు.

మై—అమితధనసంపాదకుండును విశేష బుద్ధిమంతుఁడు నైన నీ మేనమామయొక్క పోలిక నీకెక్కడను గనఁబడదేమి?

ఇం—వీపుమీఁదనున్నది యెదుట కెట్లు కనఁబడును?

మై—అది యేమి?

ఇం—తామర.

మై—తామరసోద్భవుని రాణి యగుసరస్వతితోఁ బ్రమాణముఁ జేసిన యెడల నీకు శుభకర మగు నొకరహస్యమును జెప్పెదను.

ఇం—ప్రమాణము చేయవలెనా? మాలతియింటిలోనికి శాస్త్రమును దీసికొనివత్తునా?

మై—వేశ్యాకాంతలగృహము సమీపముననే యున్నవి. కావున నిమ్మళముగ మాటలాడుము. భగవద్గీత యిదిగో దీనిని దలపైఁ బెట్టుకొని ప్రమాణము చేయుము.

ఇం—సరే. కాని, మాలపల్లెలోనికి సాలగ్రామ మేల తెచ్చితివి?

మై—వారవనితాదాసుఁడనైననే నీగీతాకాలక్షేపముచేతనే పవిత్రుఁడ ననిపించుకొనుచున్నాను.

గీ. పేలు కురుపులు గల్గి సంపెంగనూనె
నున్న సానికీల్గంటు విటోపభోగ్య
మానటులె దుష్టచిత్తము హరికథోప
రివచనసహితమై జనప్రీతిఁ జెందు.

ఇం—అట్టిదిక్కుమాలిన వెలయాలు నీకెక్కడ లభించెను?

మై—అదిగాక.

గీ. శ్రీవరుఁడు స్నిగ్ధచర్మంబుచేత మనల
యందలియసహ్యతలఁగప్పె నటులె మనసు

పందలిపిశాచిని వరరుద్రాక్షమాల
లను విభూతిరేఖలఁ గప్ప మనకుఁ దగదె?

ఇం--(గీత నెత్తిపై నుంచికొని) గీతాశాస్త్రవేద్యుఁడైన శ్రీకృష్ణుని పాదారవిందములతోడు నేను రహస్యమును వెల్లడిచేయను.

మై--చాణక్యుఁడు జీవించియున్నాఁడు.

ఇం--సంతోషకర మైనరహస్యముచు జెప్పెదనంటివే!

మై--హరిహరీ! నీ కీవార్త దుఃఖకరమా?

ఇం--అతనిధన మంతయు నాశనముఁ జేసినందులకు వాకతనిచే నెంత శిక్షతటస్థించునో!

మై--ఏబాధలేకుండ నేను జేసెదను లెమ్ము.

ఇం--పోనీనాయనా! మా డెములో నున్న శ్లేషకవిత్వము చెప్పుదూదేకు వాఁడు చాణక్యుఁడు జీవించియున్నసంగతి నాతో విదివఱకే చెప్పినాఁడుసుమా!

మై--అయ్యయ్యో! వాని కెట్లు తెలిసెను?

ఇం--చెప్పెదను వినుము. కీరనాసిక మేనత్త కీమధ్యమునఁ గీళ్ళన్నియు బోళ్ళనలె వాచినవి.

మై--పాపము!

ఇం--దానిది కాదు. నాది. కుంటివైద్యుఁడు దానికీళ్ళకు దూదికట్టవల సినదని చెప్పినాఁడు. దూది తెమ్మని కీరనాస నన్ను రోజురోజును వేధించుకొని తిన్నది. ఏమిరా భగవంతుఁడా! అని యోజించితిని. మా మేనమామ తలగడ యొకటిమాత్రమె యింటిలో నిలిచి యుండెను. ఇల్లంతయుఁ బేనుకొరికినవాని తలవలె నుండెను.

మై--ఆతలగడ చేకించుటకు దూదేకులకవినిఁ బిలిపించితివా?

ఇం--శక్తికవి కాదు. శ్లేషకవి. తలగడపైఁ గుణ్డఁజింపుచు దాని రంధ్రము

లోనున్న చిన్నయుత్తరమును దీసి చదివెను.

మై--అదియెవరు వ్రాసినది?

ఇం--మామేనమామ. ‟ఉరినిఁబడయుచున్నాఁడ నీపురమునందు” అని చదివి ‟ఉరినిఁ బడయును” అక్కడకొక్కడయే కేకినాఁడు. ఉన్నాఁడనీపురమునందు'అని వేఱుచేసిఅక్కడ వేఱుగ నేకినాఁడు. ‟ఉరినిఁబడయనున్నాఁడ నీపురమునందు” అని తిరుగఁదోడి యేకి మీామేనమామ జీవించియున్నట్లీయుత్తరమే చెప్పుచున్న దనెను.

మై—(నవ్వుచు) ఇంతేగద!

ఇం—మామేనమామ యురి నెట్లు తప్పించుకొనెను?

మై—అతఁడు మురాచంద్రగుప్తులతోఁ బశ్చిమపాంచాలమునకు నంద రాజభటానీకసహితుఁడై పోయి యాదవసేనరాజును గాంచి యాతనితో నేమిమాట లాడెనో తెలియదు కాని యారాజు చాణక్య దాసుఁ డయ్యెను.

ఇం—అతనియొద్ద పురుషవశ్యమంత్ర మున్నది.

మై—నీయొద్ద స్త్రీవశ్యముఁగూడనున్నది.

ఇం—అటులైన నాకీవిచార మేమునకు?

మై— గీ. అతని వాక్యలహరి వితతకోపునినైన
శాంతమూర్తిఁ జేయఁ జాలునయ్య
నాగసారపుమృదులనాదము భీషణా
శీవిషముచు గునుకఁ జేయునటులె.

గీ. ఎట్టిసత్త్వఘనునైన నిట్టె ద్వేషోద్ధతుఁ
గానొనర్చు వచనకలన నతఁడు
చల్లనైన రాత్రిస్వామియూఖతతి భగ్గు
మనుచు మండఁ జేయు నర్కునటులె.

ఇం—ఈపనిని నేను జేయఁగలను. అందున కీవాడసాను లందఱును సాక్షులు. ఒక్కమాటఁ జెప్పుచున్నాను వినుము. ఆశచేతఁగాని యెవ్వరును స్వాధీనులుకారు. కొలఁదికాలముక్రిందట నేనొక వేశ్యకుఁ గంకణములిచ్చెదనని చెప్పి కొన్నిరోజులు వెఱ్ఱియాసపెట్టితిని.

మై—తుదకీయలేకపోతివా?

ఇం—ఒక్కటిచ్చితిని.

మై—కంకణములు రెండుండునుగదా!

ఇం—ఒక్కదానితోడనే నేత్రములఁ గావలసినన్ని కంకణములు పూర్తియయ్యెను.

మై—దౌడ విఱుగఁగొట్టి యేడ్పించితివా?

ఇం—ఆ. అఱగడియక్రిందటికంటె నిప్పుడు నీముఖమం దెక్కువ తెలివి గనఁబడుచున్నది. సానివీధిలోనున్న మాహాత్మ్యమే యిది.

మై—ఇందుశర్మా! ధనములేనప్పుడు నీకు వారకాంతలపై నింతయాశ యేల?

ఇం—ఓయి వెఱ్ఱివాఁడా! ఆశలేనియెడల సృష్టియే లేదుకదా!

గీ. ఆశ ప్రబలము భువిలోన నందుపైని
స్త్రీలపైనాశ యింతని చెప్పఁ దరమె?
ఆశలేకున్న జగతియే యనవసరము
సర్వమాశామయం బౌట సత్యమగును.

మై—నీవు సానికిఁ గల్పించినట్లే నీమేనమామయును యాదవసేనునికి గొప్ప యూశకల్పించినట్లు తోఁచును. అయినను నాకీవిషయమున నిశ్చయము తెలియలేదు.

ఇం—ఆయాశ యేదో నాకుఁ జెప్ప నక్కఱలేదు.

గీ. నిజధరణిఁ బాలనముసేయ నేర్పులేని
రాజు పరరాజ్యలక్ష్మికై భ్రాంతిఁ జెందు

గృహవనిత నేలఁజాలని రేవణ పర
కీయఁగని గుట్టు-గుటుకు గ్రుక్కి-ళ్ళు మ్రింగు.

మై--నందవంశచ్ఛేదముఁ జాణక్యుఁడు సేయఁగఁ దన్మగధరాజ్యమునందు యాదవసేనుఁడధిష్ఠింపవచ్చు నను నాశ యాతనికిఁ గలుగఁగ నే-

గీ. మిత్రిమరి యయ్యె, నరి ప్రాణమిత్రుఁ డయ్యె,
గనకకాంతావిలోలితత్మాధవునకు
క్షయరుజాన్వితునకు మాక్షికం బసహ్య
మగును, జితకాయ హితపదార్థ మగును.

అట్టి దురాశచే యాదవసేనుఁడు నందవధకార్యంబునఁ జాణక్యుని కుట్రలోనికిఁ జేరి యాతనిసిఁ జంపితిననియుఁ చంద్రగుప్తుని గారాగృహమందుంచితిననియు బ్రహ్మహత్యాఘము దనకు నేత్ర పీడాకరమయ్యెననియు జగన్నాథసేవకుఁ బోవుచున్న తన్నుదయపురమునఁ గలిసికొనవలెననియు నందరాజున కసత్యవార్తాసహిత లేఖను జాణక్యుని ప్రోత్సాహము చేనాతఁడు నందుని పేర వ్రాసెను.

ఇం—చాణక్యుఁడు నాకుఁగూడఁ దనమరణమునుగుఱించిన యుత్తరము వ్రాసెనే?

మై--నీ వక్షరజ్ఞానశూన్యుఁడవగుటచేత నదిపలువురకుఁ గనఁబఱతువనియు, మైలపట్టుదువనియు, నుత్తరక్రియలాచరింతువనియుఁ దన్మూలకముగఁ తనమరణవార్త యథార్థమని యుఱింతస్థిరపడుననియును నీకట్టి యుత్తరమును వ్రాసినాఁడు.

ఇం--ఉత్తరక్రియలనిన జ్ఞాపకమువచ్చినది. మరణమునొందనివానికొఱకు నేనుత్తరక్రియ లాచరించితినే! ఏమికావలసినది?

మై--మతసంబంధ మైనప్రాయశ్చిత్త మున్నదనియాలోచించుచుంటివా?

ఇం--ఏమతప్రాయశ్చిత్తమైనను వారవనితలు నాకుఁజేసిన ప్రాయశ్చి

త్రమునకుఁజాలను. అందుకొఱకు నే నాలోచించుచుండుట లేదు. కాని దానదక్షిణాదులందు నేను బ్రాహ్మణుకిచ్చినసొమ్మునుతిరిగి రాఁబట్టుకొనవచ్చునా లేదా అనియూహించుచున్నాను. కాని, మిత్రమా! చాణక్యుఁ డురిదీయఁబడుచుండఁగఁ దాము చూచితి మని రాజభటులే చెప్పినారే. వా రెట్లు మోసపుచ్చఁబడిరి?

మై.--మగధరాజ్యమంత్రి యగుచాణక్యుఁడు రాజద్రోహియగుటచే నురిఁ దీయింపఁబడునుగనుక చూచువారలందఱును రావచ్చునని తన రాజ్యమందంతటను యాదవసేనుఁడు చాటింపఁబంచెను. ఉరి రోజున ననేకలక్షలజనసంఘము చూచుచుండఁగఁ జాణక్యుఁ డురిస్థలమునకుఁ దన్నుఁ గొనిపోవు పుష్పభరితమైనశకటమును జాముపొద్దుండఁగ నెక్కెను. సాయంకాలమగువఱకు నూరే గించి చీఁకటిపడినతరువాత నురికంబములయొద్దకుఁ దీసికొని పోఁబడెను. జరిగినచిత్రమేమనఁగా బండికి రెం డర లుండెను. పైయరపైఁ జాణక్యుఁడు బహిరంగముగ నుండెనుగాని యడు గరలో నొకమూఁగవాఁడుంచఁబడెను. ఉరికాలమునందు రెం డరలకు మధ్యనున్న దారిగుండ చాణక్యుఁడు క్రిందియరలో నికిఁ దిగి యచటనున్న మూఁగవానిని పైకిఁ ద్రోసెను. సంజ చీఁకటిని వాఁ డురిదీయఁబడెను. చాణక్యుఁడు చచ్చెనని జను లందఱు మిన్నుముట్టనార్చిరి. తరువాత బండి తిరిగి కోటలో నికిఁ బోయెను. చాణక్యునికొఱకుఁ ద్రవ్వింపఁబడిన పాతాళ గుహలో నాతఁడు రేయుంబగళ్ళు నివసించుచున్నాఁడు. అతఁడు జీవించియున్నసంగతి రాజు, మఱియొకభటుఁడు, నీవు, నేనుఁ దప్ప మఱెవ్వరెఱుంగరు. నందరా జెవరిచేతఁ జంపబడె నని యిచ్చట వాడుకగ నున్నది?

గీ. ఏటులు వీరంచుఁ గొందఱవెఱ్ఱిమొగము
లందె వ్రాయఁబడును వీరి కనుభవంబు
సున్న యల్లరియెక్కువ సొమ్ముపోక
యపయశము రాక యట్టి సన్యాసియితఁడు.

గీ. కిక్కురన కన్నికొంపలఁ జక్కఁబెట్టి
రొక్క మెక్కువపోసిక చిక్కుచెదర
కడఁగి మడఁగి బైరాగిలా గన్నియుడిగి
నట్లుగా గొందరుందురే నట్టివాఁడ.

ఇం—నోరుమూసికొని యూరకుంటివేమి?

మై—వాఁగక నోరుమూసికొనుము.

[తెరలో]

ఇందుశర్మా! నన్ను నోరుమూసికొనుమంటివా? పట్టెడ యిచ్చెద నని చెప్పి ఛీ! సిగ్గులేదా?

మై—(తనలో)"ఇందుశర్మ" అని పిలుచుచున్నది. వీఁడే కాఁబోలును జాణక్యుని మేనల్లుఁడు. లేక మఱియొకరో తెలిసికొనెదను. ఈతనితో స్నేహమునకై వచ్చిన నాకీతనితో వైరమెందునకు? (ప్రకాశముగా) అయ్యా! నిన్నుఁ దిట్టుచున్నట్లున్న వా రెవరు?

ఇం—చెప్పెదను విను. ఈనాగికి—

[తెరలో]

ఇంతవఱకు నాగమణి. ఇప్పుడు నాగియయ్యెనా! జోగినైతిని గావున నీయ శక్తి లేదని చెప్పలేకపోతివా?

ఇం—మొదట దీనికిఁ బట్టెడ యిచ్చెదనని చెప్పి పదునాల్గురోజులు సహవాసము చేసితిని. ఐదారుదారములపట్టెడ కావలయునని చెప్పిన ది

మై—ఇప్పటికి నీయలేకపోతివా?

ఇం—ఇచ్చితిని. బహునేనుదారములుగల పదునాలుమూళ్ళపట్టెడనిచ్చితిని.
మై—(నవ్వుచు) అన్నిమూళ్ళపట్టెడ యుండునా?
ఇం—నవారుపట్టెడ.
మై—అదియెందులకు?
ఇం—ఇంటనున్న పదిమందికి గొంతుక కురిపోసికొనుటకుఁ జాలవలదా?
ఏమిచేయుమంటివి?

[తెరలో]

నీ మేనమామ గొంతుక కురిపోయుటచేత నతని వంశనాశనమై నది చాలదా?

మై—(తనలో) ఇతని మేనమామ చాణక్యుఁడని మఱింత నమ్మకము కలుగుచున్నది.
ఇం—ఆ. గడియకొక్కసానిగా నాఱునెల లిట
గడపినాఁడ విలువ నుడువరాని
భూవసతులు సతులముద్దుకాళ్ళకు దిగఁ
దుడిచివైచి పాఱఁదోచినాఁడ.
ఆ. గన్నలేదు బూటకములఁ గాలక్షేప
మింతదనుక నయ్యె నింక నేమి
గతి వెలసతిలేనియతఁడు భూధర మూల
పొత్తులేని కారుగిత్తవలెను.
మై—మీ తల్లిదండ్రులు జీవించియున్నారా?
ఇం—ఉండినయెడల నిప్పుడు నాపై ఖరిఁజూచి యాత్మహత్యఁ జేసికొన కుందురా?
మై—నీవువారకాంతావినియోగము చేసినదంతయుఁ బిత్రార్జితధనమేనా?
ఇం—కాదు. రాజమంత్రియగు మేనమామ సంపాదించినది.

మై—నీమామ చాణక్యుఁడేనా?

ఇం—జీవించియుండినప్పుడు.

మై—అమితధనసంపాదకుండును విశేష బుద్ధిమంతుఁడు నైన నీ మేన మామయొక్క పోలిక నీకెక్కడను గనఁబడదేమి?

ఇం—వీపుమీఁదనున్న దెదుట కెట్లు కనఁబడును?

మై—అది యేమి?

ఇం—తామర.

మై—తామరసోద్భవునిరాణి యగుసరస్వతితోఁ బ్రమాణముఁ జేసిన యెడల నీకు శుభకర మగునొకరహస్యమును జెప్పెదను.

ఇం—ప్రమాణము చేయవలెనా? మాలతియింటిలోనికళాశాస్త్రమును దీసికొనివత్తునా?

మై—వేశ్యాకాంతలగృహము సమీపముననే యున్నది. కావున నిమ్మళ ముగ మాటలాడుము. భగవద్గీత యిదిగో దీనిని దలపైఁ బెట్టు కొని ప్రమాణము చేయుము.

ఇం—సరే. కాని, మాలపల్లెలోనికి సాలగ్రామ మేల తెచ్చితివి?

మై—వారవనితాదాసుఁడనైననే నీగీతాకాలక్షేపముచేతనే పవిత్రుఁడ ననిపించుకొనుచున్నాను.

గీ. పేలు కురుపులు గల్గి సంపెంగనూనె
నున్న సానికీల్గంటు విటోపభోగ్య
మావటులె దుష్టచిత్తము వారికథోప
రివచనసహితమై జనప్రీతిఁ జెందు.

ఇం—అట్టిదిక్కుమాలిన వెలయాలు నీకెక్కడ లభించెను?

మై—అదిగాక.

గీ. శ్రీవరుఁడు స్నిగ్ధచర్మంబుచేత మనల
యందలియసహ్యాతలఁగప్పె నటులె మనసు

సందలిపిశాచిని వరరుద్రాక్షమాల
లను విభూతిరేఖలఁ గప్పు మనకుఁ దగదె?

ఇం--(గీత నెత్తిపై నుంచికొని) గీతాశాస్త్రవేద్యుఁ డైనశ్రీకృష్ణుని పాదారవిందములతోడు నేను రహస్యమును వెల్లడిచేయను.

మై--చాణక్యుఁడు జీవించియున్నాఁడు.

ఇం--సంతోషకర మైనరహస్యముఁ జెప్పెదనంటివే!

మై--హరిహరి! నీ కీవార్త దుఃఖకరమా?

ఇం--అతనిధన మంతయు నాశనముఁ జేసినందునకు నాకతనిచే నెంత శిక్షతటస్థించునో!

మై--ఏబాధలేకుండ నేను జేసెదను లెమ్ము.

ఇం--పోనీ నాయనా! మా షేమములో నున్న శ్లేషకవిత్వము చెప్పుదూదేకు వాఁడు చాణక్యుఁడు జీవించియున్నసంగతి నాతో నిదివఱకే చెప్పినాఁడుసుమా!

మై--అయ్యయ్యో! వానికెట్లు తెలిసెను?

ఇం--చెప్పెదను వినుము. కీరనాసిక మేనత్త కీమధ్యమునఁ గీళ్ళన్నియు బోళ్ళవలె వాచినవి.

మై--పాపము!

ఇం--చానిదికాదు. నాది. కుంటివైద్యుఁడు దానికీళ్ళకు దూదికట్టవలసినదని చెప్పినాఁడు. దూది తెమ్మని కీరనాస నన్ను రోజురోజును వేధించుకొని తిన్నది. ఏమిరాభగవంతుఁడా! అని యోజించితిని. మా మేనమామ తలగడ యొకటిమాత్రమె యింటిలో నిల్చియుండెను. ఇల్లంతయుఁ జేనుకొరికినవాని తలవలె నుండెను.

మై--ఆతలగడ నేకించుటకు దూదేకులవానిఁ బిలిపించితివా?

ఇం--వట్టికవి కాదు. శ్లేషకవి. తలగడపైఁగుద్దుఁజెఁపుచు దాని రంధ్రము

లోనున్న చిన్నయుత్తరమునుఁ దీసి చదివెను.

మై--అదియెవను వ్రాసినది?

ఇం--మా మేనమామ. "ఉరినిఁబడయనున్నాఁడ నీపురమునందు" అని
చదివి "ఉరినిఁ బడయను" అక్కడకొక్కటియే కేకినాఁడు.
ఉన్నాఁడనీపురమునందు' అని వేఱుచేసి అక్కడ వేఱుగ నేకినాఁడు.
"ఉరినిఁబడయనున్నాఁడ నీపురమునందు" అని తిరుగఁదోడి యేకి
మీమేనమామ జీవించియున్నట్లీయుత్తరమే చెప్పుచున్నదనెను.

మై--(నవ్వుచు) ఇంతేగద!

ఇం--మా మేనమామ యురి నెట్లు తప్పించుకొనెను?

మై--అతఁడు మురాచంద్రగుప్తులతోఁ బశ్చిమపాంచాలమునకు నంద
రాజభటానీకసహితుఁడై పోయి యాదవసేనరాజును గాంచి
యాతనితో నేమిమాట లాడెనో తెలియదుకాని యారాజు
చాణక్య దాసుఁ డయ్యెను.

ఇం--అతనియొద్ద పురుషవశ్యమంత్ర మున్నది.

మై--నీయొద్ద స్త్రీవశ్యముఁగూడనున్నది.

ఇం--అటులైన నాకీవిచార మొందనకు?

మై-- గీ. అతనివాక్యలహరి వితతకోపునినైన
శాంతమూర్తిఁ జేయఁ జాలునయ్య
నాగసారపుమృదులనాదము భీషణా
శీవిషమును గునుకఁ జేయునటులె.

గీ. ఎట్టిస్తబ్ధునైన నిట్టె ద్వేషోద్ధతుఁ
గానొనర్చు వచనకలన నతఁడు
చల్లనైనరాతిస్వామయూఖతతి భగ్గు
మనుచు మండఁజేయు నర్కునటులె.

ఇం—ఈపనిని నేను జేయఁగలను. అందున కీవాడసాను లందఱును సాక్షులు. ఒక్కమాటఁ జెప్పుచున్నాను వినుము. ఆశచేతఁగాని యెవ్వరును స్వాధీనులు కారు. కొలఁది కాలముక్రిందట నేనొక వేశ్యకుఁ గంకణములిచ్చెదనని చెప్పి కొన్నిరోజులు వెట్టియాసపెట్టితిని.

మై—తుదకీయలేకపోతివా?

ఇం—ఒక్కటిచ్చితిని.

మై—కంకణములు రెండుండునుగదా!

ఇం—ఒక్కదానితోడనే నేత్రములఁ గావలసినన్ని కంకణములు పూర్తియయ్యెను.

మై—దాడ విఱుగఁగొట్టి యేడ్పించితివా?

ఇం—ఆ. అఱుగడియక్రిందటికంటె నిప్పుడు నీముఖమం దెక్కువ తెలివి గనఁబడుచున్నది. సానివీధిలోనున్న మాహాత్మ్యమే యిది.

మై—ఇందుశర్మా! ధనము లేనప్పుడు నీకు వారకాంతలపై నింతయాశ యేల?

ఇం—ఓయి వెఱ్ఱివాఁడా! ఆశ లేనియెడల సృష్టియే లేదుకదా!

గీ. ఆశ ప్రబలము భువిలోన నందుపైని
స్త్రీలపైనాశ యింతని చెప్పఁదరమె?
ఆశ లేకున్న జగతియే యనవసరము
సర్వమాశామయం బౌట సత్యమగును.

మై—నీవు సానికిఁ గల్పించినట్లే నీమేనమామయును యాదవసేనునికి గొప్ప యాశ కల్పించినట్లు తోఁచును. అయినను నాకీవిషయమున నిశ్చయము తెలియలేదు.

ఇం—ఆయాశ యేదో నాకుఁ జెప్ప నక్కఱలేదు.

గీ. నిజధరణిఁ బాలనముసేయ నేర్పులేని
రాజు పరరాజ్యలక్ష్మికై భ్రాంతిఁ జెందు

గృహావనిత నేలఁజాలని రేవణ పర
కీయుఁగని గుట్కుగుటుకు గ్రుక్కిళ్ళు మ్రింగు.

మై--నందవంశచ్ఛేదముఁ జాణక్యుఁడు సేయఁగఁ దన్మగధరాజ్యమునందు యాదవసేనుఁడధిష్ఠింపవచ్చు నను నాశ యాతనికిఁ గలుగఁగ నే—

గీ. మిత్రమరి యయ్యె, నరి ప్రాణమిత్రుఁ డయ్యె,
గనకకాంతావిలోలితకన్మాధవునకు
క్షయరుజాన్వితునకు మౌక్తికం బసహ్య
మగును, జింతకాయ హితపదార్థ మగును.

అట్టి ద్రవ్యనాశచే యాదవసేనుఁడు నందవధకార్యంబునఁ జాణక్యుని కుట్రలోనికిఁ జేరి యాతనిసిఁ జంపితిననియుఁ జంద్రగుప్తుని గారాగృహమందుంచితిననియు బ్రహ్మహత్యాఘము దనకు నేత్రపీడాకరమయ్యెననియు జగన్నాథసేవకుఁ బోవుచున్న తన్నుదయపురమునఁ గలిసికొనవలెననియు నందరాజున కసత్యవార్తాసహిత లేఖనుజాణక్యునిప్రోత్సాహము చేనాతఁడు నందునిపేర వ్రాసెను.

ఇం—చాణక్యుఁడు నాకుఁగూడఁ దనమరణమునుగుఱించిన యుత్తరమును వ్రాసెనే?

మై--నీవక్షరజ్ఞానశూన్యుఁడవగుటచేత నదిపలువురకుఁ గనఁబఱతువనియు, మైలపట్టుదువనియు, నుత్తరక్రియలాచరింతువనియుఁదన్మాలకముగఁ దనమరణవార్త యథార్థమని మఱింతస్థిరపడుననియును నీకట్టి యుత్తరమును వ్రాసినాఁడు.

ఇం--ఉత్తరక్రియలనినజ్ఞాపకమువచ్చినది. మరణమునొందనివానికొఱకు నేనుత్తరక్రియ లాచరించితినే! ఏమికావలసినది?

మై--మతసంబంధమైనప్రాయశ్చిత్త మున్నదనియాలోచించుచుంటివా?

ఇం--ఏమతప్రాయశ్చిత్తమైనను వారవనితలు నాకుఁజేసిన ప్రాయశ్చి

త్తమునకుఁజాలను. అందుకొఱకు నే నాలోచించుచుండుట లేదు. కాని దానదక్షిణాదులందు నేను బ్రాహ్మణులకిచ్చినసొమ్ము నుతిరిగి రాఁబట్టుకొనవచ్చునా లేదా అనియూహించుచున్నాను. కాని, మిత్రమా! చాణక్యుఁ డురిదీయఁబడుచుండఁగఁ దాము చూచితి మని రాజభటులే చెప్పినారే. వా రెట్లు మోసపుచ్చఁబడిరి?

మై--మగధరాజ్యమంత్రి యగుచాణక్యుఁడు రాజద్రోహియగుట చేనురిఁ దీయింపఁబడునుగనుక చూచువారలందఱును రావచ్చునని తన రాజ్యమందంతటను యాదవసేనుఁడు చాటింపఁబంచెను. ఉరి రోజున ననేకలక్షలజనసంఘము చూచుచుండఁగఁ జాణక్యుఁ డురిస్థలమునకుఁ దన్నుఁ గొనిపోవు పుష్పభరితమైనశకటమును జాముప్రొద్దుండఁగ నెక్కెను. సాయంకాలమగువఱకు నూరేగించి చీఁకటిపడినతరువాత నురికంబములయొద్దకుఁ దీసికొనిపోఁబడెను. జరిగినచిత్ర మేమనఁగా బండికి రెండరలుండెను. పైయరపైఁ జాణక్యుఁడు బహిరంగముగ నుండెనుగాని యడుగరలో నొకమూఁగవాఁడుంచఁబడెను. ఉరికాలమునందు రెండరలకు మధ్యనున్న దారిగుండ చాణక్యుఁడు క్రిందియరలోనికిఁ దిగి యచటనున్న మూఁగవానిని పైకిఁ ద్రోసెను. సంజ చీఁకటిని వాఁ డురిదీయఁబడెను. చాణక్యుఁడు చచ్చెనని జను లందఱు మిన్నుముట్టనార్చిరి. తరువాత బండి తిరిగి కోటలోనికిఁ బోయెను. చాణక్యునికొఱకుఁ ద్రవ్వింపఁబడిన పాతాళగుహలో నాతఁడు రేయుంబగళ్ళు నివసించుచున్నాఁడు. అతఁడు జీవించియున్నసంగతి రాజు, మఱియొకభటుఁడు, నీవు, నేనుఁ దప్ప మఱెవ్వరెఱుంగరు. నందరా జెవరిచేతఁ జంపబడె నని యిచ్చట వాడుకగ నున్నది?

మై- (తెరలో) ఆహా ! ఏమి యీ వారకాంతయొక్క విలాసము !

ఆ. కంకణములు మొఱయఁ గర్ణపుష్పము లూఁగ
దండకట్టువంకితాఁకునఁ గుడి
కుచ మిటాత్రిగిల్లఁ గొలఁదిచపేటం బొ
సంగుటీవికనులఁ జల్లఁబఱచె.

మిత్రమా !

గీ. నెలఁత మృదులాంగుళుల మీట నీవు చెంప
సంపదాలీఢ మయ్యె శుష్కస్వరూప
కఠినకర్ణరుద్రాక్షసంక్రాంత మైన
యీదవుడకట్టిసాఫల్య మెన్నఁ దగునో !

ఇందు--చతురా !

తే. బ్రాహ్మణుని నిన్నుఁగోరిన పండితేంద్రు
నమితధనవంతునీతని నతులితోరు
లలితలావణ్యలీలాకలాపవతికి
నీకుఁ బతిగాఁగఁ దెచ్చితి నీరజాక్షి !

చతు- ఆహా ! ఇందుశర్మా ! పుణ్యాత్ముఁడవు ! స్వప్రయోజన ధురంధర వ్యాపారము నవస్థాభేదముచే వదలి పరోపకారపరాయణత నవలంబించితివా ?

మై—గీ. సౌమ్యవాక్యవిజృంభణ సరసమైన
నాదునాలుక శక్తిహీనతను బొందె
మొదట నినుఁ జూడ సర్వసంపూర్ణదర్శ
నాధ్యమాకన్ను మెఱుపుచే నైనయటులె.

గీ. ఇతఁడు నామిత్ర మగుటచే నింతవఱకు
నాహృదయసముద్ధతిఁ దెల్పె నాతి నీకు

చన్నుఁగవయుబ్బుసంపర్క-జన్యమైత్రిఁ
గంచుకముచాట నేరంబుగలదె? వెలఁది!

చతు-(అవికవైపునఁజూచుకొని పైటఁబాగుగ సవరించుకొనుచున్నది.)

మై—గీ. పైఁటసవరించితివైన నీపండితుండు
పడఁతి నీదాస్యముచు జేయఁ బనికిరాఁడె?
కాంత! సర్వశాస్త్రాంచల గ్రాహినైన
యేను చేలాంచలమెకొన నెటులుతగనో.

[సమీపించుచున్నాఁడు.]

చతు—(కొంచెము దూరముగఁ బోవుచున్నది.)

ఇం—(తనలో) వేషము వెట్టిదిగ నున్నదికాని గండ్రముండకొగుకే.

చతు—(నవ్వుచు) బ్రాహ్మణవర్యా! ఏమియీయసందర్భము. తలపై రాంకవమేమి? చెవులనుగుండలములేమి? మెడస్ఫటికమాల లేమి? దేహమున విభూతిరేఖలేమి? రసనను వేదాధ్యయన మేమి? వేశ్యపై వలపేమి? వెట్టిఁబడి వెంబడించుటయేమి?విప రీతవిద్వద్విట్ప్రాగ్రేసరుఁడవు!

ఇం—(అపవారించి) ఊదరఁగొట్టిన యరఁటికాయవలె మెత్తఁబడుచు చున్నది. వదలకు—

మై—గీ. వేషభాషలచేతనే వెలయు యశము,
మనసుఁ గన నెవ్వనికినైనఁ గనులులేవు,
బాహ్యరచనలచే దానిఁ బరిగణింత్రు
కాన శ్రోత్రియవేషంబుఁ బూనినాఁడ.

అయిన

సీ. బంగారుజలతారు రంగుచీరలనీయఁ
గలనంచు నెత్తిరాంకవము దెలుపు

హురుమంజిముత్యాల సరము లీఁగలనని
ప్రకటితస్ఫటికమాలికలు దెలుపు
నెప్పుడు నవరత్న హేమవార్తలఁ జెవి
లాలింతు నని కుండలములు దెలుపు
ఘనసారఘనసారకలితచందనచర్చ
సేవింతు నని భూతిసేవ దెలుపు
గీ. నధరమాధుర్యమును గ్రోలునపుడు మిగుల
పెంచ్చరికఁ జేయఁగల నని యిద్ధశాస్త్ర
చయసమధ్యయనగతరసనయు దెలుపు
శ్రోత్రియస్వరూపము వేశ్యశోభఁ గాంచె.

చతు—ద్విజోత్తమా! మీ రెక్కడనుండి దయచేసితిరి?

మై—నీవు నా యోగక్షేమము నడుగు శక్తిగలదానివై యడిగితివి కావునఁ జెప్పెదను. (కొన్ని యడుగులు వేసి సమీపించి) అక్కడనుండి యిక్కడను దయచేసితిని.

చతు—(నవ్వుచు, తలవంచుకొనుచున్నది.)

మై—ఆ. మోమునందు ముందు ముసిముసినగ వుద్భ
వింప శిరమువంచు వింతసొబగు
కనులపండు వయ్యెఁగా మొగ్గగుత్తి యు
ప్పతిల వంగుజాతిలతికవోలె.

నేను మళయాళదేశ బ్రాహ్మణుఁడను. ఈ గ్రామమునకు వచ్చి రెండుగడియలైనది. నాకు మొదటిమిత్ర మిందుశర్మ. నీవు ద్వితీయవు! ఈతనియింటనే యునికి.

చతు—ఇందుశర్మా! నీకిల్లుకూడ నున్నదా?

ఇం—ఈతఁడు వేయివరాలనిచ్చి తాకట్టును విడుదలఁ జేసెదనని చెప్పినాఁడు.

చతు-(తనలో) ఆకస్మికమిత్రుఁడగు వీనికే వేయివరహాల నీఁదలఁచిన యీవదాన్యుఁడు నాకేమియిచ్చునో! భట్టనాథుఁడు నాకుఁ జెప్పిన ప్రశ్నము ఫలించునుగాఁబోలు! (ప్రకాశముగా) మీ కభిమానశాస్త్ర మేది?

ఇం—కోకోక్తకము.

మై—మంత్రిశాస్త్రము.

ఇం—ఇంతవఱకీతఁడు మంత్రశాస్త్రపండితుఁడు. నీవలన సానిశాస్త్ర మునందు విద్వాంసుఁ డగును. రెండునుగలసి మంత్రిసాని శాస్త్రపాండిత్యముగఁ బరిణమించి యీతఁడు మీయమ్మనుఁ బోలియుండును.

[తెరలో.]

అమ్మాయీ! రమ్ము! మాటలవారేకాని మూటలవారుకారు.

చతు—అమ్మా. ఇప్పుడే వచ్చెదను.

మై—(అపవారించి) ఇందుశర్మా! ఈవరహాను దీసికొనివెళ్లి దాని గొంతుక కడ్డముగఁ బడవేయుము.

ఇందు—(అపవారించి) నాకుఁ గూడ నేమైన నిచ్చినయెడల తెక్కలు వచ్చిన నుసిపురుగువలె నేదీపికనోచేరి తిరిగివత్తును.

మై—(అపవారించి) ఇదిగో! నీవు దీనినిఁ దీసికొనుము.

(ప్రకాశముగా) ఇందుశర్మా! రాత్రిభోజనమునకుఁ బ్రయత్నము చేయవలెనుకాదా!

ఇం—ఔను. నేను బోయెదను. చతురా! దయ యుంచుము.

(ఇందుశర్మ పోవుచున్నాఁడు.)

చతు—మీరీగ్రామమున కేలవచ్చితిరి ?

మై—సర్వతీర్థములను జూచి తుదకుఁ గాశిలో యజ్ఞముసేయనెంచి--

చతు-(కోపముతో) నేఁడో రేపో పోవువాఁడకీకాలిసం కెలయెందునకు ?

మై—గీ. నరుఁడు రంభాపరీరంభణప్రియాశ
యాగకార్యం బొనర్చెడు నట్టిఫలమె
యిచట నాకు లభింపఁగ నింకయాగ
మేల? బాలమృగవిశాలలోలనేత్రి!

(కౌఁగిలించుచున్నాఁడు.)

చతు—ఇందుశర్మమాటలు తలఁచుకొన్న నాకు నవ్వువచ్చుచున్నది.

మై—ఏమనెను?

చతు—యజ్ఞము చేసెద నని నీవనఁగ జ్ఞప్తికివచ్చినది.

మై—నాయజ్ఞసంభాషణ మతనిమాటలనేమి జ్ఞప్తికిఁదెచ్చెను?

చతు--మఱేమియు లేదు. తానుగూడ నొకయజ్ఞమును జేయవలెనని యున్నదనియును నన్ను సోమిదమ్మఁగఁ జేసికొందుననియు వేశ్యామాతలను యజ్ఞపశువులుగఁ జేసెదనియును నాతోఁ జెప్పినాఁడు.

మై--అతఁడు కొంటె. పరిహాసప్రియుఁడు.

చతు--ఏమైననేమి? చెడిపోయినాఁడు. నిక్షేపమువంటి చాణక్యుని సొమ్మంతయుఁ దగులఁబెట్టినాఁడు.

మై--చాణక్యుఁ డన జ్ఞప్తికివచ్చినది. అతనికిని మురకును సంబంధమా?

చతు--పాపము. ముర బుద్ధిమంతురాలు. చాణక్యుఁడు నిర్దోషుఁడు. చంద్రగుప్తునికిఁ బట్టాభిషేక మగునని యెవఁడో చెప్పఁగ నసూయచేత నిట్టితంత్రము మాదేవి రాక్షసుని సాహాయ్యము చే పన్ని వారలను నాశనముచేయించెను. మొదట నీయంత్రమునాకుఁ దెలియనిచ్చినదికాదు. తరువాతఁ దానేచెప్పెను.

మై--(తనలో)ఎట్టిరహస్యము నిట్టి ముక్కు మొగ మెఱుఁగని నాతో నీవేశ్య చెప్పుచున్నది.(ప్రకాశముగా) చాణక్యుఁడు చంపఁబడెనుగాఁబోలు!

చతు--చాణక్యుఁడును, నందుఁడును నందహితుఁ డైనపాంచాలాధిపతి చేఁ జంపఁబడిరి.

మై——హరి హరీ! రాక్షసుఁ డెటు లున్నాఁడు?

చతు—నిరంకుశాధికారియై యున్నాఁడు. రాజబాలురకు సంరక్షురాలై సునందయే రాజ్యమును బరిపాలించుచున్నది. యుద్ధమందుఁ బాంచాలాధిపతి కపజయము కలుగు ననియు నాతనిరాజ్యముగూడ మగధరాజ్యమునఁ గలియు ననియు రాక్షసుఁడు చెప్పుటచేత మాదేవికిఁ బట్టఁజాలని సంతోషముగ నున్నది.

మై—పాంచాలాధిపతికి నందుఁడు మిత్రుఁడనిఁ చెప్పితివే? అట్టి మిత్రు నాతఁడేలఁ జంపెను?

చతు—ఆప్రశ్నము మాదేవిగారు రాక్షసు నడుగఁగ నాతఁడిట్లు చెప్పెను.

మై—ఎట్లు?

చతు—పాంచాలాధిపతి మురనుజూచి మోహించి దాని నుంచుకొనె ననియు, దానిప్రోత్సాహముచేతనే నందునిఁ జంపె ననియు రాక్షసుఁడు చెప్పినాఁడు.

మై—(తనలో) హరి హరీ! ఈమురవగాహమైన సందేహమును భేదించుటకు రాక్షసుఁ డీకల్పనము చేసినాఁడు.

(ప్రకాశముగా) ఏకకాంతాపేక్షవలన మిత్రులకెట్టియుపద్రవము లున్నవో చూచితివా?

చతు--ఆఁడుది బుద్ధికలిగియున్నఁ బ్రమాదమేమి?

మై--నిజమే. కానికినకాభిషేకముచేసిన ట్లుండుటమాత్రము కల్ల.

చతు--ఇంధుశర్మయింటిలోనేల? మనయింటనే నీవు నీసొమ్ము మొదలగునవి యుంచుకొనవచ్చును.

మై--(తనలో) యూపవర్ధనమును దూరముగ నొకచోటఁ బాఁతిపెట్టితిని. (ప్రకాశముగా) ఆలాగుననే. అయిన నిప్పుడు నాకుసొమ్మెందు కకు?

చతు--(తొట్రుపాటుతో)అట్లైన నింమశర్మయింటికొఅకంతసొమ్మెట్లు
లీయఁగలవు?

మై—మనయిష్టానుసారముగఁ గావలసినంత సొమ్మును మనము చేసి
కొనవచ్చును.

చతు—నాకు నీమాటలు తెలియలేదు.

మై-అయ్యో! వెఱ్ఱిదానా! రసవాదశాస్త్ర మని వినియుండలేదా?
రాగిని బంగారమును జేయఁగల సామర్థ్యము నాయొద్దనున్నది.

చతు—ఆ ఆ! నిజముగానే? నిజముగానే?

మై—సందేహ మేమి?

చతు—అట్లైన మనయిల్లంత బంగారమగునా?

మై—భగవదనుగ్రహముండినఁ గాదు వయేమి?

చతు—అట్టియనుగ్రహముండుటచేతనే నీపాదసేవ నాకులభించినది.
మాయమ్మాయి కెట్టిమగఁడువచ్చునో యని మాయమ్మ పల
వించినందునకు—

[తెరలో]

అమ్మాయీ! ఇఁక భోజనమక్కఱలేదా? మగనిఁజూచుకొనఁ
గనే కడుపునిండినదా?

మై-చతురా. నీవుపొమ్ము. నేనుగూడఁబోయి శీఘ్రముగ భుజించివత్తును.

చతు—తిరిగి శీఘ్రముగ వచ్చెదవా?

మై--రాకపోదునా?

చతు—ఎంతశీఘ్రముగ వచ్చెదవు?

మై—(ముద్దుపెట్టుకొని) ఇంత శీఘ్రముగ వచ్చెదను.

(నిష్క్రమించుచున్నారు.)

ఇది చతుర్థాంకము.

శ్రీ

ప్రచండచాణక్యము.

పంచమాంకము.

పాటలీపురమువీధి.

[ఇందుశర్మ, మైత్రేయుఁడు ప్రవేశించుచున్నారు]

మై—మనయిద్దఱియొక్కయసత్యకలహము చతుర నిజమని గ్రహించి నట్లేకద!

ఇం-సందేహమేమి? ఇంకను దానితో మఱికొన్ని సంగతులు చెప్పినాను.

మై—ఇప్పుడు చతుర యింటియొద్ద లేదేమి?

ఇం—కోటలోనికి వెళ్లినది. సునందతో నీసరికి మాటలాడుచుండును? ఈరాత్రి బహుశః కోటనుండి మనకు వార్త రావచ్చును.

మై—ఇఁక మనము తగుప్రయత్నములలో నుండవలెనుకాదా?

ఇం—సందేహమేమి? రమ్ము. పోదము.

(నిష్క్రమించుచున్నారు.)

(ఇది విష్కంభము.)

పాటలీపురము--అంతఃపురము.

చతు--భగవంతుఁ డనుకూలుఁడు కానియెడల నెవ రేమిచేయఁగలరు?

సునం-నట్టడవిని బలవన్మరణము నొందినభర్తకై యొకమూలగూర్చుండి యేడ్చుటకైన నవకాశము లేకుండ రాజ్యతంత్రనిర్వహణము కూడ నెత్తిపైఁ బడినది. ఏమిచేయుదును?

చతు—మీకుఁ దెలియనిదేమున్నది? ప్రపంచస్వభావమును మీరెఱుఁ
గరా? ఒకచెంపఁగన్నీరు. ఒకచెంపఁబన్నీరు. ఒకచెవి నసమ
సంగీతము. ఒకచెవి నశనిపాతము. ఒకకంటనిప్పులవ్వ. ఒకకంటఁ
గప్పురఁపురవ్వ. ఒకచేత నువ్వులు. ఒకచేతఁబువ్వులు.

సునం—క్రొత్తక్రొత్తమాటలు నేర్చుకొంటివి. ఎవరుచెప్పిరి?

చతు—నేను బైవారికిఁ బోకుండ నాభర్త నాకు వేదాంతమును జెప్పు
చున్నాఁడు.

సునం—కృష్ణపక్షమున నాకాశవీథిని దినదినాభివృద్ధిగ నక్షత్రసంఖ్య
గానఁబడినట్లు నీదేహమున రోజునకురోజు నూతనాభరణచయ
ము కన్పట్టుచున్నది. ఈనగలన్నియు నాతఁడిచ్చినవేనా?

చతు—మల్లికకుఁ బ్రసూనకలికాచయము వసంతుఁడుకాక మఱియెవ్వఁ
డీయఁగలఁడు?

సునం—అతఁడు విశేషసుందరుఁడా యేమి?

చతు—అచ్ఛశరత్కాలమేఘము వర్షించునా?

సునం—ఆ! ఈమధ్యమున నిన్ను మోసపుచ్చిన సుందరునివలెనే యంద
ముండురా? ఈతఁడునల్లగనుండునేమి? నల్లని బ్రాహ్మణుని నమ్మ
గూడదుసుమా!

చతు—అల్లొనేరేడుపండులోనేకదా విశేషరాగరసముండును.

సునం—వేశ్యయెడల విశేషానురాగముకలవాఁడు శుంఠసుమా!

చతు—పండితులతనియొద్ద శుంఠలు.

సునం—శుంఠలయొద్దనే పండితుఁడా? అయిన నతఁ డేశాస్త్రమునఁబండి
తుఁడు?

చతు—మంత్రశాస్త్రమున నఖండపండితుఁడు.

సునం—మనకోటలోనికి నతఁడెప్పుడు వచ్చినట్లు వినియుండలేదు. అతఁ

డాకరిధనము నపేక్షింపనంతటిధనాధికుఁడా?

చతు—వ్యవసాయిగడ్డికి యాచించునా?

సునం—బంగారమును బండించునా?

చతు—ఆ!

సునం—ఎటులు?

చతు—రసవాదశాస్త్రపాండిత్యముచేత.

సునం—బంగారమును చేయుచుండఁగ నీవుచూచితివా?

చతు—అనేకపర్యాయములు. ఈవిద్యను జాణక్యుని మేనల్లుఁడైనయిందు శర్మకుఁగూడఁ నాతఁడుపదేశించిన ట్లున్నది. కొలఁదికాలము క్రిందట నశనశూన్యత్వ మనుభవించినయాతఁడు తిరిగి శుక్ల పక్షమధుకోశమువలె పూర్ణుఁ డగుచున్నాఁడు.

సునం—నీవుకూడ నేర్చుకొనలేదేమి?

చతు—స్త్రీలయంతఃకరణము జల్లెడవంటి దని చెప్పినాఁడు.

సునం—రహస్యము లోపల నిలువఁబడదనియా! అల్పమైనవిజారిపోవును గాని గొప్పవి నిలుచునని చెప్పలేకపోతివా!

చతు—నిలిచినవేవో యవి పరిత్యజింపఁదగినవేయని యాతఁడనెను.

సునం—నీ కేమైన మంత్రములైనఁ జెప్పెనా?

చతు—జ్యాలతలేనివింటిని బాణసంధానమెటులో యజ్ఞోపవీతలతారహితులకు మంత్రోపదేశ మట్టిదఁట!

సునం—జ్యాలత లేనివి ల్లుండునా?

చతు—కావటిబద్ద. అది భారవహనోపయోగమే.

సునం—ఛీ! ఛీ! బ్రాహ్మణజాతికి సమబుద్ధి కలికములోనైకైనలేదుగదా! చతురా! విద్యాంసునితో స్నేహము వృత్తిచ్ఛేదకమైన వేదాంత గానముఁదప్ప మాఱియొందున నుపయోగించినదికాదా?

చతు--అబ్రాహ్మణులు నేర్చుకొనందగినది యొక్కటి యున్నదనియును దానిని నా కుపదేశించెద ననియును నాతండు వాగ్దానము చేసినాండు.

సునం--అది యేది?

చతు--ఎంతకాలమునుండియో మరణించినవారినైన నాతండు కనంబఱుపం గలండు. అట్టియద్భుతవిద్య యాతనికెట్లు వచ్చెనో; నాసని—

సునం—అతం డట్లు చేయంగ నీవు చూచితివా?

చతు—ఆ! చూచినట్లే.

సునం—అనంగా?

చతు--నేను జూడలేదు. కాని యిందుశర్మ చూచి నాతో చెప్పినాండు.

సునం—ఏవరిని?

చతు--ఈనడుమ క్షయరోగముచే మరణించిన యాతని ప్రియురాలగు శశిలేఖను.

సునం--నిశ్చయముగం జూచి చెప్పినాండా?

చతు--ప్రత్యక్షముగ.

సునం--అతనిమాటలు విశ్వసింపవచ్చునా?

చతు--అతండు విశ్వసింపందగినవాండు కాండు. కాని, యిప్పటియవస్థచే నాతనిని నమ్మవచ్చును.

సున--ఎట్లు?

చతు--ఆతనికిని నాభర్తకును మనస్పర్థలారంభమై యొకమాసము కావచ్చినది. ఇప్పటికిని పైకి హితులుగనే యున్నారు. అంతః కాలక్షేపములు మాత్రమున్నవి. ఒకరోజున ప్రసంగవశమున నా భర్త లేనిసమయమున నిందుశర్మ నాతో నిట్లనెను. ప్రచా రమును జేయువారు లోకమునం దనేకులున్నారు. ...

శాస్త్రప్రవీణు లనేకు లున్నారు. కాని మృతస్వరూపములను గనఁబఱచుటయందు మైత్రేయునికిఁ గలయప్రతిహత ప్రభావ మద్వితీయము. క్రిందటినెలఁ బరలోకగతిని జెందిన శశిరేఖను నాకుఁగనఁబఱచినాఁడు. ప్రత్యక్షముగఁ జూచినాఁడను. ఒడలు జల్లుమనిపోయినది. ఆహా! అతఁడు దైవసముఁడు." అనెను.

సునం—ఈమాట లాతఁడు నీతోడ ననుసరికి వారికిఁ గలహామారంభ మయ్యెనా?

చతు—ఆరంభమై నెలయైనది. ఈసంగతి నిన్నగాక మొన్ననే నాతోడ నాతఁడు చెప్పినాఁడు.

సునం—(ఆలోచించి) యథార్థమై యుండవచ్చును. కాకుండినయెడల నీమగఁడు సమీపమున లేనిసమయమున నిందుశర్మ యాతని నేలపొగడియుండును?

చతు—అదిగాక యెవనిపైనంతస్తాపమున్నదో యాతనినే యేలపొగడి యుండవలెను?

సునం—ఒకవేళ నీ వేమనుకొందువో యని నీభర్తనుస్తుతించియుండునా?

చతు—అదియెంతమాత్రమునుగాదు. దోషసహితుఁడగు నెంతవానినైన నెదుటనే దూషించు నిర్భయస్వభావముగలవాఁడెవ్వఁడు పరగుణమును బరోక్షమందే స్తుతించును. సాన్నిధ్యమందొకనిని స్తవముచేయువాఁడు పరోక్షమందు వానిని దూషించు స్వభావము గలవాఁడై యుండును.

సునం—కావున నిందుశర్మయొక్క మాటలను నమ్మకపోవుటకుఁ గారణమగపడకున్నది. చతురా! ఏవిధముగఁ గనఁబఱచినాఁడో యిందుశర్మనడిగి తెలిసికొంటివా?

చతు—ఒకపెట్టెయున్నదఁట! అఁట యననేల? నేనును జూచినాను.

ఆపెట్టెలో రెండుపెద్దయద్దము లున్నవి. ఆపెట్టెను మనయెదుటఁ బెట్టి మనము చూడఁదలఁచుకొనిన మృతస్వరూపము నాతఁడు ప్రత్యక్షము సేయునఁట!

సునం—చూడు! ఇది చిత్రమైన మోసమనుకొందును. ఆపెట్టెలోపలనున్న యద్దములలో దీపములచాటునఁ బ్రతిఫలించిన మనస్వరూపమును మనమే చూచుకొని మృతస్వరూప మనుకొందుమేమో! అదికాక తదేకనిష్ఠగ మనమేవస్తువునైనఁ జూడఁదలఁచుకొన్నయెడల నది మనకంటఁబడును. మనస్సునకట్టి శక్తి యున్నదని చెప్పుదురు. అదిగాక యిది కనుకట్టుకావచ్చును. లేదా యంజనమువంటిమోసము గావచ్చును.

చతు—అట్లు కాదు. అట్టిస్వరూపము మనలను జూచి నవ్వుటయు, సంజ్ఞలు సేయుటయు, మాటలాడుటయు గూడఁ గలిగియుండునని, యిందుశర్మ నాతోఁ జెప్పినాఁడు.

సునం—అటులైన నత్యాశ్చర్యకరము. ఆతఁడు భూలోకనలినసంభవుఁడని చెప్పవచ్చును. మనమడిగిన ప్రశ్నముల కుత్తరములు చెప్పునేమి? అమితాద్భుతము! చతురా! ప్రియవిశ్లేషదుఃఖతలకిది యమితాశ్వాససాధనము సుమా!

చతు—విగతజీవులకుఁ దాత్కాలికసంజీవినీలత యగునీవిద్య తద్బంధువులకు హృదయతాపనివారణచణసుధాధారకాదా?

సునం—నాకా బ్రాహ్మణునిఁ జూడవలెనని యున్నది.

చతు—ఆతఁడు మరణించిన తరువాతనా?

సునం—చతురా! పరిహాసము కాదు. నాప్రాణనాథునిపునర్దర్శనము నాకు లభింపఁజేయఁగల యాబ్రాహ్మణు నిప్పుడే చూడ గోరుచున్నాను. ఆచక్రవర్తిదర్శనము నాకు దుఃఖనివార

మగుటయే కాక యీమహానుభావుని జూచుటవలన నాకుఁ బాపనివారణముకూడ నగును. ఉభయతారక మగునీపని నేల చేయఁగూడదు ? అతఁ డిక్కడికి వచ్చునా ?

చతు—మహారాజ్ఞిగారిసెల నైన రాకుండునా ? ఆయంశమునుగుఱించి నాకు సందేహము లేదు. కాని—

సునం—మఱి దేనినిగుఱించి ?

చతు—రాక్షసున కీసంగతిని దెలుపుటను గుఱించి.

సునం—అతనితో నేలచెప్పవలెను ? రాజకార్యములయందాతని యాలోచనముగాని యిట్టికుటుంబవిషయములలో—

చతు—మంత్రియాలోచన మనవసర మనియే నాకును దోఁచుచున్నది.

సునం—అదికాక యాతనితో నీసంగతి చెప్పిన నంగీకరింపఁడు.

చతు—అంగీకరించుట కతని కేమియవశ్యము ? నందరాజేంద్రునిఁ జూడవలెనని యాందోళన మాతనికుండునా ?

సునం—ఉన్నదనియే యెంచుము. ఈబ్రాహ్మణుఁ డెవఁడో మోసగాఁడని పెదవి విఱిచి మనయత్నమును నిష్ఫలముచేయఁ గలఁడు. అతనితల యెంత పెద్దదో గుండెకూడ నంతపెద్దది. ఆతఁడు చాణక్యునితో సమమైనబుద్ధికలవాఁడే కాని, చాణక్యుని సాహసము, శౌర్యము, క్రౌర్యము నీతనియొద్ద లేవు. నాకాశ్చర్యమైనది. చాణక్యుఁడు చచ్చిన ట్లిప్పటికి నాతనికి సంపూర్ణమైనసమ్మకము లేదని యాతఁడు నిన్ననే నాతోఁ జెప్పినాఁడు.

చతు—మామిడిపండునకు జీడివలె మహాబుద్ధిమంతునకొక వెఱ్ఱి యుండతప్పదు.

సునం—ఇదివఱకు వేలకొలఁది చారులను బాంచాలదేశమునకుఁ బంపి

నాఁడు. చాణక్యునిజాడ లేశమైన లేదని యందఱు నైకకంఠ్య
ముగఁ బలికిరి. కాని, యింకను చాణక్యుఁడు జీవించియుండు
నేమోయని సందేహపడుచున్నాఁడు. మనసేనలు యాదవసై
న్యమునుమార్గాని రెండు స్థలములందు జయించెననియు
నందవధకార్యమున యాదవసేనుఁడు చేసినద్రోహమున కాత
నిసేనాధిపతులందఱు నాతని నెల్లక మనలనుఁ గలిసిరనియు
నమితోత్సాహమునఁ జెప్పుచు నింతలోఁ జాణక్యుడు జీవించి
యుండునేమో యనునను మానము మనసునకుఁదగుల మాంస
ముచేఁ గ్రుచ్చఁబడినగాలమును మ్రింగినచేఁపవలె బాధ
నొందెను.

చతు—ఇంత యనుమానము గలవాఁడు మనమీయింద్రజాలముఁజూడ
నొప్పుకొనునా?

సునం—ఒప్పుకొనఁడు. ఆతనితోఁజెప్పనేల ? ఆతఁడువలదననేల?
ఆతనిమాట మనము వ్యతిరేకింపనేల? అందుపై నాతఁడిబ్బంది
పడనేల? ఎందుకనకీయనవసరమైనక్షోభము? నీవు వెళ్లి నీపతిని
దీసికొనివచ్చెదవా?

చతు—అభ్యంతరమేమి? (పోఁబోవుచున్నది)

సునం—చతురా! ఆఁగు. మన మొకసంగతి యాలోచించుకొనవలసి
యున్నది.

చతు—సెలవీయవలెను.

సునం--ఒకవేళ యీబ్రాహ్మణుఁడు మోసకాఁడైనయెడల మన కేమి
నష్టమున్నది?

చతు--మనరాజేంద్రునిఁ జూపించినయెడల మనకు సంతోషమే, లేదా,
నడునడు శాపనయ్యాయని యవతలకు సాగనంపివేయుదము.

ఇంతేకాని నడుమ మన కేమి యుపద్రవ మున్నది.

సునం--అవును; నీవు పోయి అతనిని దీసికొనిరమ్ము. అతఁడొక్కఁడే రావలెనుజుమా!

చతు--చిత్తము. (పోవుచున్నది)

సునం--పెద్దలతోఁగలసిన నందరాజవరుని నేనీరాత్రి సపుత్రకముగ దహింపఁగలను.

చతు--(ప్రవేశించి) ఆతఁడొక్కఁడును రాలేననుచున్నాఁడు.

సునం--ఎందుచేత?

చతు--వేసవికాలపుగొల్ల భామపురుగువలె నున్నయాతఁడు--

సునం--పొడుగుకాళ్లచే మఱింతశీఘ్రముగ రావచ్చునే.

చతు--బరువైనపెట్టెను వీఁపుపైన మోసికొనిరాలేనని మనవిచేసికొను చున్నాఁడు.

సునం--అట్లయిన నత్తగుల్లవలె మెల్లగరమ్మని చెప్పుము.

చతు--తమకంగీకారమైనయెడల శిష్యునిచేఁబెట్టెను—

సునం--శిష్యుఁడిందుశర్మకాఁడా?

చతు--ఔను. అతఁడు కోటలోనికి వచ్చువాఁడే!

సునం--సరే. పోయి శీఘ్రముగ రమ్మని చెప్పుము.

(చతురపోవుచున్నది.)

సునం--విశ్వాసఘాతుకుఁడును మిత్రద్రోహియు నగు యాదవసేనుఁడు యుద్ధమందు మాచే జయింపఁబడుఁగాఁక! మగధరాజ్యాధీశుఁడు పాంచాలరాజ్యలక్ష్మిని నూతనవధువుగఁ జేసికొనుఁగాత! నంద ఖండనపాపభూయిష్ఠుఁ డగుపాంచాలాధిపతిసతి నూతనవిధవగఁ జేయఁబడునుగాఁక! నాప్రథమపుత్రుఁ డగు కృష్ణనందుఁడు సపాంచాలకమగధరాజ్యమున శీఘ్రకాలములోఁ బట్టాభిషిక్తుఁ

డగుచు నష్టైశ్వర్యములతో నష్టసోదరులతో నిశ్చలస్వాస్థ్యము నుభవించునుగాత!

[తెరలో]

ఓసీ ! నీయిల్లు వల్లకాడుకాను. అమ్మో! అమ్మో! బావురు పిల్లియొకటిచిలుకలయొక్క పెద్దపంజరమునఁదూఱి యన్నిచిలుకల గొంతుకలను గొఱికివైచినది.

సునం—అయ్యయ్యో! శుభమునుకల్పించుకొనఁగ నశుభవాక్యములు వచ్చినవి. కౌశికీ! చిలుకల నన్నిటినిఁ జంపినపిల్లి యిప్పు డెక్కడ నున్నది?

[తెరలో]

పంజరమున నుండి మధ్యపీఠమునఁ దూరుచున్నది.

సునం--ఆహా ! తుచ్ఛుఁడైనచంద్రగుప్తుఁడు నిటులే నందవంశనాశనానంతరమునఁ దక్షకవంశ రాజ్యసింహాసనముపైఁ దూర్చుండఁ దలఁచుకొనినాఁడుకదా! బాలిశాధముఁడు. చాణక్యవధచే నిప్పటి కాయుపద్రవము దాఁటినదికదా!

[తెరలో]

దాఁటలేదు. దాఁటలేదు.

సునం—ఆ. ఆ. ఆ! ఇదియేమి? హా! చంద్రగుప్తుఁడు చచ్చెననియమ్మ తోపమానవాక్యములు నాచెవిని బడవయ్యెనుగదా !

[తెరలో]

పడుటమాట యబద్ధము. ఈమాత్రపుబరువున కేపడెదనా? ఇంక నొకద్వారముదాఁటినఁగాని యంతఃపురములోనికిఁ బ్రవేశింపమా యేమి?

సునం—"కడపటిద్వారము దాఁటితిమా?" యని పేటికాభారవహాన

క్లిష్టుఁడైనయిందుశర్మ యచటఁగ దాఁటలేదు దాఁటలేదని చతుర ప్రత్యుత్తర మిచ్చుచున్న దేకాని భయకారణ మేమియు లేదు. అవయవమునఁ గురుపు వేయ నది మాటిమాటికి రేఁగినట్లు మన సునఁగలుగు బాధ ప్రతిస్వల్పాంశముచేతను వృద్ధియగును.

[తెరలో]

అమ్మా! రావచ్చునా?

సునం--ఆహా! రావచ్చును.

[చతుర, మైత్రేయుఁడు, పెట్టెనుమోసికొని యిందుశర్మ ప్రవేశించుచున్నారు.]

మై—జయము. జయము. మహారాజ్ఞీమణీ!

ఇందు--(పెట్టెదింపుకొని) అమ్మా! అబ్బా! పురుషప్రసవవేదన! అమ్మా! జయము జయము!

సునం—ఇందుశర్మా! కోటలోనికివచ్చుటయే మానివేసినావఁట!

ఇందు—అమ్మా! ఎందుకు! మామామకోటలోనుండఁగ రావలసిన వాఁడనేకద!

సునం—ఇప్పుడుమాత్రము మీమామ కోటలోనున్నాఁడని వచ్చితి వా? ఏదోయొకవంక.

ఇందు--పూజ్యుఁ డయినయీమహానుభావుఁడు నాకు గురువగుటచేత వీరితో వచ్చితిని.

చతు--పెట్టెనుమోసికొని.

సునం—చతురా! ఆపెట్టెలో వింతయేకాదా మనము చూడవలసినది ?

చతు—చిత్తము.

సునం--సరే. నీవాయనతో నాయభిప్రాయమును జెప్పుము.

మై—అమ్మా! స్వప్రతాపకథన మకర్తవ్యమైనను దూరదేశాగతుఁడ నైన నాయెడల క్షమార్హ మగునుగాక!

సునం--మీయుదంత మంతయుఁ జతురవలన వింటిని. మీరుమహాను భావులరు. అనేకవిద్యాపారంగతులరు. మీవిద్యానైపుణ్య మంతయును గనిపెట్టుటకు మా కవకాశము లేదు. మన్నింప వలెను. చతురా! చెప్పవలసిన దేదో చెప్పుము.

చతు--అయ్యా!

ఇందు—“అయ్యా” యనదవేల? “ప్రాణనాథా” యనిపిలువుము.

చతు—ద్విజశిఖామణీ!

ఇందు—ఆ! ఎందునకు?

చతు—నిన్నుఁ బిలువలేదు. నీకు శిఖామణియోగ్యతకూడనా!

ఇందు—నీతోపాటు. నీతోపాటు.

మై—చతురా! ఏమిచెప్పఁదలఁచితివో చెప్పుము.

చతు—మగధమహారాజ్యసింహాసనమహామణియు, సునందాప్రాణవల్లభుఁడును, భాగ్యవంతుఁడునగు—

సునం--ఆమాటయేల? భాగ్యవంతుఁడేయైనయెడల సతీసుతామాత్య బంధుభృత్యసేవితుఁడై యంతఃపురమున మరణించును గాని కారడవిలో విశ్వాసఘాతుకుఁడైనహితునిచేఁ బొడువఁబడి ఘోరమరణమునొందునా?

ఇందు-ఆ. వె. ఇంటిలోనిమరణ మింతులకును బాలు
రకును దగును గాని రాజవరుల
కటవి యుద్ధభూములం దరికరముల
నీల్గ భాగ్య మడవిమృగములట్లు.

చతు—నందరాజేంద్రు నిప్పుడు మీరు కనఁబడుపవలెనని మాదేవి గారు కోరుచున్నారు.

ఇందు--రాజేంద్రునిఁగాదు. రాజేంద్రస్వరూపము నన్ను చెప్పవలెను.

మై--ఆ. వె. బ్రహ్మవిష్ణుశంకరముఖబృందారకు
లైన మంత్రబద్ధులైనయప్పు
డిటకు వందభూపుఁ జేలరాకుండును?
కాని యొక్కమనవి గలదు తల్లి!

సుశం--వినుట కవకాశముఁ గలిగియున్నాను.

మై--గీ. బ్రహ్మముఖజములు మంత్రములు బ్రాహ్మణాన్వ
యంబు మంత్రంబు ద్విజసాక్షికంబుగాన
మొదట మంత్రంబుచే నొక్క భూసురేంద్రుఁ
జూపునాచారమున్నదో సుగుణరాశి!

గీ. ద్విజునిఁజూపువాలాయము దీఱు వెనుకఁ
జూడఁగోరినయందఱఁ జూపువాఁడ
మొదట విఘ్నేశసేవరకా పిదపఁ గాని
చేయఁదలఁచినకార్యంబు చేయఁదగునె?

గీ. ఇతనిఛాందసతను క్షమియింపుమమ్మ!
ఎవనినైన నొక్క ద్విజుని యెంచవమ్మ!
అట్టె కనుమూసి తెఱచినయంతలోన
నతనిఁ జూపించి పిదప నీపతినిఁ జేర్తు.

సునం--ఆచార మేలదాఁటవలెను? అలాగుననే కావచ్చును-చతురా!
మనము చూడఁదగిన బ్రాహ్మణుఁ డెవఁడున్నాఁడు?

చతు--నాకెవ్వరును స్ఫురించుటలేదు.

సునం--ఇందుశర్మా! వచ్చినబ్రాహ్మణు నెవరినైనఁ బేర్కొనుము.

మై--ఆతఁ డెందులకు మీరే కోరుఁడు.

సునం--అయిననేమి? ఇందుశర్మా! ఎవరినైనఁ గోరుము.

ఇందు--నాతంత్రిని నాకుఁ జూకవలెనని యున్నది. కాని నేనుబుట్టక

ముందే మరణించినయాతని నే నానవాలెఱుఁగను. మీరంత కంటె నెఱుఁగరు. ఎవరినో యొకరిని జూపించి యితఁడే మీ తండ్రి యనిన మనము కాదని యెట్లుచెప్పఁగలము?

సునం--చతురా! ఇన్నియాలోచన లెందుకు? ఇతని మేనమామయగు చాణక్యునిమాట మనము మఱచిపోయినాము. మరణకాల మందైనను మఱవఁదగనిచాణక్యుఁ డిప్పుడు మఱపునకు వచ్చె నేమి చెప్పుమా!

చతు--అమ్మా! నందరాజదర్శన సంభ్రమాచ్ఛాదిత మైనమీహృద యమున నున్నచాణక్యుఁడిప్పుడు పెట్టెలోనున్న త్రాఁచుపాము వలె నడఁగియున్నాఁడు.

సునం--బ్రాహ్మణోత్తమా! చాణక్యునిఁ జూపుము.

మై--చిత్తము.

సునం-(నవ్వుచు) ఇందుశర్మా! నీవు సంకల్పసిద్ధుఁడవు. మీ మేనమామ లేకుండఁ గోటకురానంటివి! ఇప్పు డాతఁ డిక్కడికివచ్చును. నీ వున్నకోటలోనికేకాని రానని మీమామకుఁగూడ శపథమున్న ట్లున్నది.

మై--ఇందుశర్మా! నీ వీపచ్చడమును నీపెట్టెచుట్టునుబట్టుము.

ఇందు--చిత్తము.

మై--గీ. అఖిలనాశనమృత్యుదేవా! జయంబు
వహ్నిమరుదింద్రసోమాఖ్యభవ్యులార!
మీరు చాణక్యునకు దీప్తి యీయు పాత్ర
యెడ లొసఁగి తెచ్చెదరుగాక వడిగనిటకు.

ఓచాణక్యా!

గీ. కంజమిత్రుఁడు నినుఁ బూతగాత్రుఁ జేయు!
మాతరిశ్వుఁడు జీవప్రదాత యగుత!

రమ్రిఁ డిచ్చుత భాగ్య మారోగ్యవృద్ధి
యముఁ డొసంగుత ధర్మసమ్యక్సమృద్ధి.

ఓచాణక్యా!

గీ. చీఁకటిని బాసి వెలుతురుఁ జేరవయ్యా!
ముడుచుకొని యుంట మాని సంపూర్ణదేహ
లలితవైభవయుతుఁడవై నిలువు మయ్యా!
లెమ్ము లే లెమ్ము చాణక్య! లెమ్ములెమ్ము.

(పైపచ్ఛడము తీసివేయఁగ లోన శిరముపై నొకముసుఁగుతోఁ జాణక్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.)

సువం—బాగుగఁ గనఁబడుట లేదు. ముసుఁగు పైచినయావస్త్రమును కూడఁ దీసివేయుము.

చతు—అమ్మా! నాకు గుండెలు తల్లడిల్లుచున్నవి. ఆవేళ్లచాణక్యునివే!

సునం--భయమేమి?

మై--మీరందఱును నిమ్మళముగఁ జేతులు తాటించుచు "చాణక్యా చాణక్యా"! అనవలెను.

అందఱు—(అటులచేయుచున్నారు.)

మై--చాణక్యా! చాణక్యా మర్థూ! మర్థూ!

(పైముసుఁగుఁదీయఁగఁ జాణక్యుఁడగపడుచున్నాఁడు.)

చతుర--అమ్మయ్యో! అమ్మయ్యో! (గడగడ వడఁకుచున్నది.)

సునంద(అపవారించి) ఓసీ!పిఱికిదానా! ఎందులకుభయము? కన్నులు తెఱువుము. మనచే గొంతుకోయఁబడిన మహాబుద్ధిమంతుఁడైన చాణక్యుఁడేకదా! సజీవుఁడై యుపకారముచేయఁ జాలనివాఁడు చచ్చి యేమిచేయఁగలఁడు? ఊరుటిలుఁడు జీవించియున్న యెడలఁ జంద్రగుప్తుని కీతనిసాహాయ్యమునఁ బట్టాభిషేక మగునేమో యని

మన కనుమాన ముండెనుకదా! చతురా! భయపడకు. అటు చూడుము. ఆహా! నీవెనిమిటి దైవసముఁడు. దైవాధికుఁడని కూడఁజెప్పవచ్చును. భగవంతుఁడే--ఉన్న యెడలఁజూమా—తిరిగి చాణక్యుని సృష్టిచేయఁదలఁచినయెడల నింత బింబప్రతిబింబ భావానుగుణముగఁ జేయఁజాలఁడేమోసుమా!

చతు--(వణఁకుచు) అమ్మయ్యో! నాకు దడయెత్తుచున్నది.

మై--ఇందుశర్మా! చతురను జూడు.

ఆ. వె. పెట్టెలోననుండి యిట్టిచాణక్యుఁడు
పైకిరాఁగఁ జతుర వడఁకు భీతిఁ
బుట్టలోననుండి యిట్టెనిల్వునలేచు
త్రాఁచుఁ జూచునట్లు దారిగాఁగ.

ఇందు--చతురకననేల? నాకే భయమువైచుచున్నది? "అగస్త్యంకుంభ కర్ణంచ। శమీంచబడబానలం। ఆహార పరిణామార్థం। స్మరామిచ వృకోదరం." (చదువుచున్నాఁడు.)

మై--ఇందుశర్మా! మందాగ్నికిఁజదువుమంత్ర మిప్పుడుచదువుచుంటి వేల?

ఇందు--మందాగ్నికి మామగారికి మంత్ర మొక్కటేకాదా!

(వడఁకుచున్నాఁడు.)

సుమం--మాంత్రికుఁడా! నీప్రభావ మద్వితీయము. మిక్కిలి మెచ్చితిని. వెలుతురును నీడయుఁ గలియుటచేత నిర్మింపఁబడిన విగ్రహమునకు లేని గ్రహణశక్తి దీనికుండునా?

మై--గీ. స్థూలసూక్ష్మశరీరముల్ గూడియొకటి
నుండునపుడుగ్రహణశక్తి యుండకున్నె?
వారివాతసంయోగవిభ్రాజిబుద్బు
దమునకు మనల గ్రహియింప దక్షిమలేదె?

చతు--అమ్మా! చాణక్యు నీతఁడు చేఁతపెయ్యగఁ జేయలేదుకద!

సునం--చతురా! నీకిప్పుడు భయము కొంచెము తగ్గినదని తెలియుచున్నది.

(చాణక్యుని సమీపించుచున్నది.)

చతు—అమ్మా! దగ్గఱకు వెళ్లవలదు. అయ్యయ్యో! వెళ్లుచున్నారేమి? ఆతనివలన నేమియుపద్రవము కలుగునో!

సునం—(చాణక్యుని సమీపించి) ద్విజశిఖామణీ! బుద్ధిమంతుఁడా! బ్రహ్మచారీ! మంత్రిశేఖరా! నానాథుఁ డగునందరాజేంద్రుండు నిన్ను నిండుకొలువున జుట్టుచేతఁబట్టుకొని యూఁపి యూఁపి విడువఁగ వీడిపోయిన కేశపాశమును ముడివైచుకొనకుండనే చచ్చితివేమి? ఛీ! నీతోనేమి? భూసురేంద్రా! ఇఁక నాకు నందరాజేంద్రునిఁ గనుపఱుపుము.

చాణ--(పెట్టెలోనుండి వెలికిదుమికి) నందరాజును నీకుఁ గనుపఱుపవలెనుగాదా!

ఆ. అతనివలన నేమియగు? నందతుచ్ఛుని
నీకు నీసుతులకు నిమిషమాత్ర
మునను చూపవచ్చితిని నేను జచ్చితి
ననుచు ముఱియుముఱుపు లడఁగు నిపుడు.

చతు--అయ్యయ్యో! అయ్యయ్యో! ప్రాణనాథా! ప్రాణనాథా! మంత్రముపసంహరింపవయ్యా! అయ్యో! ఉపసంహరింపయ్యా!

(కాళ్లపైఁబడుచున్నది.)

మై--ఉపసంహార మొనర్చుటకిది మంత్రముకాదు. సంహార మొనర్చుటకుఁ జేసిన తంత్ర మిది.

చాణ—ఇందుశర్మా! తలుపు లన్నియు లోపలివైపున గొండ్లెములు వైచితివి కాదా?

ఇందు--ఇదివఱకే జాగ్రత్తపడినాను!

చాణ--మైత్రేయా! అంతఃపురద్వారరక్షకులగు ముసలివాండ్ర నిద్దఱినీ కత్తితోఁ గంఠములు కోసిరమ్ము. లోనిధ్వని విని వారు కేకలు వేయఁగలరు.

మై--చిత్తము (పోవుచున్నాఁడు.)

చాణ--హా! సునంద! హా మాయలాఁడి!

గీ. ననుఁ బరిభవింపఁ, జంద్రగుప్తుని హరింప,
మురను బంధింపఁ, బన్నినదురితమాయ
కాదిశక్తి వయినవిరాడాకృతివిగ
దా! పరమనీచ! ద్రోహిణి' పాపచిత్త!

ఇందు—ప్రకృతినుండి గుణత్రయం బుద్భవించిన ట్లీమెవలన నపకారత్రియము పుట్టెను.

సునం--(తనలో) ఈతఁడు చాణక్యుఁడగుట నిశ్చయము. మాయోపాయమున జీవించి యిటకువచ్చినాఁడు. ఇఁక సంఘమరణము తప్పదు. రక్షించువాఁడెవ్వఁడును సమీపమున లేఁడు. దైన్యముచే బ్రార్థించిన వినువాఁడు కాఁడు. ప్రార్థించుటకూడ నేనెఱుఁగను. పట్టుదలయే ప్రధానముగఁ గలవాఁడు. (చతురవైపు దిరిగి ప్రకాశముగా) ఛీ! పాంసులా! ఛీ! కులటా! ఈచండాలురందఱి తంత్రమున నీవుఁగూడఁ జేరి నాకొంపఁ దీసితివా? కృతఘ్నురాలా! రాణికంటె ఱంకుమగఁ డెక్కువయ్యె నేమి ?

(తన్నుచున్నది.)

చతు—(కాళ్లపైఁబడి) అమ్మా! అమ్మా! నేనేకర్మమెఱుఁగను. వీరిద్దఱు నన్ను మోసపుచ్చినారు. అయ్యో!(ఏడ్చుచున్నది.)

సునం—నీమాంసము నీమాదిగవానికి విక్రయించుకొంటివి చాలదా?

ఇఁక నాకొడుకులమాంసముకూడ నీకటికవానికి (చాణక్యుని జూపి) విక్రయించి కడుపు నిండించుకొన నుంటివా ?

(తన్నుచున్నది.)

చాణ—నేను గటికవాఁడ నెట్లనైతినో చెప్పెదను—

గీ. నందుఁ డనుదున్నపోతు నానంద మెసఁగ
గండకండలుగాఁ గోసి కాకులకును
గ్రద్దలకును డేగలకును రామబంధు
వుల కెగరవైచి పగఁదీర్చి వెడలినాఁడ.

సునం—ఆ. ఆ. హా హా! హా హా! (గుండెలు కొట్టుకొనుచు) ఓరీ బ్రాహ్మణాధమా! ఓరీ రాజద్రోహీ! నీవేనటరా నానాథు నటనీస్థలమునఁ జంపిన క్రూరాత్ముఁడవు.

(ఏడ్చుచున్నది.)

చాణ—క్రూరాత్ముఁడనేమి! ఆఁ!

గీ. మురకు నాకును గలవని మొఱుగ దయయొ
పంచపక్షిమాటల నమ్మి బాలుఁడైన
మౌర్యు హింసింపఁ బూనుట మార్దవంబొ!
ఖలునిఁ బ్రత్యక్షముగఁ జంపఁ గ్రార్యమేమి ?

సునం—బ్రాహ్మణుఁడవు. ప్రత్యక్షపౌరుషమున కేమిలెమ్ము; తోడేలు రాత్రివేళఁ బొంచియుండి మేఁకలమందపైఁబడుట పౌరుషమా? దొంగతనమునఁ గోళ్ల నెత్తుకొనిపోవునక్కఁడి ప్రతాపమా? ఛీ! ఛీ! చచ్చితి నని ప్రకటించుకొన్న నీపౌరుషము మండి నట్లేయున్నది; పాంచాలాధిపతి బ్రహ్మహత్యఁ జేసెననియును, నతనికన్నులు కాలిపోయెననియు, జగన్నాథస్వామిని సేవింపఁదలఁచెననియు దొంగవార్తలు కల్పించి, దొంగ యుత్త

రములు పంపి, దొంగవేషము వేసికొని, దొంగపోటున నుత్తుం
గభుజపుత్రుండైన నాప్రాణనాథుని మ్రింగివైచితివి. ఇప్పుడీ
తొత్తుమగలం జేరి వారినాశ్రయించి యీగుడిసెవేటుముండ
మూలముగం బెట్టెలోనికిం దూరితి ఛీ! ఛీ చచ్చినట్లుండి ఛీఛీ!
ఛీ! చచ్చినవారికిం జకువుమంత్రములు చదివించుకొని ఛీ!

చతు—అమ్మా! చాణక్యుం డీపెట్టెలో నున్నాండని నేనెఱుంగను.
నీపాదములతోడు! (ఏడ్చుచున్నది)

ఇందు—అమ్మా! ఇది నిజమే చెప్పుచున్నది.

సునం—ఛీ! దాసికిం దార్పుకొండు సాక్ష్యమా? మేనమామ
దూరదేశములోం జచ్చుటచేత శవదహనమైనం దటస్థింపలేదని
యేడ్చితివికాబోలు! ఇప్పుడీజీవచ్ఛవము నొక్కండవే మోసి
ధన్యుండవైతివి.

చాణ—గీ. నేను జీవచ్ఛవంబను గాను, నీదు
మగండు చచ్చుటచే నీవె యగుదు, వింక
నాత్మజులుచచ్చువెన్క నీ వయ్యెదవు మ
ఱింతజీవచ్ఛవంబుగా నెగురులేల?

సునం—ఓరీ! తుచ్ఛుండా! నాకొడుకు లేల చచ్చెదరురా?

చాణ—గీ. ప్రేలకుము నోటికొలందిని రేలుం బగలు
కమ్రిసంస్తుతిం జేయు రాక్షసుండంగాను,
భగ్గుభగ్గునమండునీబ్రాహ్మణునకు
స్త్రీవధము సేయుపాపంబుం దెత్తు వేమొ!

సునం—మహారాజవధ చేసి యమితపుణ్యమును గట్టుకొంటివి. మహా
రాజసుతుల నజ్ఞానులం గుసుమసదృశులం గోయం దలంచి
మఱింతపుణ్యమును గట్టుకొనందలంచితివి. ఇంక స్త్రీవధ పాప

మని సంకోచించుచుంటివా? విపరీతధర్మమార్గానువర్తివి! విశ్వా
సఘనివి !

చతు—అమ్మా! ఆయనకు మఱింత కోపముఁ గలుగఁ జేయుచున్నావు.
దైన్యముతోఁ బ్రార్థించిన శాంతించునేమో !

సునం—ఛీ! బానిసా ! నీవు తీసికొని వచ్చితివి కావున నీవే ప్రార్థిం
పుము. నాయెదుట నిలువఁబడి గడగడలాడుచుండ వలసిన
నా సేవకుఁడు నాభర్తనుగోసికొనితినినను గడుపు నిండక నాకొ
డుకులను గూడ మ్రింగవచ్చితినని చెప్పుచుండ గర్వముఁ బట్టు
కొని బతిమాలుమంటివా? కాళ్ళపైఁ బడుమంటివా? సిగ్గు
లేక, గౌరవములేక. ధనప్రాణములే సర్వమని యెంచి తుచ్ఛ
నియమములకు మఱుఁగు లిడుటకుఁ దొత్తుననుకొంటివా ?

(ఏడ్చుచున్నది.)

ఇందు—(అపవారించి) మైత్రేయా ! అంతుని తిరుగఁబడినతరువాత
నెంతమేధావంతుఁడైన "మెమె, మె" యనవలసినదేకదా !

మై—(అపవారించి) తుచ్ఛ మైనయూరఁబంది సైతము శిశువులకు
హానితటస్థించునని తోఁచినపుడు హానిఁజేయఁ దలఁచినదానిని
రౌద్రరూపమై మార్కొనునుగదా ! అట్టిచో నుత్తమక్షత్రియ
కన్య పరమాభిమానవంతురాలు—ప్రేటుఁదిన్నయడవి పందివలె
భర్తృవిరహదుఃఖ రోషార్తయైయున్నది. అట్టిసమయమున
శిశువులను గూడఁ జంపఁదలఁచిన చాణక్యునామె లక్ష్యపె
ట్టునా ?

ఇందు—(అపవారించి) అదిగో మేకారేయామె ప్రకృతికూడఁ గొంచెము
భయంకరమైన దని తోఁచుచున్నది.

సునం—చాణక్యుఁడా ! మాటలాడవేమి ? నాకొడుకు లేల చచ్చెదరు?

చాణ—ఆయువు లేక.

చతు–మహాప్రభూ ! మీయనుగ్రహము లేక.

సునం--వారికాయువు లేకుండిన యెడల నీకుమాత్రమాయు వుండునా?

చాణ—ఆ—నీకొడుకుల నీచేతితోఁ జంపువఱకును నేను బ్రతుకుట నిశ్చయము.

సునం--ఆహా ! పిల్లలనుగూడ నీవేచంపఁదలఁచితివా ? బ్రాహ్మణుఁడవు ! పవిత్రుఁడవు. అహింసాపరుఁడవు. కరుణాసముద్రుఁడవు. నీవు స్వయముగానే చంపవలెనా ? నరఘాతుకవృత్తి చేసికొనువాఁడెవఁడైన దొరకఁ డయ్యెనా ?

చాణ--వాఁడు చంపినయెడల నాపగ యెటులుతీఱఁగలదు ?

సునం--అజ్ఞానులయెడఁ బగయేమి ? ఆజీవులు నీకుఁజేసిన యపకారమేమి ?

చాణ--చంద్రగుప్తుఁడు నీకేమిచేసినాఁడు ? మురయేమి చేసినది ? చాణక్యుఁ డేమిచేసినాఁడు ?

సునం--మూర్ధాభిషిక్తుఁ డగునని చెప్పఁబడిననాసవతి కొడుకుపై నాకు బగయుండ ననహజ మేమున్నది ? కాని నీకు నాపుత్త్రులపైఁ బగయేల యుండవలెను ?

చాణ--నీపుత్త్రు లగుటచేత నే.

సునం— అది యైనను వారిదోషము కాదే. అయినను నాపుత్త్రు లేమి చేసిరి?

చాణ—ఏమిచేసిరా? నందన శములోఁ జేరిరి.

సునం—అది నీకుఁ జేసినకీడెటు లగును?

చాణ—నాకుఁ గాదు. వంశమునకు. వీడిపోయినజుట్టు ముడివైచుకొనకుండఁ జచ్చితి వేలయని యింతకుముందే బుగ్గపోటు పొడిచితివి.

జ్ఞప్తియున్నదా? తక్షకవంశనాశనమునకు బయలు వెడలిన ధూమకేతువే యీ కేశపాశము. నీపుత్రులనందఱనొకరితరువాత నొకరి నిక్కడనే చంపెదను. మైత్రేయా! నీవు పోయి యీ మంచముపై శయనించుకృష్ణనందుని లేపి తీసికొనిరమ్ము.

మై—చిత్తము.

సునం—ఛీ! బానిసలో నాయంతఃపురమునకువచ్చి బ్రాహ్మణునియాజ్ఞలను నిర్వహించుచుంటివా? హా! హా! ప్రాణనాథా! నీవులేకపోవుటచేత దిక్కుమాలినపక్షుల మైనీచ సేవకులచేతఁబరాభూతుల మగుచున్నాము. (ఏడ్చును.)

ఇందు—ఇంతయల్లరి జరుగుచున్ననాదమువిని నిద్రించువాని కదృష్టమేల పట్టును? కృష్ణదేవా! కృష్ణదేవా! లే.

కృష్ణ—నన్నీడ్చుకొనిపోకు. నన్నీడ్చుకొనిపోకు. మాయమ్మ దిక్కుమాలిన దగునా!

సునం—నాతండ్రీ! నాతండ్రీ! నిన్ను యమభటులప్పుడే లాగికొనిపోవుచున్నారా? లేనాయనా! లే.

కృష్ణ—(లేచి) అమ్మా! అమ్మా! భయము వైచుచున్నది. (ఇటుచూచి) ఓహో చాణక్యుఁడా! నీవుమరణించితి వని వింటిమే.

చాణ—చచ్చియే తిరిగి వచ్చితిని.

కృష్ణ—అమ్మా! మానాయనగారుకూడ నటులు తిరిగివత్తురా?

సునం—(కౌఁగిలించుకొని) నాయనా! ఇఁక నీ కెక్కడి తండ్రిరా? నాతండ్రీ! ఏమిచేయుదునురా? మరణించినతండ్రిగారు మఱలివత్తురఁటరా? ఎంత వెఱ్ఱివాఁడవు నాయనా! నీవెఱ్ఱిబాగులతన మైన నిన్నుఁగాయదఁటరా! నాతండ్రీ! (ఏడ్చును.)

కృష్ణ—అమ్మా! చాణక్యుఁ డేలవచ్చినాఁడు?

సునం—చాణక్యుఁడు వచ్చినది దొంగచావురా! నాయనా!

కృష్ణ—చాణక్యా! దొంగచావని నిజమైన చావని రెం డుండునా?

చాణ—నేను జచ్చినది దొంగచావు! నీవుచావ నున్నది నిజమైనచావు!

కృష్ణ—అమ్మా! దుష్టస్వప్నమటులే వచ్చినదినుమా!

సునం—స్వప్నమే కాదు నాయనా! నిన్ను యథార్థముగఁ జంపుటకే చాణక్యుఁడు వచ్చినాఁడురా!

(ఏడ్చుచున్నది.)

కృష్ణ—అమ్మా! ఏడువకు. అతఁడు నన్నేలచంపును? అతఁడు మనమంత్రి కాఁడా? చాణక్యా! నాచిన్నతనమందు నాకు—

గీ. పూలదండల సింగారములను జేసి
మెడకుఁ జుట్టును గిల్గింత యిడుచు నవ్వఁ
జేయు నీవు నామెడపై నిశితకరాళ
ఖడ్గమును మోపి యేడ్పింపగలవె యిపుడు?

సునం—హా. హా. హా. హా. నీతండ్రినే చంపినపాపాత్ముఁడు నిన్నేల చంప కుండునురా తండ్రీ!

(ఏడ్చుచున్నది.)

కృష్ణ—చాణక్యా! మాతండ్రిని జంపిన వాఁడవు నీవేనా? ఎంతపనిఁ జేసితివి! మంత్రివైయుండి యిటులు చేసితివా? ఆహా? హా! (యేడ్చుచున్నాఁడు) ఏమంత్రియైనఁ దనరాజేంద్రునిఁ గోసెనని వినియుంటివా! చాణక్యా!

చాణ—గీ. ఎట్టిరాజైనఁ దనమంత్రి నిద్ధచరితు
భయదనీలాపనిందకుఁ బాలుచేసి
కేశపాశంబు తనచేతఁ గీల్చి యటులు
నిటులు జాడించి సభలోన నీడ్చినాఁడె?

గీ. ప్రబలసర్పదశనశిఖఁ బట్టవచ్చు,
భయదసింహకేసరశిఖఁ బట్టవచ్చు,
భైరవానలశిఖఁ బట్టవచ్చుఁ గాని
బ్రాహ్మణశిఖామణిశిఖఁ బట్టరాదు.

మైత్రేయా! అంతేకాదా?

మై—చిత్తము.

గీ. దైన్యమున వెలయాలిపాదములఁ బట్టు
వాఁడు, పరిహాసకమునకు బాతునడుముఁ
బట్టువాఁడు, క్రోధము చేత బ్రాహ్మణుతలఁ
బట్టువాఁడు, నిర్వంశులై గిట్టువారు.

ఇందు—(తనలో) మైత్రేయుఁడు చెప్పినది మహాధర్మశాస్త్రము.

చాణ—కృష్ణదేవా! ఏడువకు. నిన్నును నీసోదరులను జంపుట నాకు మాత్ర మిష్టమా? ఏమిచేయుదును? చంపక తప్పదు.

కృష్ణ—తప్పదా? మంత్రిచంద్రా! ఎందుచేత?

చాణ—గీ. నాఁడు సభలోన నీతండ్రి నన్నుఁ బరిభ
వింప నమితకోపోద్రేకవిహ్వలతను
నందవంశంబు నాశన మొందఁ జేయు
దు నని శపథంబుఁ బూనినాఁడనుర వత్స!

కృష్ణ—శపథ మిప్పుడు తీర్చుకొనక మానివేసిన నిన్ను శిక్షించువా రెవ్వరు? చాణక్యా! చాణక్యా! దయయుంచుము.

చాణ—గీ. బ్రాహ్మణుఁడ, దోషరహితుఁడ, పట్టుదలను
గలుగువాఁడను బరిభవానలశిఖాప్ర
తప్తచిత్తుఁడ నే శపథంబుఁ దీర్ప
కున్నఁ బ్రదు కేల? విప్రత్వమూన నేల?

సునం—ఛీ! ఛీ! నీబ్రాహ్మణత రాజశిశువధముచేత గాని నిలువదా? రాజును జంపి యాతనికొడుకులను జంపినఁగాని నీబ్రదుకునకు సాఫల్యమేగలుగదా? నాకొడుకులను జంపకున్న నీబ్రదు కేల యనుచుంటివా! ఛీ! ఛీ! నీచేతిలోనికత్తిచే నీగొంతుకను గోసి కొనినయెడల సర్వశ్రేయముగ నుండునుగదా! సిగ్గులేక బ్రాహ్మణుఁడ నని చెప్పుచుంటివా? శపథము తీర్చుకొనకపోయిన బ్రాహ్మణత్వహానికలుఁగునా యేమి?

చాణ—ఆ; కలుగును.

గీ. విప్రునికి శిఖాయజ్ఞోపవీతములె ప్ర
ధానములు వానిలో శిఖఁ దాఁకెఁ గుక్క
దానిబదులుగ శపథంబుఁ దాల్చినాఁడ,
దీని విడిచిన విప్రత్వహాని గాదె?

కృష్ణ—శపథమును విడువ నక్కఱలేదు. ఒక్కసంగతి వినుము.

గీ. మాకు నాధార మైనట్టి మాదుతండ్రిఁ
జంపినపుడె మేమునుగూడఁ జచ్చినట్టి
కట్టెలముసుమ్ము, మూలంబు గిట్టఁజేయఁ
బువ్వు లాకులు పండ్లెండి పోవుఁగాదె?

సునం—(తలఁగొట్టుకొని యేడ్చుచున్నది.)

చాణ—సెబాస్! ఇదివఱకే చచ్చినవాని కిఁకఁజావుభయమేల? రా. రా. (అని పిల్లవానిని లాగుచున్నాఁడు.)

సునం—ఆ. ఆ. చండాలుఁడా! వదలు. వదలు. (తా నొకచేయి పట్టుకొనుచున్నది.)

కృష్ణ—అమ్మా! నన్ను వదలింపవా? నన్ను వదలింపవా? (ఏడ్చుచున్నాఁడు.)

చాణ—గీ. తల్లినుండి తమ్ములనుండి ధరణినుండి
సర్వసుఖములనుండి వంశంబునుండి
నిన్ను వదలింపవచ్చితి నన్నుఁజూడు
మామె యేడ్పుటయేఁ దక్క యేమిచేయు?

సునం—ఓరీ! పాపి! కులద్రోహీ! నరాశనుఁడా! విడు విడు నాకొడుకును విడు. (గట్టిగలాగుచున్నది.)

చాణ—(గట్టిగఁబట్టుచున్నాఁడు.)

కృష్ణ—అయ్యో! అయ్యో!

ఆ. కరము నెప్పలెత్తి గురువులచేతను
దెబ్బయొక్కటైనఁ దినని వాఁడ
సులలితాంగుళములఁ జుబుకంబుపుడికిన
యీకరంబు కఠిన మెట్టు లయ్యె?

చాణ—గీ. గట్టిపిడిగల బాకును బట్టినీదు
పితను బొమువ గట్టివడియె, నతని దాడ
యుఁవియఁగొట్ట నెత్తినకర మతఁడు మొగము
మీఁట భుజకీర్తి పైఁబడి మోటుదేఱె.

సునం—కడుపుమండుకొనిపోవుచున్నది. హా! హా!

చాణ—అందుకొఱకే వచ్చితిని.

కృష్ణ—గీ. స్ఫటికమాలను ద్రిప్పుహస్తంబు దీనిఁ
శార్ఙ్గవమున నక్షతలుంచుపాణి దీనిఁ
దరణి కర్ఘ్యం బొసంగెడుకరము దీని
బుఁడుతనెత్తుట నిపు డెట్లు తడుపఁగలవు?

(ఏడ్చుచున్నాఁడు.)

ఇందు—(అపవారించి మైత్రేయునితో) మహారాజపుత్రుఁడైనను వీనికిఁ

పౌరుషయోగము లేశమైనను లేకపోవుటచే నీతఁడు పర్వమునఁ దల్లిగర్భమునఁ బడె నని తోఁచుచున్నది.

మై—వంశనాశన మాసన్నమగునప్పు డిట్టిచెవులపిల్లిగుండెగల శిశువులు రాజవంశమున జన్మించుట యాచారమేకదా!

ఇందు—కాని యీతఁడు పిల్లవాఁడైనను మిక్కిలి తెలివికలవాఁడు సుమా! పాపము మిక్కిలి దైన్యపడి యేడ్చుచున్నాఁడు కదా!

మై—(అపవారించి) నీకు మనసు కరఁగుచున్నట్లున్న దే!

ఇందు—(అపవారించి) బ్రహ్మచారిగనున్నంతకాలము చిత్తము ఱాయివలె నుండెనుగాని వారకాంతాసహవాసము కలిగిన తరువాత మెత్తఁబడినదిసుమా!

సునం—ఇప్పటికైన నీమనసు కరఁగదా? దారువా? పాషాణమా? ఇనుమా? వజ్రమా? హా! హా! బ్రహ్మచారీ! ఏకాక్షీ! నీకుఁ బిల్లలతీపి యెట్లు తెలియునురా? నీతల్లి గొడ్రాలైన కాదయ్యెను! ఆఁడుదానికే పుట్టితివటరా? (ఏడ్చుచున్నది)

చాణ—ఓరీ! యిందుశర్మా! ఆగణికను తెక్కలువిఱిచి యాస్తంభమునకుఁగట్టుము.

ఇందు—చిత్తము.

చతు—(ఏడ్చుచున్నది.) అయ్యో! అయ్యో! నన్నెందుకుఁ గట్టవలెను?

ఇందు—(అపవారించి) ఎందుకా? నన్నుఁగట్టుకొనక పోవుటచేత—

(చతురను స్తంభమునకుఁ గట్టుచున్నారు.)

చాణ—సునందా! చతురను జూడు. ఈచిన్నవానిని విడువక లేనిపోని యల్లరిఁజేసి నాకడ్డువచ్చిన యెడల నీగతికూడ నట్లే యగును. జాగ్రత్త! జాగ్రత్త!

సునం—ప్రాణములును గొడుకు నొక్కసారి విడుతును.

కృష్ణ—అమ్మా! అమ్మా!

తే. గీ. కోరి యొకసారి త్రొమ్మండు కొడుకు కుత్తు
కను మృదువులైనచేతుల నిను గదించి
కౌఁగిలింపంగ సౌఖ్యంబు గాంచునీవు
పశువుగతిఁ గొయ్యకును గట్టబడుదు వేమొ!

చాణ—విను. విను. చెప్పినమాటవినుము. అతనిని వదలుము.

సునం—నేను విడువను.

కృష్ణ—అయ్యా! బాకు మొనకైన తవకాశము లేకుండ మాయమ్మ నీ కడ్డువచ్చుచున్నదా? ఆమె నన్ను గ్రహించియున్నందున నాకుఁ గల లాభమును జెప్పెదను వినుము.

తే. గీ. దవసమోద్వేలఖరఖడ్గధారచేత
వేటొకటి నన్ను వేయఁగ విపులశీత
మంజుళసుధాభమాతృసంస్పర్శమునను
దానిబాధనా కంతగాఁ గానఁబడదు.

అయినను నీవుమాత్రము నరుఁడవుకావా? నీకు మాత్రము దయ లేదా? మాతండ్రి నీయెడల నేరమే చేసినను నేరముకంటెఁ బెక్కు మడుఁగు లధికమయిన యీశిక్ష యనర్హమని బుద్ధిమంతుఁడవైన నీ వెఱుఁగవా? అందఱు రాజులును బ్రాహ్మణుల కెగ్గొనర్పనివారేనా? ఆబ్రాహ్మణు లారాజుల వంశనాశనములే చేసిరా? వంశ మున్నఁగాని పగఁదీర్చుకొనుట కవకాశ మేమున్నది?

ఆ. వె. నన్నుఁ గన్నయమ్మ, నాతండ్రి! నాతండ్రి!
యనుచు నేడ్చు చుండ, నమ్మ! యమ్మ!
యనుచు నేను నేడ్వ, నయ్యయో! మముఁ బాపఁ
దలఁచి యెటులు నన్నుఁ బాపఁగలవు?

చాణ—ఎటులు పొడువఁగలనా? ఇటులు—(పొడువఁబోవును.) (సునంద యడ్డురాఁగ నామెచేయి గీఱుకొని పోవును.)

సునం—నాయనా! నాయనా! నీకుఁ దగులలేదుకద! నీకుఁదగులలేదు కద! నాతండ్రీ! నీకుఁదగులవలసిన దెబ్బయే నాకుఁదగిలినది. పోనీ! నాతండ్రీ! నీచావును నేను జూడకుండ వెళ్లిపోయినఁజా లునురా! చాణక్యుఁడా? కంఠ ముండఁగర మేల నఱికితివి?

కృష్ణ—చాణక్యుఁడా! ఎంతపనిఁ జేసితివి? మాయమ్మచేతినుండి రక్త మెటులుస్రవించుచున్నదో చూడుము. నీవు నన్నుఁ జంపుచుండఁగ నడ్డువచ్చినందుల కామె కీబహుమానమా?

ఇందు—(తనలో) ఆహా! ఆహా! ఈమె కొడుకునకు నతనిమరణమునకు నడ్డుపడినదికదా!

గీ. తరుణతమ ముత్తమము దీర్ఘతమము నధిక
తమము నిశ్చలతమ మచ్ఛతమము మధుర
తమము నసమానగంభీరతమము మృదుల
తమ మగుచు వెల్లివిరియును దల్లిప్రేమ.

చాణ—పిల్లవానిని విడిచెదవా లేదా?

సునం—మమ్మిద్దఱ నొక్కవ్రేటున నఱకుము.

చాణ—ఇందుశర్మా! మైత్రేయా! మీరిద్దఱీ రాణి నాస్తంభమునకు విఱిచికట్టుఁడు.

ఇందు—(అపవారించి) నాకు మనసొప్పకున్నది. నాకీచతురపైనఁగాని యింకెవ్వరిపైనను బగలేదు.

మై—(అపవారించి) నీ వేమాత్రము జంకిన మొదట నిన్నాతఁడు నఱుకును.

ఇందు—చిత్తము. కట్టెదను. (కట్టుచున్నారు.)

కృష్ణ—అయ్యో! వలదు వలదు (అని యేడ్చుచున్నాఁడు.)
సునం—అయ్యో! అయ్యో! నీచేతులు కాలిపోవును. నందరాజేంద్రా! నీవు లేకుండుటచే నా కెంతగతి పట్టినది! అయ్యో! అయ్యో! నాకొడుకు బ్రతికియుండగనే నన్నుఁ గట్టుచుంటిరా? నేను జచ్చినవెనుక నన్నుఁ గట్టవలసినదే. ఇప్పుడే కట్టుచున్నారేమి? ఓ చాణక్యుఁడా! యిఁక నాకొడుకును జంపు. కోసికొనితిను. నరఘాతుకుఁడా! మ్రింగు. అయ్యయ్యో గర్భశోక మెటులు భరింపనురా? ఓ తండ్రి! నీవిఁకఁ బెద్దలలోఁ గలిసిపోవుదు వఁటరా! ఈక్షోభమును జూడలేక కన్నులు పొడుచుకొందమ న్నను చేతులు స్వాధీనముగ లేవయ్యెనుగదా!
చాణ—కృష్ణదేవా! నీచావు తెప్పపాటులోనున్నది. రెండుచేతు లొక్కసారి పైకెత్తి భగవంతునిఁ బ్రార్థింపుము.
కృష్ణ—గీ. నాకు భగవంతుఁడవు నీవె, నాదుపాణి
యుగము సంధించి నీపాదయుగముమీఁదఁ
బడితి నింతకంటెను దైన్యపడఁగ నేమి
యున్నది? దయాఢ్య! నాతల్లి నన్నుఁజేప్ప.
చాణ—బౌద్ధపుత్రుడవు! నీవు భగవంతుని దలఁతువా? లే. లే.
కృష్ణ—అమ్మా అమ్మా! (ఏడ్చుచున్నాఁడు.)

[తెరలో]

అమ్మా! అమ్మా! పలువిధములైన కంఠరవములు వినఁబడు చున్నవి.

సునం—అయ్యయ్యో! అయ్యయ్యో! పిల్లలందఱును బిలబిలలాడుచు లేచినారు. ఇంకేమున్నది! ఇంకేమున్నది! (ఏడ్చుచున్నది.)
చాణ—కృష్ణదేవా! నీవు లోనికి రమ్ము. నీతమ్ములందఱటకువచ్చిన మఱింత యల్లరియగును. రా! రా!

కృష్ణ—(పోవుచు) అమ్మా! అమ్మా! (వచ్చును.)

మై—అబ్బ! ఈపిల్లవాఁడేమి యేడ్చినాఁడు!

ఇందు—గాలితిత్తిలోనుండి గాలి పోవుచుండఁగ నది కీచుమనదా?

మై—ఈతనికి వయసెంత?

ఇందు—పండ్రెండేండ్లు.

మై—ఆ! వింతలే చెప్పుచుంటివేమి? ఇతని కెనమండ్రు సోదరులె ట్లుండిరి?

ఇందు—ఇతనితల్లి కనుటచేత. ఆమెకానుపులచిత్రమేయది. ఇతఁడును మఱియొకపిల్లవాఁడును కవలు తరువాత రెండేండ్లకొక కొడుకు. తరువాత రెండేండ్లకు కవలు. తరువాత రెండేండ్లకొక కొడుకు. తరువాత రెండేండ్లకుఁ గవలు. తరువాత నొకఁడు. ఆహా! ఆహా! ఒక్కనినైన నుండనీయక—అటుచూడుము. ఆహా! ఒక్కనినైన నుండనీయక యెటులు చాణక్యుఁడు వారిని జంపుచున్నాఁడో చూడు.

తే. గీ. కౌరవశిరోమణీవధకార్యమైన
వెనుకఁ గృపకృతవర్మల వెంటఁగొంచు
ద్రోణజుఁడు శత్రుశిబిరంబు దూఱి చోర
మారణము సేసెఁ బోలు నిమ్మాడ్కిఁగాఁగ.

మై—అశ్వత్థామ పాండవశిబిరములోఁ బ్రవేశించినది దుర్యోధనమరణానంతరమా? అశ్వత్థామ మేలుకొనియున్నవారి గొంతుకలు గోసెనా? ఎవ్వరినైన మిగుల్పక యందఱ కుత్తుకలఁ గోసెనా? ఏమి భారతేతిహాసపాండిత్యము!

ఇందు—పోనిమ్ము. పోనిమ్ము. వారతరుణులు నాకుపదేశించిన భారతమింతకంటె సుష్ఠుగ నుండునా?

హా ! హా ! హా ! హా ! అమ్మా ! అమ్మా ! (పలువిధములైన
రవములు కలుగుచున్నవి.)

ఇందు—చూచితివా ? చాణక్యుఁడు.

తే. గీ. కన్నుఁగవ బాష్పబిందువుల్ గ్రమ్ముచుండఁ
ప్రబలచింతాప్రశోషితవదనుఁ డగుచు
వారిఁ జంపుచు నుండె దుర్వారముగను
బూర్వభవమున ముసలి కాఁబోలునితఁడు !

మై—పోనిమ్ము. ఆగోడవ మనకెందుకు ? ఈవేశ్యకిచ్చిన యాభరణము లన్నియు నేనుఁ దిరిగి తీసికొందును.

[దగ్గఱఁజేరి నగ లొలుచుకొనుచున్నాఁడు.)

చతు—అయ్యో ! అయ్యో ! (ఏడ్చుచున్నది.)

ఇందు—చతురా ! నన్నుఁ గట్టుకొనకపోవుటచేత నీకుఁగష్టువచ్చెనని చెప్పితిని. వింటివికదా ! అదిగాక “నీకు శిఖామణిసౌభాగ్యత కూడనా” యని నీవునన్నాక్షేపింపఁగ “నాతోపాటే” యని నేనింతకుముందే ప్రత్యుత్తరమిచ్చితిని జ్ఞప్తియున్నదా ? నాకు శిఖామణిసౌభాగ్యత లేదు, నీకుఁగూడ లేకుండఁ జేయఁదలఁచినాను. మైత్రేయా !

ఆ. వె. చతురవక్త్ర ననుచు మతిపోయి వదరెను
హానినాల్కఁ గోయవలెను జక్కఁ
దనమునందు నేనె యని విటులను జూడ
నొప్పనట్టివేశ్యకొప్పువలెను.

అని నేను వెనుకనీతో నన్నవేదాక్షరములు జ్ఞప్తిలో నున్నవా? ఇప్పుడు దీనితలకట్టు నున్నచేసెదను. మా మేనమామ శిరములు గోయఁగ నేను శిరోజములనైనఁ గోయలే ననుకొం

టివా ? హా ! హా ! ఇదుగో అపరచాణక్యుఁడు—అపరచాణ క్యుఁడు.

చతు—(ఏడ్చుచు) నీయిష్టానుసారముగ నీసేవకురాల నై యుందును. నావలన నేరమువచ్చెను. చెంపలు గొట్టుకొనుటకుఁ జేతులు స్వాధీనములుగ లేవు. మైత్రేయా ! అనగలు నీవిచ్చినవిగావు. అవికూడఁ దీసికొనెద వేల ?

మై—ఎవ్వరైన నొక రిచ్చినవేకదా !

ఇందు—నన్నిప్పు డంగీకరించుచుంటివా ? ఇప్పుడు నీ వెవరికిఁ గావలెను ? ఉవిదప్రాయ మూఁచబియ్యపుఁబదునే కాదా! (చతురకొప్పును గోయుచున్నాఁడు.)

మై—చతురా ! ఎందున కేడ్చెదవు ? బ్రాహ్మణుఁడు నీతలాటమునకు మంగలివాఁడగుట నీయదృష్టముకాదా ? చతురా ! చతుర! అబ్బా ! ఏడువకు. మాటలాడవలెను.

చతు—ఇంక నేమిమాటలాడవలెను ?

మై—దుద్దులకుఁ జీల మెడమత్రిప్పా కుడిత్రిప్పా ?

ఇందు—ఇప్పుడు సవ్యాపసవ్యము లేమిటికి? లాగు. చూడు ! జీడిమామి డిపండు క్రిందిజీడిగింజవలె దీని ముక్కుకొన నున్న పెద్దయడ్డ బాస నూడఁదీసితివిగా వేమి ? సానివేషము వదలి సన్యాసివే షము వచ్చినదా ? నెత్తిమీఁద ముసుఁగువైచికో.

మై—తుడుచుకో. కన్నులుతుడుచుకో.

చాణ—(ప్రవేశించి) (కన్నులఁదుడిచికొనుచు) ఇందుశర్మా ! రాణీగా రిని గట్లు విప్పి లోనికిఁ బంపుము.

ఇందు—చిత్తము. (విప్పుచున్నాఁడు)

సునం—హా ! హా ! (లోనికిఁబోవుచున్నది)

చాణ--(తనలో) ఆ. పగను దీర్చికొనెడుపట్టున నన్నింత
పట్టుదలను గలుగువానిఁ గాఁగ
నేల చేసితివిహరీ ! హరిహరి హరీ !
కాదు నాదుపూర్వకర్మ మింతె.

[తెరలో]

హా! హా! యనురవమును బెద్దచప్పుడు నగుచున్నది.

చాణ—ఆధ్వని యేమి?

ఇందు--హా! హా! అంతస్సౌధాగ్రమునుండి సునందాదేవి క్రిందకుదుమికి తుత్తునుకలై పోయినది.

చతు—హా! హా! నాతల్లీ! వెళ్లిపోతివా? (ఏడ్చుచున్నది.)

మై—అయ్యో! ఈచతురను జంపుమని సెలవా? లేదా?

చతు--మీరు చంపనేల? నేనే చచ్చెదను. నాతల్లిపోయినతరువాత నేను జీవింతునా?

ఇందు—తల్లిగాదు—తల—

మై—చతురా! ఏరీతిగాఁ జావఁదలఁచితివో చెప్పుము.

చతు—నన్ను విడిపింపుము.

మై—(విడిపించుచున్నాఁడు.)

చతు—(గుండెలుకొట్టుకొనుచు) నూతిలోనుఱికెదను.

(పోఁబోవుచున్నది.)

మై—(చేయిపట్టుకొని) ఇటుకనూతిలోఁ బడినయెడల దేహమునకుఁ గాయములుతగులును. మిక్కిలివిశాలమైననూతిని నేనుగనుపట్టుదును రమ్ము.

ఇందు—అంతవిశాలమైన బావిసందర్శించునెడలఁ బనిలోపని-దానితల్లిని గూడఁ గట్టగట్టిపాఱవేయరాదా?

చతు—అయ్యయ్యో! నన్ను బలవంతముగఁ జంపెదవా! నేను నూతింబోఁ
బడను. ఇంటికిఁ బోదును.

మై—రాజరహస్యమును నాకు వెల్లడించిన నీవు నారహస్యమును మఱి
యొకమగనికిఁ జెప్పవా? నీవు జీవించినయెడల నీరహస్యముదాఁగి
యుండునా? నీవు చావకతప్పదు. రా. రా. రసవంతమైనచావు
దొరకునప్పుడు సందేహింపఁగూడదు. (మైత్రేయుఁడు చతుర
ను లోనికిఁ దీసికొనిపోవుచున్నాఁడు)

చాణ—ఇందుశర్మా! రాక్షసుఁడింక జీవించియున్నాఁడు. అతఁడు తోఁట
లోనిగదిలో శయనించుచున్నాఁడో లేక యింటిలో నేనిద్రించు
చున్నాఁడో చూచి చెప్పు. వేటుకాలములో రావలెను.

ఇందు—చిత్తము. (పరుగెత్తుచున్నాఁడు.)

చాణ—అతఁడింటియొద్ద నుండినయెడల నిప్పుడేపోయి యాతనిని—
కాదు ఎక్కడకో యీసరికిఁ బాఱిపోయియుండును. కాని
గ్రామమున నుండుననితోఁపదు. తరువాత వంతుప్రకారము
వచ్చు నంతఃపురద్వారరక్షకు లంతఃపురబహిర్ద్వారమునొద్ద
నుండుకళేబరములనుజూచియుఁ దలుపు లోనివైపు బంధింపఁ
బడుటఁ గాంచియు, చాణక్యా! చాణక్యా! అనురవమును
హాహాకారములను వినియు, రాక్షసునితో నీవార్తలు చెప్పి
యుందురు. మోసముచేత నేనంతఃపురము ప్రవేశించితినని
యాతఁ డెఱిఁగి పాఱిపోయియుండును.

ఇందు—(ప్రవేశించి) రాక్షసుఁడింట లేఁడు. అతనికుటుంబ మింటియొద్ద
లేదు. వారందఱెక్కడకుఁ బలాయనమైపోయిరో తెలియదు.

చాణ—అంతఃపురాందోళనము పసికట్టి పాఱిపోయినాఁడు. పాఱిపోయె
నో బ్రతికెనో! ఇతనిబుద్ధిబల మిప్పుడు పిక్కలలోఁ గనఁబఱచి

నాఁడు. అతఁడు కుటుంబముతోఁగూడఁ బాఱిపోవుట కవకాశ
ము చాలదు. అతఁ డొక్కఁడే పోయియుండును.

ఇందు—కుటుంబ మింటియొద్ద లేదు,

చాణ—కుటుంబమును బ్రాణసముఁడైనమిత్రునిస్వాధీనము చేసిపోయి
యుండును.కానిమ్ము. జరిగినదేదో జరుగనే జరిగినది.మైత్రేయా!

మై--(ప్రవేశించి) అయ్యా! వచ్చితిని.

చాణ—నీవు నిందుశర్మయు, నూరిలోనికిఁబోయి రాక్షసుఁడు నందసుతు
లనునందభార్యనుఁజంపి యెక్కడకోపాఱిపోయినాఁడనిప్రతీతిని
గలిగింపవలెను.అందువలనమనకులాభమున్నది. వెంటనేపొండు.

ఇందు—చిత్తము. (అపవారించి మైత్రేయునితో) చతుర చచ్చినదా!
మనము దానియింటిదారినే పోవుదము. కాన నీసంగతి దాని
తల్లిచెవిని బడవైచి మఱిపోదము.

చాణ-ఇందుశర్మా! ఒకరు వినుచుండ మీలో మీరు ముచ్చటించుకొ
న్నట్లుండవలెను. కాని యీవార్తను వెల్లడిచేయుటకై వచ్చి
నట్లు మాటాడకుమా! జాగ్రత్త!

ఇందు--చిత్తము. (ఇద్దఱును బోవుచున్నారు.)

చాణ—ఆ. అప్రమాణవార్త యానోట నానోట
విట్టె యిట్టె ప్రాఁకి యెల్లయెడల
వ్యాప్తమగునుగాదె వరుసైనప్రాంతతా
టాకుటింటిమీఁది యగ్గివలెను.

ఎవరిదోకాని కాలిచప్పుడగుచున్నది.

[మైత్రేయుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

చాణ--మైత్రేయా! వ్యాప్తమైనదా?

మై—నీటిమీఁది తైలబిందువువలె.

చాణ—సరే.

మై—అయ్యో!

చాణ—ఎందులకు?

మై—హారదాసుఁ డను సేనాధిపతియొక్కఁడుమాత్రమే నంద సేననంతయు దీసికొని పాంచాలదేశమునుండి వచ్చినాఁడు.

చాణ—(తనలో) మిగిలిన పదునేగురు సేనాధిపతులును నా తంత్రము వలన నేగొంతుకలు కోయఁబడిరి. (ప్రకాశముగా) మైత్రేయా! నేనిక్కడ నుంటి నని చెప్పితివా?

మై—చిత్తము.

చాణ—సరే. రమ్మని చెప్పుము. నీవుపోయి రాక్షసునికిఁ బరమమిత్రుఁ డెవఁడో తెలిసికొనుము.

మై—చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

[హారదాసుఁడు ప్రవేశించును]

హార—అయ్యా! నమస్కారము, మీరు జీవించియున్నందులకు సంతోషించుచున్నాఁడ. మీమీద రాక్షసుఁడు పన్నిన దుష్టతంత్రమంతయుఁ గొలఁదికాలము క్రిందటనే మాకుఁ దెలిసి విచారమునుబొందితిమి.

చాణ—నీకుఁ గన్నీళ్ళు లేవా? హృదయము లేదా? రాజవంశము నీకు శత్రుస్థానమా? రాక్షసుఁడు నాయెడల జరిగించినయుపకారమునుగుఱించి యిప్పుడు విచారించుచుంటివా? రాక్షసుఁడు లోకమునకుఁ జేసిన మహోపద్రవముతో నీకుఁబని లేదా?

హార—అయ్యయ్యో! ఆదుష్టవార్తను జెవులు చిల్లులుపడ వినియుంటిమి. కన్నులు కరఁగిపోవ నేడ్చితిమి. ఊరందఱు నేడ్చుచున్నారు. రాక్షసునిదుర్మార్తి తిట్టుచున్నారు. మంత్రిశిఖామణీ! ఈసమయ

మున మీరిక్కడ దయచేసియుండుట మిక్కిలి మంచిదయ్యెను.

చాణ--ఉండవలదా? అంతఃపురమంతయు శ్మశానమైనది. ఈశవములకుఁ దెల్లవాఱినది మొదలగిన్న సంస్కారప్రయత్నములు చేయవలదా? రాజు నన్ను వదలుకొన్నను నాఘటమున కీ ఋణానుబంధ మింకఁ దీఱినది కాదు.

హార--సచివశిరోమణీ! నేనందుల కొఱకు మనవి చేయుచుండుట లేదు.

చాణ——మఱియెందుకు?

హార——యాదవసేనుఁడు యుద్ధమందు చేసినమహాతంత్రము——

చాణ——ఏమి చేసెను?

హార—అతని యెనమండ్రు సేనాధిపతు లొక్కసారి మా పక్షమునకుఁ దిరిగినట్లు నటించిరి.

చాణ—(తనలో) నేను జేసిన తంత్రమిది. (ప్రకాశముగా) ఏకారణమున మీవంకకుఁ దిరుగఁ దలఁచితిమని చెప్పిరి?

హార——పరమపూజ్యుఁడైననందరాజేంద్రుని కౌఁగిలింతలోఁ బొడిచిన యాచండాలుని——

చాణ—హరి హరీ! ఇఁక నాతనిమాట చెప్పకుము. తెలిసినది. ఆసేనాధిపతు లేమి చేసిరి ?

హార—అర్ధరాత్రమున లేచి, పదునేన్గురకుత్తుకలు కోసిన వెనుక——

చాణ—పదునెన్మిదవది పవిత్రమైనసంఖ్య. నీకెట్లు దుష్టమరణము కలుగును? (తనలో) అక్కడ నేను జరిగించిన యుద్ధతంత్రమంతయు నిర్వహించినది. (ప్రకాశముగా) నే నిప్పుడిక్కడనుంట మంచిదయ్యెనంటివి, ఇప్పుడు నన్నేమి చేయుమని నీయభిప్రాయము.

హార——ఉద్దండోత్కంఠాసహితుఁడై మగధరాజ్యసింహాసనముపై నధిష్ఠింపఁదలఁచి వచ్చుచున్న యాదవసేనుఁడుగండ్యుఁడు. అట్లైన నేల హంతవ్యుఁడు——

చాణ—ఓయివెఱ్ఱివాఁడా! మన మాతని నెట్లు చంపఁగలము? మనమా మోడియుంటిమి. సేనాపతులా!నీవుతప్ప నందఱును గతతేఱిరి. మహారాజేంద్రుఁడా! చంపఁబడెను. అతనిపుత్రులా! పమనెన్మిది ముక్కలైరి. మనకాత్మహత్యతప్ప నిఁక నేసాధనమున్నది?

హర—మహాబుద్ధిమంతుల రైనమీకుఁ దెలియని యంశము లేదు. యుద్ధమునఁ గడతేఱిన సేనాధిపతులపుత్రులను దీసికొనివచ్చి వారికి—

చాణ—తండ్రులయుద్యోగముల నిచ్చుట న్యాయమేకద!

హర--ఇచ్చువారెవ్వరు? మీరేయివ్వవలెను. ఇప్పటికి మగధరాజ్యాధిపతులు మీరే—

చాణ—హరిహరీ! యెంతమాటాడితివి! దేవేంద్రప్రతిమానుఁడైన మహారాజు మరణించి,మగ్యోధనసంపత్తియైనసంతాన మంతయు నీ రెండినచెఱువులోనికమలసంతానమువలె నశించి నందవంశాంకుర మైన లేకపోయెను, ఎంతగతి పట్టినది!

హర--వంశాంకురము లేకేమి? అన్యక్షేత్రజుఁ డయ్యును నందపుత్రుఁడైన చంద్రగుప్తునిఁ బట్టాభిషిక్తునిగఁ జేయ సర్వోత్తమముకాదా!

చాణ- (పెదవి విఱిచి) ఏమో! అంత దింతవఱకు వచ్చినదిగదా! అతఁడైనను యాదవసేనునిచే కారాగృహబద్ధుఁడై యున్నవాఁడు, ప్రారబ్ధము!

హర-- లేదు- లేదు-మురాచంద్రగుప్తులనుగూడఁ దీసికొనివచ్చుచున్నాఁడఁట!

చాణ--(తనలో) అట్లు చేయవలసిన దని నే నిదివఱకే చెప్పియుంటిని. (ప్రకాశముగా) సరే. ఇదికొంతమంచిదే.చూడు యాదవసేనునికిఁబరమసంతోషకరముగమీరందఱును స్వాగతమీయవలెను

జుమా! మన యపకారోద్దేశ మాతని కేమాత్రమైనఁ దెలిసిన మనకు సంఘమరణము తప్పదు. మన మున్ననేమి? యూడిన నేమి? విచారము లేదు; కాని, తనకు స్వాధీనుఁడై యున్నచంద్ర గుప్తుని నాతఁడు వధించి జనుల ననాథులఁగఁ జేయును. మగధ రాజ్యమరాజకముగఁ జేయును. మిక్కిలి జాగ్రత్తగఁ బ్రవర్తింప వలెనుజుమా! నేను చెప్పినసంగతి తెలిసినదా? అతనితోఁ గాని యతని సేనాధిపతులతోఁగాని మనకు లేశము వైరము వలదు. కాని, చంద్రగుప్తుఁడు రాజుగఁ జేయఁబడిన జను లంద ఱామోదింతురా?

హర—సందేహముకూడనా!

చాణ—సేనాధిపతులకందఱి కిష్టముండునా?

హర—అయ్యయ్యో!ఎంతమాట!మహారాజుబిడ్డఁడు. బలాఢ్యుఁడు. శౌర్య రాశి. దయాసహితుఁడు. అంతకంటెఁ గావలసినదేమి?

చాణ—సరే. ఆచూరునఁ గుచ్చియున్న తాటాకును ఘంటము నిటులు దీసికొనిరమ్ము.

హర—చిత్తము. (ఇచ్చుచున్నాఁడు.)

చాణ--(దానిపైవ్రాసి) ఇదుగో! దీనినిజూడు. ఈరీతినొక శిబిరము— పెంకుటి దిప్పు డెక్కడనగును? తాటాకుది సాయంకాలమగు సరికినిర్మింపఁబడవలెను. తాటాకిప్పుడు దీనికై క్రొత్తగఁ గొట్టిం పవలదు. ఆలస్య మగును. రాక్షసుని యశ్వశాలలయాకు దీయించి నేయింపవలెను. సేనాధిపతుల నందఱినుగౌరవపూర్వ కముగ విడియించుము.

హర—చిత్తము. దీని కొక్కద్వారమే యున్నదేమి?

చాణ—ఏమైన నీ కెందునకు? తరువాత మఱికొన్ని సంగతులకుజెప్ప దను పొమ్ము.

హార—చిత్తము. నేను సెలవునుఁదీసికొననా? నమస్కారము.
చాణ—విజయీభవ.

(హారదాసుఁడు పోవుచున్నాఁడు.)

[తెరలో]

అయ్యా! అయ్యా!

చాణ—ఎవరక్కడ.

[తెరలో]

యాదవసేనమహారాజుగారియొద్దనుండి చాణక్యులుగారి కొక యుత్తరమును దెచ్చినాఁడను.

చాణ—(తనలో) మగధసింహాసన మెక్కకుండఁగనే మహారాజయ్యె నేమి?

(ప్రకాశముగా) ఇటుతీసికొనిరమ్ము.

(సేవకుఁడుత్తరమిచ్చును).

సరే. నీవుపో-(సేవకుడు పోవుచున్నాఁడు).

(ఉత్తరమును జదువుచున్నాఁడు).

బ్రహ్మశ్రీ చాణక్య కవిప్రశిఖామణికి—

యాదవసేనుఁడు సాష్టాంగనమస్కారములు.

“గీ అమితధిషణాసమన్వితుఁ డైననీవు
తలఁచినట్లు నీతంత్రంబు ఫలముఁజెందె
మురను సుతుతోడ దర్శనమునకుఁ దెత్తు
త్వరగఁ జెలికాఁడ! నామాట మఱవవలదు.

యాదవసేనుఁడు.”

ఇఁకఁదనమాట యేమున్నది? మగధరాజ్యసిం-
భిషేకపుమాట...?

చూచెదముగాక. ఉషఃకాలము దాఁటవచ్చుచున్నది. స్నానసమయము మించినట్లున్నది. ఇఁకఁ బోవలెను. ఇక్కడ జరిగింపవలసినయపరవిధు లన్నియు విధ్యుక్తముగ నాచరించుటకు మైత్రేయునితోఁ జెప్పి తగుప్రయత్నముఁ జేయించెదను. ఈరాత్రి నేనిక్కడకుఁ దిరిగివచ్చి యాదవసేనుని పట్టాభిషేకప్రయత్నము చేయవలెను. శ్రాద్ధక్రియలతోపాటుగ నిది జ్ఞప్తికివచ్చి నది. ఏమియగునో!

(నిష్క్రమించుచున్నాఁడు.)

ఇది పంచమాంకము.

శ్రీ

ప్రచండచాణక్యము.

షష్ఠాంకము.

పాటలీపురము—రాజభవనము.

[యాదవసేనుఁడు, చాణక్యుఁడును బ్రవేశించుచున్నారు.]

యాద—దానియభిప్రాయమే నీకుఁ దెలియలేదా?

చాణ—తెలిసిన నడుగుదునా?

యాద—మహాబుద్ధిశాలి వైననీ కంతమాత్రమే తెలియకుండునా? పరిహాసమునకుఁ బలుకుచుంటివని నేనభిప్రాయపడుచున్నాను.

చాణ—"నామాట మఱవవలదు" అని యుత్తరమున మీరు వ్రాయుటచేత మీరేదోయంశము నాకాజ్ఞాపించినట్లు కనఁబడుచున్నది. అట్టియుత్తరు వేదియు మీరు నాకిచ్చినట్లు స్ఫురణకు రాకున్నది. జ్ఞప్తికిఁ దెచ్చినయెడల—

యాద—ఏదైన నొకకార్యము నాకుఁ జేయవలసిన దని నేను మిమ్మఁ బ్రార్థించియుండలేదు.

చాణ—పోనిండు. మఱియొకందులకు భయపడుచున్నాను. నే నేమైన మీకు వాగ్దానముఁ జేసితినేమో? దానిని నెఱవేర్పుమని మీరు నాకానతి యిచ్చుచున్నారేమో యనియూహించిచూడ నేను మీకేమియు వాగ్దానముచేసినట్లు నాకు జ్ఞప్తిలేదు. అదిగాక చేయుటకు నే నెంతవాఁడను.

యాద—మీరు నాకేదియును వాగ్దానమునుగూడఁ జేసియుండలేదు.

చాణ—అట్లైనయెడల "నామాట" యనునది నిరర్థకమేనా?

యాద—నిరర్థకముకాదు.

చాణ—సార్థకమా?

యాద—కాదు.

చాణ—సార్థకత యుండుటయు లేకపోవుటయుఁగూడనా?

గీ. అస్తితయు నాస్తితయుఁ గూడునట్టియిట్టి
యద్భుతాంశంబు చెన్నారు నద్వితీయ
వాదమాయావిచిత్రతత్త్వంబుకరణి
మాధ్యమికశూన్యతత్త్వసంభారమటులె.

యాద—హా! కీవేదాంతపుఁదలవెండ్రుకలచిక్కు నగమెఱుక. ప్రవృత్తి మార్గమనేసరము ప్రపంచసృష్టియనుభవమునకు; మనకుభగవంతుఁడిచ్చినశక్తు లనుభవసాధనములు. ఫలము స్వలాభము. సుగుణ దుర్గుణములని, మిత్రత్వ శత్రుత్వములని, కీర్త్యపకీర్తులని, పుణ్య పాపములని యున్నవిభాగము స్వలాభముముందునశింపవలసినది. అట్లుకాకుండినయెడల—

గీ. నన్నుఁ బ్రాణమిత్రునిగాగ నెన్నుకొనుచు
నున్నసర్వార్థసిద్ధిని, నిన్నుఁజంపు
మనుచు నాకాజ్ఞయిచ్చిన యతని, నీదు
దొంగకత్తికి నెరఁబెట్టి త్రోయఁగలనె?

గీ. నందవంశాటవీదహనక్రియాకృ
శానుఁడగునీకు నేఁ బ్రభంజనుఁడ నగుట
నగణితాందోళనమునకు మిగులఁ బుగ్గి
కంటఁగొట్టుకొనుట కనుకొంటి నయ్య!

గీ. నందవంశేంధనజ్వాల న్హవ్యహవ్య
వాహసాక్షిగ భూసురప్రథితవాక్ప
హాయమునను మగధరమారమణినేత్ర
పాణిపద్మంబు గ్రహియింప వచ్చినాఁడు.

చాణ—మీ కట్టియభిప్రాయమున్నదని మొదట నేలచెప్పరైతిరి?

యాద—తరువాత చూచుకొనవచ్చునని చెప్ప లేదు.

చాణ—నాతోఁ గొంచెమైనను సూచించితిరా?

యాద—లేదు. ఐన నిప్పుడుకలబాధ యేమున్నది?

చాణ—ఒకబాధ యున్నది కాదా?

యాద—ఏదది?

చాణ—గీ. చంద్రగుప్తుఁడు సకలరాజన్యుఁడుండు
పాటలీపురరాజ్యసంప్రాప్తి నొంద
న్యాయమేకాదె నందుని యంశమునను
నవనిఁబుట్టిన పుణ్యాత్ముఁ డగుటచేత.

యాద—ఆ! అతఁడు నాపట్టాభిషేకమున కడ్డుగ నుండెనా?

చాణ—లేఁడా?

యాద—గీ. కన్నకులటకు అంకుమగఁ డగువాని
చేతఁ దన్నులు దిని చింతఁ జివికి చివికి
పొట్టకూఁటికి నాపంచఁ బట్టినట్టి
బొట్టెఁ డెట్టులు న న్నడ్డ పెట్టఁగలఁడు?

గీ. ఇదివఱకె యుట్టిసంగతి నెఱిఁగియున్న
నతనిఁ జంపక విడుతునే? యతని నీవు
తంత్రమున నాదుదరిఁ జేర్చఁదగును, సఖుఁడ!
నందరాజు నేఁ జేసినచందమునను.

చాణ—తొందరపడకుము. రాజ్యమున నున్నజనులందఱునేత్రములును
చంద్రగుప్తునిపై వ్రాలియున్నవి. జనుల కనిష్టముగ నున్నపుడు
మీా రేల సింహాసన మెక్కవలెను?

యాద—జనులయిష్టానిష్టములతో నాకుఁ బనియేమి?

గీ. భైరవాకారరణవీరవరగభీర
మగధవాహినీపతి వారమంధనంబు
చేసి దిగ్విజయమునొంది చెలఁగునేను
బ్రజలబాము ముళ్ళకే భయపడుదు నయ్య?

చాణ--ఈదిగ్విజయ వైఖరి నేనెఱుగనిదా! ఏలాగుననో వచ్చితివికాన--

గీ. ప్రాభవాపేక్షవీడి సర్వచరధనము
ముడిఁచిహితమౌర్యునికి నేలవిడిచిపొమ్ము
పురుషు గెల్చి ధనము నొంది మొదటిపురుష
ఘనుభువిని నిల్పి చనునలగ్గాండరటుల.

యాద--గీ. ధనమహావాంఛ దండయాత్రలను జేయు
నతఁడు రాష్ట్రపాలనబాధ నందనేల?
బలవదాకృష్టరంభానుభవముదీరఁ
దృప్తుఁడైనట్టి దశకంఠుఁ డేమిచేసె?

నేనతనివలె బందిపోటువ కధిపతినిగాను. యథావిధిగఁ బరిపాలిం
చుటకు వచ్చియుంటిని.

చాణ--యాదవసేనా! నేను జెప్పినమాట వినుము.

ఆ. నీకుఁ గప్పమిచ్చి నీయధీనుండయి
యిటను జంద్రగుప్తుఁ డేలుచుండు
వెరుక నీవు నందవిభునధీనుండవై
కప్ప మిచ్చి కొల్చుకరణిగాఁగ.

యాద--ఏమి? ఏమి?

ఆ. చంద్రగుప్త ప్రాణచయమును గ్రహియించు
కరముగలుగ నతనికర మదేల ?
నతఁడు శక్తపూరమం దభిషేకంబు
నొందు మగధరాజ్యమందుఁగాదు.

చాణ—ఆ ! అనవసరమగు వాగ్వ్యయ మేల ? నీయెడల విశ్వాస
ముచేఁ జెప్పుచున్నాను. విను. విను. వెనుక నందరాజేంద్రు
తోడనైన నే నింత శాంతముగ మాట లాడినవాఁడను గాను.

ఆ. అర్ధమగధరాజ్యమందున నీవుండి
యతని కితర మైనయర్ధమిమ్ము
పాటలీపురమునఁ బట్టాభిషిక్తునిఁ
దప్ప కతనిఁ జేయఁ దలఁతు నేను.

యూద—బ్రాహ్మణుఁడవు. రాజుతో శూద్రునివిషయమై కోమటిబే
రములాడి వర్ణసంకరముఁ జేయుచుంటివా ? చాలు—

గీ. నందరాజేంద్రుఁ జంపి—

చాణ—(క్రోధముతో)సాహసోద్రేకసంరంభసఫలీకృతశపథాటోపుఁడ
నైన నేనెవర ననుకొంటివి ? నందరాజేంద్రుని నీవా చంపితివి?

యూద—లోకము వదుగుము.

గీ. నందరాజేంద్రుఁ జంపి యానంద మొదవ
వాహినీపతులను యమపట్టణమున
కనిపి దశదిగ్విజయ మొంది యలరు నేనె
యిపుడు మగధరాడ్భూమి స్థాపింపఁబడుదు.

చాణ—తథాస్తు ! తథాస్తు ! (తనలో) నీయొక్క భూస్థాపనమే నేను
సంకల్పించుకొనియుంటిని.

యూద—అట్లైన నీకిష్టమేనా ?

చాణ—అభ్యంతరమేమి !

యాద—సేనాపతీ ! (హరదాసుఁడు ప్రవేశించును.)

హర—జయము ! జయము ! యాదవసేనా !

యాద—చాణక్యా ! ఇతఁడేల ? మన సేనాపతిని బిలిపించరాదా ?

చాణ—(అపవారించి) హరదాసా! నాచే లిఖింపఁబడిన తాళపత్రపుటము నందలి పటము ననుసరించియే శిబిరమును నిర్మించితివి కాదా!

హర—(అపవారించి) చిత్తము.

చాణ—(అపవారించి) పాత్రతాటాకే నేయించితివా ?

హర—(అపవారించి) చిత్తము.

చాణ—(అపవారించి) సేనాధిపతులు సైన్యమునందున నే విడిసియుండిరా?

హర—(అపవారించి) చిత్తము.

చాణ—(అపవారించి) నేను వ్రాసియిచ్చినట్లు శిబిరముచుట్టును శృంఖలప్రాకార మేర్పఱిచితివా ?

హర—(అపవారించి) వరిముల్లంతయైన తమయాజ్ఞకు వ్యతిరేకముగ జరుగలేదు.

చాణ—(అపవారించి) తాటియాకుల పాకకు గొలుసుల ప్రాకార మేమని వారడుగలేదు గద ?

హర—(అపవారించి) తమ సెలవు ప్రకారముగఁ జీఁకటిపడిన తరువాత వారినందులో ప్రవేశింపఁ జేసితిని, గావున వారుదానిని జూడనేలేదు, కాని యిన్ని బిందెలతో నీళ్ళేందుకుంచితిరని యొక్క సేనాధిపతి నన్నడిగెను. వేసవి కాల మగుటచేతను యాదవసేనుని పట్టాభిషేకోత్సవ మాసన్నమగుట చేతను దీపములు మొదలైనవాని వలన శిబిరమునకు భయములేకుండఁ జాణక్యుఁడుగారి సెలవుప్రకార ముంచితిమని చెప్పితిని.

చాణ—(అపవారించి) ఆబిందెలలో నుంచినది నూనయే కదా ! చిమ్మటగొట్టములుకూడ నక్కడనే యున్నవి గద !

హార--(అపవారించి) చిత్తము.

చాణ--(అపవారించి) నీసేన నంతయు సిద్ధపఱచితివా ?

హార--(అపవారించి) ఆ !

చాణ--(అపవారించి) కత్తులు, కటారులు, ఈఁటెలు, బాఁకులు, గండ్రగొడ్డళ్ళు, గునుపములు, పెద్దరాళ్ళు మొదలైనవన్నియు సిద్ధపఱచుకొని శృంఖల ప్రాకారమునకు వెలుపలఁ జుట్టును, సేనతో ముట్టడించి చూరు నాగులఁ మూలల నంటింపఁబను పుము. ఇందువలనవారు మీసేనాధిపతులమొదలఁ జేసినద్రోహ ఋణమును దీర్చికొందువు.

హార--(అపవారించి) చిత్తము.

చాణ-(ప్రకాశముగా) ఏమి హారదాసా ! యాదవసేనమహారాజుగారి సేనాధిపతుల నందఱను బురోహితుని వెంటఁబెట్టుకొనిరమ్ము.

యాద--విశేషకష్టపడి యాదమఱచి నిద్రించు సేనాధిపతు లందఱి ప్పుడేలా ? ఒకనిని దీసికొనిరమ్ము. ఐనను యథావిధిగఁ బట్టా భిషేక మిప్పుడేలా ?

గీ. ప్రథమపట్టాభిషేకోత్సవంబు శాస్త్ర
సిద్ధసక్రమవైఖరిఁ జేయవలయు
నిదిద్వితీయంబు దీనికి నేల విహిత
విధులు కానిమ్ము రెండవపెండ్లికరణి.

చాణ--పురోహితుని మాత్రమే పిలువుము.

హార--చిత్తము. (నిష్క్రమించుచున్నాఁడు.)

యాద--చాణక్యా !

గీ. మహితధీయుక్తుఁడవు నిన్ను మంత్రిగాఁగ
జేసికొంటిని మౌర్యునిసేనలకును
ప్రథమశాసకుఁడు గాఁగఁ బతియుఁగాఁగ
నేర్పఱుచుకొంటి నోభూసురేంద్రచంద్ర !

చాణ--మీ రన్నయీమాట లవనిమాటలే! ఏలయన సింహాసనారో
హణము మీరు చేసిన తరువాత నీమాట లనఁ దగినవి.

[పురోహితుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

పురో—ఇంకను సింహాసనారోహణముఁ జేయవలె ననియే యను
చున్నారా? అయ్యయ్యో! కాల మాసన్నమైనది. మహా
ప్రభూ! యథావిధిగ జరుగనేరదు.

యాద—త్వరగఁ గానిమ్ము.

పురో—చిత్తము.

యాద—ఏమి యాలస్యము! వెనుకటిసంగతి నాకు జ్ఞప్తి యున్నది.
సింహాసనమునకుఁ బ్రదక్షిణము చేయవలెను కాదా! చాణక్యా!
పెక్కుకలకలము వెలుతురు గలిగి యీరాత్రి దీపావళిరాత్రిఁ
బోలియున్న దేమి?

చాణ--నరకాసురవధరోజున నున్నట్లా?

యాద—ఏమీ? చెప్పవేమి? ప్రదక్షిణముచు జేయవలెనుగాదా?

పురో—చిత్తము.

యాద—(సింహాసనము చుట్టుఁ దిరుగఁబోయి) హాహా! (గోతిలో
బడుచున్నాఁడు.)

పురో—అయ్యో! అయ్యో! (ఏడ్చుచుఁ బారిపోయినాఁడు.)

చాణ--గీ. జైనసిద్ధాంతరీతిగా జనునియాత్మ
ముక్తిమెంతకాలము పైకిఁ బోవుచుండు
నంతకాలము నీదేహ మడుగునకును
బోవుఁగాత! నిరంకుశ ముగను రాజ!

గీ. నందవధ మయ్యె; తత్సుతనాశ మయ్యె!
శత్రుసేనావిజయ మయ్యె! మిత్రుఁ డైన
శత్రుఁ జంపుట యయ్యె; తత్సైన్యనాథ
సంఘమున పూర్ణదహన మింక సరికిఁ నగుడు.

[హరదాసుఁడు ప్రవేశించును.]

చాణ—హరదాసా! ఏమైనది?

హర—సేనానాయకులతోడ శిబిరము మసి యైనది. అయ్యా! యాదవ
సేనమహారాజుగారగపడుట లేదేమి?

చాణ—భూమియొక్క యధోభాగమునకుఁ బోయి చూచినఁగాని
యాతఁడు కనుపడఁడు. మురాసహితముగఁ జంద్రగుప్తుని శీఘ్ర
ముగఁ దీసికొనిరమ్ము.

హర—మహాప్రసాదము.

[పోయి మురాచంద్రగుప్తులతోఁ బ్రవేశించుచున్నాఁడు.]

ముర—అయ్యా! నమస్కారము.

చంద్ర—భూసురశిఖామణీ! నమస్కరించుచున్నాను. మీసంపూర్ణాను
గ్రహమువలనఁ దిరిగి మాతండ్రిపురమును నేను జేరితిని.

చాణ—పురము నన నేల యాతని సింహాసనమునసే చేరితివి.

చంద్ర—సర్వదా యనుగ్రహపాత్రుఁడను.

చాణ—హరదాసా! ఆసింహాసనమునకు దక్షిణపువైపునకు వెళ్ళక
ముందుకు జరుపుము—(అట్లుజరుపుచున్నాఁడు.)

చంద్ర—బ్రాహ్మణవర్యా! యాదవసేనుఁ డేఁడీ?

చాణ—గీ. సర్వజననయనానందసంప్రదాత
వైననీ వెక్కఁ దలఁచినయట్టిసింహ
పీఠమున కాతనిని బలివెట్టినాఁడ
నిపుడె పట్టాభిషేకంబు నెనయు మయ్యా!

[సింహాసనముపైఁ గూర్చుండఁబెట్టినాఁడు.]

చంద్ర—బ్రాహ్మణచంద్రా! నన్నుఁగృతార్థునిఁ జేసితిరి. నాకొఱకమిత
మైనశ్రమపడినమహానుభావులకు సర్వదా సేవకుఁడను.

చాణ—ఇది యొక శ్రమకాదు. ఇంతకంటె నధిక మైనశ్రమ ముందు
పొందవలసియున్నది.

చంద్ర—మఱి యే మున్నది?

చాణ—గీ. రాక్షసుఁడు మాయ మయ్యె; నీరాజ్యమందు
నిలిచియున్నాఁడొ? మనకింకఁ దెలియదయ్యె;
నిన్ను బాధింప నతఁ డెంచి యెన్నమాయ
లైనఁ జేయును ధీమంతుఁ డతఁడు సుమ్ము!

ఆ. అతనిమాయ లన్ని యట్టిమాయలు గాఁగఁ
జేసి యతని నిటకుఁ జేరఁ నీడ్చి
నీకు మంత్రిగాఁగ నేఁ జేసి కాశిలోఁ
దపముఁ జేయుటకును దలఁచినాఁడ.

గీ. నందుతోఁ దక్షకకుల మంతంబుఁ జెందె
మగధరాజ్యము నిటుపైని మౌర్యవంశ
మేల గల దాదిపురుషుఁడ వీ వనేక
వత్సరము లేలు మయ్యా! శ్రీవైభవమున.

చంద్ర—(సింహాసనము దిగి) భూసురాశీర్వాదము గ్రహించినాఁడ.

ముర—నిర్వర్తితప్రతిజ్ఞుల రగుమీ రింకఁ గేశపాశమును ముడివైచి కొందురుగాక!

చాణ—శీఘ్రకాలములోఁ సన్యసింపఁదలఁచిన నాకింతలోఁ గేశబంధ మేల? చంద్రగుప్తా! ఇప్పుడు నీవు కోరున దేమున్నది?

చంద్ర—ఏమియు లేదు. ఐన నిటులు కోరెదను.

గీ. ధరణి యీతిబాధలు లేక తనరుఁ గాక!
ప్రజలయన్యోన్యవైరముల్ పాయుఁగాక!
కవిత రాజపోషణమునఁ గ్రాలుఁగాక
నీతిపాలనమున రాజు నెగడుఁగాక!

చాణ—తథాస్తు! తథాస్తు! (అందఱు నిష్క్రమించుచున్నారు.)

ఇది షష్ఠాంకము సర్వమును సమాప్తము.

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	5	వాద్యంత	వాంద్యంత
17	12	ముందుగ	ముందు
18	7	తుంగమై	తుంగమై
22	7	అదుగో	అదిగో
24	10	పట్టుదో	పట్టున్నదో
33	14	గమ్ముకొను	గ్రమ్ముకొను
36	23	శిరచ్ఛేద	శిరశ్ఛేద
38	9	సహాయము	సాహాయ్యము
39	6	జాహ్య	జాత్య
39	17	సన్నాహించు	సన్నాయించు
41	8	మురః-	మురః-(తనలో
41	21	యుచ్ఛ	యుచ్ఛ
43	2	కోత	కోత
44	9	గక్కి	గ్రక్కి
,,	14	పిల్చ	పిల్చి
69	4	చోత	చేత
,,	12	తోచ	తోచ
78	14	పండ	పండ
,,	19	కరువది	కొరువది
80	20	నేచు	నేను

102	20	దీపి	దీప
103	5	నున్నబరి	నున్నపరి
107	13	సేనుఁడును	సేనుఁడను
110	14	నీళ్లు	నీళ్ల
112	10	వేశ్యవాటిక	వేశవాటిక
,,	18	,,	వేశ్యావాటిక
118	2	సాక్షులు	సాక్షిణులు
122	21	మెటుల యగును	మెట్టు లగును
131	11	చకు	చతు
,,	12	దానివై	దానవై
142	13	యవశ్యము	యావశ్యకము
144	22	విదవ	విధవ
148	15	యెంచ	నెంచ
151	6	దున్నది	చున్నది
,,	13	పరిణావమార్థం	పరిణామార్థం
	21	యొకటి	యొకట
158	9	పరాభూతుల	పరాభూతల
	10	నిదిరించు	నిద్రించు
160	4	శిఖ	శిఖ
175	9	ప్రతిమానుఁడైన	ప్రతిమాన్యుఁడైన

☞ 'చంద్రగుప్తుఁడు' అనుకొన్నిచోట్ల '౦' (తాకట్టు) ముద్రణమునఁ నంటలేదు. కావున 'చంద్రగుప్తుఁడు' అని చదువుకొనవలెను.

అచ్చుపడిసిద్ధముగ **సాక్షి** కొలదిప్రతులుమాత్రమే నున్నవి! గలవు. త్వరపడుడు!

నాలుగు సంపుటములు.

ఇదియొక యపూర్వగ్రంథరాజము. కథ కాదు, కల్పనము కాదు. ప్రబంధమసలే కాదు. తెలుగుభాషలో నిదివరకిట్టిగ్రంథము వెలువడి యుండలేదు. అందుచేతనే ఇదియొక యపూర్వగ్రంథరాజము. ఆంధ్ర మహాజనులందరిచే నీగ్రంథము ఆంధ్రవాఙ్మయమున కమూల్యరత్నా భరణమని నుతింపబడెను.

సువర్ణలేఖ, ఆంధ్రపత్రికలయందు ప్రకటింపబడిన సాక్షివ్యాస ములు జనువనివా రెవరైన గలరా! ఇందుగల విషయములనంతములు, అద్భుతములు, అమితానందకరములు. పండితపామరరంజకంబులును, రసహాస్యాద్భుతరసమయంబులును, గంగాఝరీప్రతిభాఖండవిరాజి తంబులును, జ్ఞానదాయకంబులును, నీతిబోధకంబులును, నగు సాక్షి వ్యాసముల వర్ణింప నెవ్వరితరంబు. ఈవ్యాసముల జదివినకొలది చదువ వలయునని బుద్ధిపొడముచుండును. తనివితీరదు. చదివినకొలది వింతవింత లుదయించు లుప్పతిల్లును. నూతనవిషయములు దృగ్గోచరములగును. మనోనేత్రములు వికసించును. మనోహరమును, ప్రౌఢగంభీరమునునైన శైలి గుర్తు కొనుటకు విద్యార్థుల కింతకన్న నుపయోగకరమగు గ్రంథము లేదు.

సర్వప్రపంచసారసంగ్రహ మిందుగలదు. కమనీయమూపురేఖా విలాసితవదనయగు కవితాకన్య స్వభావస్వరూపసంపద నీగ్రంథరాజ మందెల్లెడల గాంచనగును. ఆంధ్రమహాజనులందరీ గ్రంథములతప్పక చదువవలయును.

మొదటిభాగము	2—0—0	మూడవభాగము	1—8—0
రెండవభాగము	2—0—0	నాల్గవభాగము	1—12—0

సోల్ ఏజంట్లు:— షా॥ రాజారావు బ్రదర్సు

పిఠాపురము,

(తూర్పుగోదావరిజిల్లా.)

మహారాజశ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారి

నూతన నాటకరాజములు.

(ముద్రణలో నున్నవి)

1 గుణవతి—సాంఘికనాటకము మహావిచిత్రకల్పనగలది. వెల 0-12-0

2 మణిమాల—శృంగారరసాత్మకమైన నాటకము. ఉత్తమజాతిస్త్రీ తన ప్రేమబలముచేత నెంతమహోన్నతమైన కార్యములు చేయగలదో యిందువలన దెలియనగును. వెల 0-12-0

3 సరోజిని—పురాణస్థమైనకథ. కష్టాంతకము. భర్త పరాంగనయం దభిలాషకలవా డయ్యెనని యెంచినస్త్రీ యెంతభయంకరచర్యలు చేయునో యిందువలన దెలియును. మొదట పరమసాధుస్వభావయైన సరోజిని తుద కెంతపెద్దపులియైపోయెను. కథాకల్పన మత్యద్భుతము. సరోజిని మాటలు చేష్టలు భయానకరసాత్మకములు. చదివి తీరవలయును. వెల 0-12-0

4 కాత్యాయని—కల్పితకథ. ఇందులో కాత్యాయని సాహసము, ప్రజ్ఞావిశేషము శత్రుసంహారణచాకచక్యము, మాయావిశేషము మొదలగు గుణములు వెల్లడియగును. ఇది కష్టాంతనాటకము.

5 చూపు—ఇదికూడ కష్టాంతకము. సాంఘికనాటకము. ఇందులో గృహాధిపతియొక్క దుర్నయమువలన నతని కుటుంబములోని యందరు నశింతురు. ఇందులోని యుత్తమనాయికయైన 'లక్ష్మి' యెట్టి సుగుణవతియో తెలిసికొనం దగినది.

6 విచిత్రవివాహము—శారదచట్టము త్వరలో రానున్నదని తొందరపడి జరుపవలసివచ్చిన యతిబాల్యవివాహము. గ్రంథారంభమునుండి గ్రంథాంతమువరకు తెఱపిలేని నవ్వు వచ్చును.

హోల్ ఏజంట్లు:—షా॥ రాజారావు బ్రదర్సు

పిఠాపురము,

(తూర్పుగోదావరిజిల్లా)